



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక






హైదరాబాద్ సంపుటి:05 సంచిక :15 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ బుధవారం- 17 - సెప్టెంబర్- 2025


## ఏపీ వ్యాప్తంగా వెయ్యి ఆలయాలు నిర్మిస్తున్నాం

### ప్రతి నియోజకవర్గంలో ఆరు వరకు ఆలయాలు నిర్మించాలని టీటీడీ నిర్ణయం

### బ్రహ్మోత్సవాలను పరిశీలించనున్న ఇస్రో

### 10 రోజుల పాటు వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు



తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణను ఈసారి భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) శాస్త్రవేత్తలు పరిశీలించనున్నారని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. మంగళవారం జరిగిన ధర్మకర్తల మండలి సమావేశం అనంతరం ఆయన మీడియాకు కీలక నిర్ణయాలను వెల్లడించారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా వెయ్యి ఆలయాలను నిర్మించాలని నిర్ణయించినట్లు బీఆర్ నాయుడు తెలిపారు. మతమార్పిడులను అరికట్టే లక్ష్యంతో శ్రీవాణి ట్రస్టుకు మిగతా..2లో

## ఉత్తరాఖండ్‌లో క్లౌడ్ బరస్ట్- డెహ్రాడూన్‌ను ముంచెత్తిన వరదలు

### 8 మంది కార్మికులు మృతి!

### మరోసారి క్లౌడ్ బరస్ట్?- పలువురు గల్లంతు



ఢిల్లి : ఉత్తరాఖండ్ డెహ్రాడూన్‌లో మేఘవిస్ఫోటనం సంభవించింది. సహస్రధారలో పోటెత్తిన మెరుపువరదల్లో పలువురు గల్లంతయ్యారు. వరదతో పాటు వచ్చిన బురద, ఇతర శిథిలాల తాకిడికి అనేక ఇళ్లు, దుకాణాలు, హోటళ్లు దెబ్బతినగా, వాహనాలు నీటిలో కొట్టుకుపోయాయి. సహాయకచర్యలు చేపట్టిన ఎన్డీఆర్?ఎఫ్?, ఎస్?డీఆర్?ఎఫ్? బృందాలు, ప్రభావిత ప్రాంతాల ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాయి.

విద్యాసంస్థలకు సెలవులు

డెహ్రాడూన్‌లో విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. మిగతా..2లో

## తెలంగాణలో అసమర్థ పాలన కొనసాగుతోంది



2

- నాలాలో కొట్టుకుపోయిన ముగ్గురు వ్యక్తులు
- మూడు రోజులు గడుస్తున్నా వెలికితీయకపోవడంపై ఆగ్రహం
- ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఘటనలో మృతదేహాలను ఇప్పటికీ గుర్తించలేదని విమర్శ

## ట్రాన్స్‌జెండర్‌లకు గౌరవం.. రేవంత్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

- హైదరాబాద్ మెట్రోలో 20 మంది ట్రాన్స్‌జెండర్లను సెక్యూరిటీ గార్డులుగా తెలంగాణ ప్రభుత్వం నియమించింది.
- ఈ క్రమంలో మెట్రో రైల్ లిమిటెడ్ సెక్యూరిటీ గార్డులుగా నియమిస్తూ నియామక పత్రాలను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అందజేశారు.



గార్డులుగా నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్. సెక్యూరిటీ గార్డు నియామకాల కోసం దాదాపు 300 నుంచి 400 మంది దరఖాస్తు చేసుకోగా, నైపుణ్యం కలిగిన వారిని ఎంపిక చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.

హైదరాబాద్,సెప్టెంబరు16 : హైదరాబాద్ మెట్రో లో 20 మంది ట్రాన్స్‌జెండర్ల ను సెక్యూరిటీ గార్డులుగా నియమించింది తెలంగాణ ప్రభుత్వం . ఈ క్రమంలో మెట్రో రైల్ లిమిటెడ్ సెక్యూరిటీ

**ఆదర్శంగా నిలవాలి: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. మిగతా..2లో

## రేవంత్ రెడ్డి వల్ల హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది



- గత 22 నెలలుగా కాంగ్రెస్ పార్టీ అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలపై రాష్ట్ర ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్
- జూబ్లీహిల్స్ నుంచి బీఆర్ఎస్ విజయయాత్రను తిరిగి ప్రారంభించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీ, ముఖ్యంగా రేవంత్ రెడ్డి సృష్టించిన భయం కారణంగా హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. మిగతా..2లో

## మోదీ మొదటి సమావేశంలోనే ఆ మాట చెప్పారు

ఢిల్లి : ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున, ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో తనకున్న ప్రత్యేక అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. రేపు (సెప్టెంబరు 17) ప్రధాని మోదీ 75వ జన్మదినం సందర్భంగా, 2014లో ఆయనతో జరిగిన తొలి సమావేశంలోని మధుర జ్ఞాపకాలను నాగార్జున సామాజిక మాధ్యమ వేదికగా పంచుకున్నారు. ఆ భేటీలో మోదీ తనకు జీవితాంతం గుర్తుండిపోయే ఒక అమూల్యమైన సలహా ఇచ్చారని వెల్లడించారు. ఈ విషయమై నాగార్జున ఒక వీడియోను విడుదల చేశారు. 2014లో గాంధీనగర్‌లో తొలిసారి మోదీని కలిశానని ఆయన గుర్తు చేసుకున్నారు. ఆ సమావేశంలో మోదీ తనతో మాట్లాడుతూ,

- ప్రధాని మోదీ 75వ పుట్టినరోజు సందర్భంగా నాగార్జున శుభాకాంక్షలు
- 2014లో తొలిసారి మోదీని కలిసిన నాటి జ్ఞాపకాలు వెల్లడి
- ఎంత ఎదిగినా వినయం వీడొద్దని ప్రధాని సలహా ఇచ్చారన్న నాగార్జున
- అభిమానులతో తాను నడుచుకున్న తీరును మోదీ గుర్తుచేయడంపై ఆశ్చర్యం
- మన్ కీ బాత్' లో ఏఎన్నార్ ను స్మరించుకున్నారని వెల్లడి
- భారత్ కు మళ్లీ మీరే కావాలంటూ ఆకాంక్ష



## ఆపరేషన్ సిందూర్?లో మసూద్ అజర్ కుటుంబీకులు ముక్కలైపోయారు'

- జైషే మహమ్మద్ కమాండర్ కీలక వ్యాఖ్యలు
- మసూద్ అజర్ కుటుంబీకులు ముక్కలు ముక్కలయ్యారన్న జైషే మహమ్మద్ కమాండర్
- సాయుధ మిలిటెంట్ల భద్రత నడుమ సభా వేదికపై సంచలన కామెంట్స్



ఢిల్లి : భారత్ నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్'తో పాక్ ఉగ్రవాద సంస్థలు కకావికలమైన విషయం మరోసారి రుజువైంది. స్వయంగా జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థ కమాండర్ ఇలియాస్ కశ్మీరీ ఈవిషయాన్ని తాజాగా ఓ సభ వేదికగా వెల్లడించాడు. దీనికి సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

**'మసూద్ అజర్ కుటుంబీకులు ముక్కలైపోయారు'**

'మాపై వేసిన ఉగ్రవాదపు ముద్రను గుండెలపై మోస్తూ ఈ దేశం (పాకిస్థాన్) కోసం, మిగతా..2లో

## నేడు లండన్‌లో 150 మంది సీఈఓలతో మంత్రి నారా లోకేశ్ రోడ్ షో



2

- లండన్‌లో మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో ఇన్వెస్టర్స్ రోడ్ షో
- విశాఖ పార్టనర్‌షిప్ సమ్మిట్-2025కు గ్లోబల్ లీడర్లకు ఆహ్వానం
- ఏపీలో పెట్టుబడి అనుకూల విధానాలను వివరించనున్న మంత్రి
- గత 15 నెలల్లో వచ్చిన రూ.10 లక్షల కోట్ల పెట్టుబడుల ప్రస్తావన
- హిందూజా, రోల్స్ రాయిస్ వంటి దిగ్గజ సంస్థలతో ప్రత్యేక భేటీలు
- రోడ్ షోకు హాజరుకానున్న 150 మందికి పైగా గ్లోబల్ కంపెనీల సీఈఓలు

## ప్రజలకు సంతృప్తి స్థాయిలో సేవలందించాలి

### రెవెన్యూశాఖ పనితీరుపై చంద్రబాబు ఆగ్రహం

- కలెక్టర్లు చూసే దస్త్రాల నాణ్యతను స్వయంగా పరిశీలిస్తానని సీఎం హెచ్చరిక
- రెండు నెలల్లో 100% ఫైళ్లు ఆన్‌లైన్‌లో ఉండాలని స్పష్టం
- కలెక్టర్లు చూసే దస్త్రాల క్వాలిటీ ఎంత ఉందో కూడా తనిఖీ చేస్తానని స్పష్టం చేశారు.



మిగతాది 2లో

అమరావతి : ఎన్ని సార్లు చెబుతున్నా రెవెన్యూ శాఖ ప్రజలకు సంతృప్తి స్థాయిలో సేవలు అందించటం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆక్షేపించారు. కలెక్టర్లు చూసే దస్త్రాల క్వాలిటీ ఎంత ఉందో కూడా తనిఖీ చేస్తానని స్పష్టం చేశారు. రెండు నెలల్లో 100 శాతం అన్ని ఫైళ్లు ఆన్‌లైన్?లో ఉండాల్సిందేనని తేల్చిచెప్పారు.

## జగన్‌కి సానుభూతి నటన తప్ప రైతులపై చిత్తశుద్ధి లేదు: అచ్చెన్నాయుడు



2

- జగన్‌కి సానుభూతి నటన తప్ప రైతులపై చిత్తశుద్ధి లేదని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు.
- జగన్ పాలనలో రైతులు కన్నీళ్లు పెట్టారని విమర్శించారు.

అమరావతి,సెప్టెంబరు16: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై మంత్రి అచ్చెన్నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతుల పట్ల జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నారని ధ్వజమెత్తారు. రైతాంగం అభివృద్ధిపై చిత్తశుద్ధిలేని జగన్ అబద్ధపు సానుభూతి నటన కనపరుస్తున్నారని మండిపడ్డారు. ఇవాళ(మంగళవారం) అమరావతి వేదికగా మీడియాతో

మొదటి పేజి తరువాయి

## మోదీ మొదటి సమావేశంలోనే ఆ మాట చెప్పారు

"నా స్నేహితుల పిల్లలు మిమ్మల్ని ఫోటో అడిగినప్పుడు, మీరు ఎంతో ఆప్యాయంగా దగ్గరకు పిలిచి ఫోటో దిగారని వాళ్లు నాతో చెప్పారు. మీ చుట్టూ భద్రత ఉన్నా మీరు అలా చేయడం వాళ్లకు బాగా నచ్చింది" అని అన్నారని నాగార్జున గుర్తు చేసుకున్నారు. ఈ సంఘటనను ప్రస్తావిస్తూ మోదీ, "మీలో ఉన్న ఆ వినయాన్ని, సహానుభూతిని ఎప్పటికీ వదులుకోవద్దు. మనిషికి అవి చాలా ముఖ్యం" అని తనకు సలహా ఇచ్చారని నాగార్జున పేర్కొన్నారు. ఆ చిన్న విషయాన్ని కూడా మోదీ గుర్తుపెట్టుకుని చెప్పడంతో తాను ఆశ్చర్యపోయానని అన్నారు. తన తండ్రి అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి సందర్భంగా ప్రధాని 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఆయనను స్మరించుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని నాగార్జున తెలిపారు. దేశం కోసం మోదీ తన వ్యక్తిగత జీవితాన్ని, ఎన్నో కోరికలను త్యాగం చేశారని నాగార్జున ప్రశంసించారు. ప్రధాని మోదీకి ముందస్తు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, "సర్, మీరు ఆరోగ్యంగా ఉండాలి. భారతదేశానికి మీరు మళ్లీ కావాలి, దేశానికి మీ అవసరం ఉంది" అని నాగార్జున తన వీడియోలో పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.

## తెలంగాణలో అసమర్థ పాలన కొనసాగుతోంది

హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలన కొనసాగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. భారీ వర్షాల కారణంగా హైదరాబాద్‌లో నాలాలో కొట్టుకుపోయిన ముగ్గురి మృతదేహాలను మూడు రోజులు గడుస్తున్నా వెలికితీయకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలిన ఘటనలో ఆరుగురి మృతదేహాలను ఇప్పటికీ గుర్తించలేకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని అన్నారు. కనీసం తమ ఆప్తులను చివరి చూపు కూడా చూసుకోలేని ఆ బాధిత కుటుంబాల ఆవేదన, గుండెకోత మానవత్వం లేని కాంగ్రెస్‌కు వినిపించడం లేదా? అని ఆయన ప్రశ్నించారు. నాలాల్లో బలి అయిన ముగ్గురి మృతదేహాలను కూడా గుర్తించకపోతే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని కేటీఆర్ హెచ్చరించారు.

## జగన్‌కి సానుభూతి నటన తప్ప రైతులపై చిత్తశుద్ధి లేదు: అచ్చెన్నాయుడు

మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడారు. జగన్ పాలనలో రైతులు కంటతడి పెట్టారని విమర్శించారు. జగన్‌కు పంట మద్దతు ధర విధానం తెలుసా అని ప్రశ్నించారు. రైతులకు అండగా నిలబడటం అంటే డ్రామాలు కాదని, క్షేత్రస్థాయిలో ఫలితాలు చూపించాలని సవాల్ విసిరారు. ఉల్లి, టమాటా రైతుల దీనస్థితి అంటూ జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. రైతుల కష్టాలను నిజంగా పట్టించుకునే హృదయం జగన్‌కి ఉంటే.. తన పాలనలో రైతులను ఎందుకు దోపిడీకి గురి చేశారని ప్రశ్నించారు మంత్రి అచ్చెన్నాయుడు. రైతుల పట్ల కనీసం చిత్తశుద్ధి లేని జగన్ ఇప్పుడొచ్చి అబద్ధపు సానుభూతి నటన కనపరుస్తున్నారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉల్లి, టమాటా రైతుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, మద్దతు ధర చెల్లించిందని గుర్తు చేశారు. మద్దతు ధరలు, రైతుల గురించి మాట్లాడే కనీస అర్హత జగన్‌కు లేదని ఫైర్ అయ్యారు. రైతులకు అండగా నిలబడటం అంటే డ్రామాలు కాదని.. క్షేత్ర స్థాయిలో ఫలితాలు చూపించడమేనని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## ఏపీ వ్యాప్తంగా వెయ్యి ఆలయాలు నిర్మిస్తున్నాం

వచ్చే నిధులను ఈ ఆలయాల నిర్మాణానికి వినియోగిస్తామని స్పష్టం చేశారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఆరు ఆలయాల వరకు నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన వివరించారు. ప్రధానంగా శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై చర్చించినట్లు ఛైర్మన్ తెలిపారు. ఈనెల 23న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరగనుండగా, 24 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు ఉత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. సెప్టెంబర్ 24న మీన లగ్నంలో ధ్వజారోహణం ఉంటుందని, అదే రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని వెల్లడించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పది రోజుల పాటు సిఫార్సు లేఖలపై జారీ చేసే వీఐపీ బ్రేక్ దర్శనాలను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు బీఆర్ నాయుడు ప్రకటించారు. ఈనెల 28న జరిగే శ్రీవారి గరుడ సేవకు సుమారు 3 లక్షల మందికి పైగా భక్తులు తరలివస్తారని అంచనా వేస్తున్నామన్నారు. భక్తుల రద్దీలో చిన్నపిల్లలు తప్పిపోకుండా ఉండేందుకు, వారి భద్రత కోసం తొలిసారిగా జియో ట్యాగింగ్ విధానాన్ని అమలు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. అంతకుముందు, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, ఇతర బోర్డు సభ్యులతో కలిసి శ్రీవారి బ్రహ్మోత్సవాల బుక్‌లెట్-2025ను ఆవిష్కరించారు.

## ట్రాన్స్‌జెండర్‌లకు గౌరవం.. రేవంత్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

ట్రాన్స్‌జెండర్ల అభ్యున్నతికి, వారు ఆత్మగౌరవంతో జీవించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పించారని.. ఈ నేపథ్యంలోనే వీరిని నియమించారని పేర్కొన్నారు. ట్రాన్స్‌జెండర్లు సమాజంలో గౌరవంగా బతకాలనే ఉద్దేశంతో ఈ అవకాశం కల్పించామని ఉద్ఘాటించారు. వారు కష్టపడి పనిచేయాలని సూచించారు. ఇతర ట్రాన్స్‌జెండర్లకు కూడా ఆదర్శంగా నిలవాలని చెప్పుకొచ్చారు. వీరు ఈ సమాజానికి ఏ మాత్రం తక్కువ కాదని నిరూపించుకోవాలని తెలిపారు. ట్రాన్స్‌జెండర్‌లకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి కచ్చితంగా అమలు చేస్తారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.

## రేవంత్ రెడ్డి వల్ల హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది

గత 22 నెలలుగా కాంగ్రెస్ పార్టీ అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలపై రాష్ట్ర ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నుంచి బీఆర్ఎస్ విజయయాత్రను తిరిగి ప్రారంభించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికపై బీఆర్ఎస్ సన్నాహక సమావేశం నిర్వహించింది. కేటీఆర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ ప్రసంగించారు. బీఆర్ఎస్ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఘన విజయం సాధిస్తుందని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గత 22 నెలలుగా కాంగ్రెస్ పార్టీ అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలపై రాష్ట్ర ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని ఆయన తెలిపారు. హైదరాబాద్‌ను తెలంగాణ ఆర్థిక ఇంజిన్‌గా మార్చిన గత పదేళ్ల తమ ప్రభుత్వ పాలనకు భిన్నంగా, కాంగ్రెస్ పార్టీ విధానాలు నగరాన్ని పూర్తిగా కుప్పకూల్చేలా ఉన్నాయని, ఈ విషయాన్ని నగర ప్రజలు గమనిస్తున్నారని కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ అభివృద్ధి కొనసాగాలంటే భారత రాష్ట్ర సమితి మళ్లీ అధికారంలోకి రావాల్సిందేనని ప్రజలు భావిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ, ముఖ్యంగా రేవంత్ రెడ్డి సృష్టించిన భయం కారణంగా హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిందని, అన్ని రంగాలపై కాంగ్రెస్ అసమర్థ విధానాల ప్రతికూల ప్రభావం తీవ్రంగా ఉందని కేటీఆర్ గుర్తు చేశారు. సమాజంలోని అన్ని వర్గాలు కాంగ్రెస్ అసమర్థ విధానాల వల్ల నష్టపోయాయని ఆయన అన్నారు. ఈ రోజు హైదరాబాద్‌లో జరిగిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ సమావేశానికి కేటీఆర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఉప ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై పార్టీ సీనియర్ నేతలు కేటీఆర్‌తో చర్చించారు. ఈ ఉప ఎన్నికలో పార్టీ నేతలంతా కలిసికట్టుగా పనిచేసి, జూబ్లీహిల్స్ నుంచి భారత రాష్ట్ర సమితి విజయయాత్రను తిరిగి ప్రారంభించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## నేడు లండన్‌లో 150 మంది సీఈఓలతో మంత్రి నారా లోకేశ్ రోడ్ షో

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌కు భారీగా పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా, రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ మంగళవారం నాడు లండన్‌లో పారిశ్రామికవేత్తలతో ఉన్నతస్థాయి రోడ్ షో నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న "పార్టనర్‌షిప్ సమ్మిట్-2025"కు ప్రపంచస్థాయి పారిశ్రామికవేత్తలను, పెట్టుబడిదారులను ఆహ్వానించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. లండన్‌లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరక్టర్స్, పాల్ మాల్ కన్వెన్షన్ సెంటర్‌లో భారత కాలమానం ప్రకారం రాత్రి 11:30 గంటలకు ఈ రోడ్ షో ప్రారంభమవుతుంది. ఈ కీలక సమావేశంలో యూకే డిప్యూటీ హై కమిషనర్ సుజిత్ ఘోష్, టెక్ మహీంద్రా యూరప్ విభాగం అధ్యక్షుడు హర్షుల్ అస్నానీ, ఐసీఐసీఐ బ్యాంకు యూకే సీఈఓ రాఘవ్ సింఘాల్, ఏపీఐఐసీ వైస్ చైర్మన్ అభిషిక్త్ కిశోర్ వంటి ప్రముఖులు పాల్గొంటారు. వీరితో పాటు గ్లోబల్ ఫండ్స్, తయారీ, సేవా రంగాలకు చెందిన సుమారు 150 మంది సీఈఓలు, ఉన్నతాధికారులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరిశ్రమలకు అనుమతులు ఇచ్చే ప్రక్రియను వేగవంతం చేసిన తీరును (స్పీడ్ ఆఫ్ డూయింగ్), పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉన్న విధానాలను వివరించనున్నారు. గత 15 నెలల్లో రాష్ట్రానికి రూ.10,06,799 కోట్ల విలువైన 122 భారీ ప్రాజెక్టులు వచ్చాయని, పరిశ్రమల కోసం లక్ష ఎకరాలతో ఇండస్ట్రియల్ క్లస్టర్లను సిద్ధం చేశామని ఆయన తెలియజేస్తారు. ఈ పెట్టుబడులను రాబోయే ఏడాదిలో రెట్టింపు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని లోకేశ్ స్పష్టం చేయనున్నారు. రోడ్ షోలో భాగంగా మంత్రి లోకేశ్ ఏపీలోని పెట్టుబడి అవకాశాలపై ప్రత్యేక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తారు. హిందూజా, రోల్స్ రాయిస్ వంటి దిగ్గజ సంస్థల ప్రతినిధులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమవుతారు. పోర్టు ఆధారిత పరిశ్రమలు, గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ ఇన్నోవేషన్, ఆధునిక తయారీ రంగాల్లో ఉన్న అవకాశాలను ఆయన ప్రధానంగా ప్రస్తావిస్తారు. ఎరిక్సన్, బ్యాంక్ ఆఫ్ అమెరికా, సైయంట్, లండన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వంటి సంస్థల ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ట్రేడ్, టెక్నాలజీ, స్థిరమైన అభివృద్ధి వంటి అంశాలపై చర్చించనున్నారు.

# ప్రజలకు సంతృప్తి స్థాయిలో సేవలందించాలి
# రెవెన్యూశాఖ పనితీరుపై చంద్రబాబు ఆగ్రహం

మొదటి పేజి తరువాయి



మానుప్యులేషన్ లేకుండా ఫోరెన్సిక్ ఆడిటింగ్ లాంటివి కూడా తీసుకువస్తామని చెప్పారు. నెక్స్ట్ జెన్ టెక్నాలజీ వైపు మనం ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. అవేర్ ద్వారా 42 రకాల సమాచారం కలెక్టర్లకు అందుతోందని గుర్తు చేశారు. ఆర్టీజీ జిల్లా కేంద్రాలు ఆక్టోబరు చివరినాటికి సిద్ధం అవుతాయని తెలిపారు. జిల్లాలోని అత్యుత్తమ పరిశ్రమ, యూనివర్సిటీ, బ్యాంకు లీడ్ పార్టనర్?గా ఓ ఎకోసిస్టంను తయారు చేయాలని సూచించారు. టెక్నాలజీ అంశాలపై అక్టోబరు నెలలో మంత్రులు, హెచ్ఓడీలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు సీఎం వెల్లడించారు. సీసీటీవీ అనలటిక్స్, ఆర్టీఐహెచ్ పైనా కలెక్టర్ల సదస్సులో చర్చించారు. నవంబరులోగా డేటాలేక్ పూర్తిగా అందరికీ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. వచ్చే కలెక్టర్ల సదస్సు నాటికి జిల్లాలు ఎక్కడ ఇంప్రూవ్ చేసుకోవాలో కూడా రియల్ టైమ్?లోనే చెప్పేలా వ్యవస్థ ఉండాలని దిశానిర్దేశం చేశారు. బ్యాండ్ విడ్త్?లేని సమయం నుంచి అత్యధిక బ్యాండ్ విడ్త్?తో పనిచేసే సమయం వచ్చిందని గుర్తు చేశారు. క్వాలిఫికేషన్ కలిగిన యువ అఖిల భారత సర్వీసు అధికారుల సేవల్ని వినియోగించుకుంటామని వివరించారు. ఏపీలో టెక్నాలజీ ఎకో సిస్టం క్రియేట్ చేసేందుకు ఐదుగురు యువ అధికారులను నియమించామని తెలిపారు. లాస్ట్ మైల్ వరకూ ప్రయోజనాలు అందేలా టెక్నాలజీ వినియోగించాలని సూచించారు. వచ్చే రెండేళ్లలో ఈ ఫలితాలను కూడా అందుకోవచ్చునని తెలిపారు. ప్రభుత్వ శాఖలు అందించే వివిధ సేవలకు సంబంధించి సర్వీస్ రేటింగ్ చేస్తున్నామని, అన్ని ప్రభుత్వ సేవల్ని రేటింగ్ చేయాలని నిర్ణయించిన్నట్లు వెల్లడించారు. ఐటీ, క్వాంటం వ్యాలీ, వాట్సప్ గవర్నెన్స్, డేటా లేక్, ఆర్టీజీఎస్ లెన్స్, అవేర్ 2.0 అంశాలపై సమీక్ష నిర్వహించారు. జనవరి నుంచి చెత్త ఎక్కడా కనిపించకూడదు: కలెక్టర్ల సదస్సులో స్వచ్ఛాంధ్ర, అటవీ, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. జనవరి నుంచి చెత్త అనేది ఎక్కడా కనిపించకూడదని స్పష్టం చేశారు. స్వచ్ఛభారత్ కోసం ఏ జిల్లాలో పైలట్ ప్రాజెక్టు చేపట్టినా, అది రాష్ట్రమంతా వర్తింపచేయండని సూచించారు. ఏటి కొప్పాక, కొండపల్లి బొమ్మలు మన సంస్కృతీ సంప్రదాయం, ఆ వృక్షాలు పెంచడానికి కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద ఘన వ్యర్థాల షెడ్లు నిర్మాణానికి కేంద్రానికి లేఖ రాయాలని నిర్ణయించారు. గిరిజన, వెనకబడిన ప్రాంతాల్లో వెదురుతో చేసే ఉత్పత్తుల కోసం ఓ కార్యక్రమాన్ని రూపొందించాలని తెలిపారు. వెదురు ఉత్పత్తులు చేసేవారికి వెదురును సరఫరా చేసేలా చూడాలని కలెక్టర్లకు సూచించారు. చేతివృత్తులు, కులవృత్తులు దెబ్బతినకుండా కాపాడాలన్నారు. సీసీ రోడ్ల నిర్మాణం సమయంలో కాలువల కోసం మళ్లీ తవ్వకుండా పైపులైన్లు పెట్టేలా ఎస్ఓపీ చేయాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అర్బన్ సౌకర్యాలతో మోడల్ పంచాయతీలుగా తీర్చిదిద్దండని ఆదేశించారు. రూరల్ ఏరియా అర్బన్ సౌకర్యాలతో ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్నారు. స్వచ్ఛత అంటే క్లీన్లీనెస్ ఒక్కటే కాదని, ప్రజల ఆలోచన కూడా మారాలన్నారు. స్వచ్ఛతాహీ సేవ సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకూ చేపట్టాలని తెలిపారు. సర్క్యులర్ ఎకానమీ పాలసీలు జరగాలన్నారు. ఐదు జోన్లలో ఐదు సర్క్యులర్ ఎకానమీ పార్కులు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సీసీరోడ్లు ఉన్నా డ్రెయిన్లు సరిగ్గా లేవని, మేజిక్ డ్రైన్ల నిర్మాణం చేపట్టాలని తెలిపారు. 2029కి 39 శాతానికి 2047కి 50 శాతానికి గ్రీన్ కవర్ చేరుకోవాలని ఆదేశించారు.

# ఉత్తరాఖండ్‌లో క్లౌడ్ బరస్ట్- దెహ్రాదూన్‌ను ముంచెత్తిన వరదలు

మొదటి పేజి తరువాయి

తపోవన్ ప్రాంతంలో నివాసాలు జలమయమయ్యాయి. వరదనీరు భారీగా చేరడంతో జిల్లాలోని తమ్సా, టన్స్, సాంగ్ నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. మాల్‌దేవతా ప్రాంతంలో ఓ వంతెన కొట్టుకుపోయింది. ముస్సోరీలో కూడా భారీగా నష్టం వాటిల్లినట్లు తెలిసింది. రిషికేశ్‌లో చంద్రభాగానది ప్రమాదకర స్థితిలో ప్రవహిస్తోంది. నదీ ప్రవాహంలో చిక్కుకున్న ముగ్గురిని ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది రక్షించారు.

### కార్మికుల మృతి?

ప్రేమ్‌నగర్ ప్రాంతంలో మైనింగ్ పనులు చేస్తుండగా, అకస్మాత్తుగా వరద ప్రవాహం రావడంతో అందులో అనేక మంది కార్మికులు చిక్కుకున్నారు. అందుకు సంబంధించిన వీడియో వైరల్?గా మారింది. ట్రక్కుపైన ఉన్న కార్మికులు ఒడ్డున ఉన్న ప్రజలను రక్షించమని వేడుకుంటున్నట్లు వీడియాలో కనిపిస్తుంది. కొన్ని సెకన్ల తర్వాత ట్రాలీని కొట్టుకుపోయి బోల్తా పడింది. దీంతో ఎనిమిది కార్మికులు చనిపోయినట్లు భావిస్తున్నారు అధికారులు. వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

### వరదలో చిక్కుకున్న కార్మికుల వీడియో

### నీట మునిగిన తపకేశ్వర్ ఆలయం



అదే సమయంలో భారీ వర్షాలకు తమ్సా ఉప్పొంగి ప్రవహించడంతో ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన తపకేశ్వర్ మహాదేవ్ ఆలయం నీట మునిగింది. ఆలయ ప్రాంగణంలోకి నీరు ప్రవేశించి హనుమాన్ విగ్రహం వరకు చేరింది. అయినప్పటికీ గర్భగుడి సురక్షితంగా ఉందని ఆలయ పూజారి ఆచార్య బిపిన్ జోషి వెల్లడించారు. ఉదయం నుంచి నది భారీగా ప్రవహించడం ప్రారంభించిందని, ఆలయ ప్రాంగణం మొత్తం మునిగిపోయిందని అన్నారు. 'ఉదయం 5 గంటల నుంచి నది భారీగా ప్రవహించడం ప్రారంభించింది. ఆలయ ప్రాంగణం మొత్తం నీట మునిగిపోయింది. ఇలాంటి పరిస్థితి చాలా కాలంగా జరగలేదు. వివిధ ప్రదేశాలలో నష్టాలు సంభవించాయి. ఈ సమయంలో ప్రజలు నదుల దగ్గరకు వెళ్లకుండా ఉండాలి. ఆలయ గర్భగుడి సురక్షితంగా ఉంది. ఇప్పటివరకు ఎటువంటి మానవ నష్టం సంభవించలేదని సమాచారం" అని ఆయన అన్నారు.

### ధామికి మోదీ ఫోన్?

అయితే ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాల కారణంగా తలెత్తిన పరిస్థితిపై ఆరా తీయడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామితో ఫోన్‌లో మాట్లాడారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా ఆరా తీశారు. "ఇళ్లు, ప్రభుత్వ ఆస్తులకు చాలా నష్టం జరిగింది. జీవనోపాధి దెబ్బతింది. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా నాతో మాట్లాడి అన్ని వివరాలను తీసుకున్నారు" అని ధామి తెలిపారు. ఈ సంక్షోభ సమయంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అన్ని విధాలుగా సహాయం చేస్తామని మోదీ హామీ ఇచ్చినట్లు ధామి తెలిపారు. దీంతో కృతజ్ఞతలు చెప్పారు. వారి మార్గదర్శకత్వం, మద్దతు రాష్ట్రంలో సహాయక చర్యలను మరింత వేగవంతం చేస్తుందని పేర్కొన్నారు. ప్రభావిత ప్రాంతాల్లో పరిపాలనా యంత్రాంగం పూర్తిగా చురుగ్గా ఉందని, యుద్ధ ప్రాతిపదికన రక్షణ మరియు సహాయ కార్యకలాపాలు జరుగుతున్నాయని తెలియజేశారు. వరద ప్రభావిత ప్రాంతాలను క్షేత్రస్థాయిలో తనిఖీలు చేశారు. ఏ బాధిత కుటుంబానికి ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూసుకోవాలని, సహాయ సామగ్రి, సురక్షితమైన ఆశ్రయం, ఆహారం, నీరు, వైద్య సౌకర్యాలు వెంటనే అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. "రాష్ట్ర ప్రభుత్వం ప్రతి బాధిత కుటుంబానికి అండగా నిలుస్తుంది. పరిపాలన ఇప్పటికే హై అలర్ట్‌లో ఉంది. పోలీసులు, స్థానిక అధికారులు క్షేత్రస్థాయిలో అవిశ్రాంతంగా పనిచేస్తున్నారు" అని ధామి తెలిపారు.

# ఆపరేషన్ సిందూర్?లో మసూద్ అజర్ కుటుంబీకులు ముక్కలైపోయారు'

మొదటి పేజి తరువాయి



దేశ సరిహద్దులను కాపాడటం కోసం మేం దిల్లీతో పోరాడాం. కాబూల్‌తో పోరాడాం. కాందహార్‌తో పోరాడాం. అన్నింటినీ త్యాగం చేశాం. మే 7న బహవల్‌పూర్‌పై భారత్ జరిపిన దాడిలో జైషే మహ్మద్ వ్యవస్థాపకుడు మౌలానా మసూద్ అజర్ కుటుంబ సభ్యులు, వారి పిల్లలు ముక్కలు ముక్కలైపోయారు' అని ఉర్దూలో ఇలియాస్ కశ్మీరీ వ్యాఖ్యలు చేశాడు. ఈ సభా వేదికపై ప్రసంగిస్తుండగా ఇలియాస్ కశ్మీరీ పక్కన, వెనుక, ముందు అంతటా ముసుగు ధరించిన సాయుధ మిలిటెంట్లు కాపలాగా ఉండటం గమనార్హం.

### బహవల్‌పూర్‌పై భారత్ ఎందుకు ఎటాక్ చేసింది?

బహవల్‌పూర్ విషయానికొస్తే, ఇది పాకిస్థాన్‌లోని 12వ అతిపెద్ద నగరం. జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థకు ఈ నగరమే ఆయువుపట్టు. లాహోర్‌కు దాదాపు 400 కి.మీ దూరంలో బహవల్‌పూర్ ఉంది. ఈ నగరంలో జామియా మస్జిద్ సుబహానల్లా ఉంది. దీన్నే స్థానికులు ఉస్మానో అలీ క్యాంపస్ అని పిలుస్తుంటారు. బహవల్‌పూర్‌లోని జామియా మస్జిద్ సుబహానల్లాను ప్రధాన కేంద్రంగా చేసుకొని జైషే మహమ్మద్ ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహిస్తోంది. 2000 దశకం తొలినాళ్లలో జైషే మహమ్మద్ ఉగ్రసంస్థను మౌలానా మసూద్ అజర్ స్థాపించాడు. పాక్ ఉగ్రవాదులను కశ్మీర్‌లో జిహాద్ కోసం ఉసిగొల్పాడు. గత కొన్ని దశాబ్దాల్లో భారతగడ్డపై జరిగిన ఎన్నో ఉగ్రవాద దాడుల వెనుక మసూద్ అజర్ హస్తం ఉంది. అతడిని ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించింది. అందుకే బాహ్య ప్రపంచానికి మొహం చూపించకుండా, పాకిస్థాన్‌లోనే రహస్యంగా మసూద్ అజర్ జీవితాన్ని గడుపుతున్నాడు. ఈ కారణాల వల్లే 'ఆపరేషన్ సిందూర్' వేళ ఈ ఏడాది మే 7న బహవల్‌పూర్‌లోని జామియా మస్జిద్ సుబహానల్లాపై భారత ఆర్మీ భీకర దాడులు చేసింది. నిఘా వర్గాల పక్కా సమాచారంతోనే ఈ ఎటాక్ చేసింది. భారత్ దాడి తర్వాత ఉగ్రవాది మసూద్ అజర్ వెక్కివెక్కి ఏడ్చాడని పాక్ మీడియాలో కథనాలు వచ్చాయి. భారత సైన్యం ఆపరేషన్‌లో తన ఫ్యామిలీకి చెందిన 10 మంది చనిపోయారని అతడు స్వయంగా వెల్లడించాడంటూ ఆయా కథనాల్లో ప్రస్తావించారు. భారత్ దాడి జరిపినప్పుడు వారంతా జామియా మస్జిద్ సుబహానల్లా లోపలే ఉన్నట్లు వెల్లడైంది.

### అజర్ ఆచూకీపై బిలావల్ భుట్టో కీలక వ్యాఖ్యలు

బహవల్‌పూర్‌పై భారత్ దాడి చేసిన నెల తర్వాత, జూన్‌లో పాకిస్థాన్ అగ్ర రాజకీయ నేత బిలావల్ భుట్టో జర్దారీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాది మసూద్ అజర్ ఎక్కడున్నాడో తమకు తెలియదన్నారు. ఒకవేళ అజర్ ఆచూకీపై భారత్ సరైన సమాచారాన్ని అందిస్తే, పాక్ సంతోషంగా అరెస్టు చేస్తుందని ఆయన ప్రకటించారు. పాక్ గడ్డపై అజర్ ఎక్కడున్నాడో చెప్పాలని భారత్‌ను ప్రశ్నించారు.

### పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్న భారత్

జమ్ముకశ్మీరులోని పహల్గాంలో ఈ ఏడాది ఏప్రిల్ 22న భీకర ఉగ్రదాడి జరిగింది. ఉగ్రవాదులు మతం గురించి అడిగి మరీ 26 మంది భారతీయ పర్యటకులను దారుణంగా హత్య చేశారు. ఈ దాడిలో చనిపోయిన వారిలో ఒక క్రైస్తవ టూరిస్టుతో పాటు ఒక స్థానిక ముస్లిం వ్యక్తి కూడా ఉన్నారు. ఎం4 కార్బైన్లు, ఏకే 47 గన్‌లతో ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. 2008 నాటి ముంబయి తర్వాత, భారత్‌లో జరిగిన అతిపెద్ద ఉగ్రదాడి ఇదే. అందుకే దీన్ని భారత సర్కారు సీరియస్‌గా తీసుకుంది. ఈ దాడిలో పాల్గొన్న వాళ్లంతా పాక్ ఉగ్రవాదులేనని భారత్ గుర్తించింది. పాకిస్థాన్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకొని మే 7న ఆపరేషన్ సిందూర్‌ను భారత సైన్యం మొదలుపెట్టింది. జైషే మహమ్మద్, లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థల మౌలిక సదుపాయాలను ధ్వంసం చేసింది. దీన్ని పాకిస్థాన్ సైన్యం కూడా ధ్రువీకరించింది. బహవల్‌పూర్‌తో పాటు కోట్లీ, మురీద్కేలలోని ఉగ్రవాద స్థావరాలు ధ్వంసమైనట్లు వెల్లడైంది.

# దళితవాడల్లో 1000 ఆలయాలు నిర్మాణం - టీటీడీ పాలకమండలి కీలక నిర్ణయాలు

**టీటీడీ పాలకమండలి నిర్ణయాలు వెల్లడించిన ఛైర్మన్ బీఆర్ నాయుడు - మతమార్పిడుల కట్టడికి శ్రీవాణి ట్రస్టు నిధులతో ఆలయాలు నిర్మిస్తామని వెల్లడి**

తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. తిరుమల అన్నమయ్య భవన్?లో మంగళవారం ఛైర్మన్ అధ్యక్షతన టీటీడీ పాలక మండలి సమావేశం జరిగింది. అనంతరం ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్?తో కలిసి ఛైర్మన్ బీఆర్? నాయుడు మీడియాకు వెల్లడించారు మతమార్పిడులను అరికట్టడమే లక్ష్యం: దళితవాడల్లో వెయ్యి ఆలయాలను నిర్మించేందుకు తీర్మానించినట్లు బీఆర్? నాయుడు తెలిపారు. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలో కనీసం ఆరు ఆలయాలు నిర్మించాలని నిర్ణయించామన్నారు. ఈ ఆలయాల నిర్మాణానికి శ్రీవాణి ట్రస్టు నిధులను వినియోగించి, మతమార్పిడులను అరికట్టడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని చెప్పారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించామని ఛైర్మన్ తెలిపారు. ఈనెల 23న అంకురార్పణ, 24న మీనలగ్నంలో ధ్వజారోహణ జరగనుంది. 24 నుంచి అక్టోబర్ 2 వరకు ఉత్సవాలు కొనసాగుతాయని ఆయన వివరించారు. భక్తుల సౌకర్యార్థం విస్తృతంగా ఏర్పాట్లు చేపడుతున్నామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దంపతులు 24న స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని ప్రకటించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పటిష్ఠ ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. సెప్టెంబరు 25వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు పీఏసీ- 5 వెంకటాద్రి నిలయాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. అదేవిధంగా 2026వ సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరిస్తారని తెలిపారు. బ్రహ్మోత్సవాల సమయంలో భక్తుల రద్దీని క్రమబద్ధీకరించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టనున్నారు. ముఖ్యంగా గరుడసేవ రోజున మూడు లక్షల మందికి పైగా భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. తిరుమలలోని రద్దీ ప్రాంతాల్లో అదనపు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, బ్రహ్మోత్సవాలలో చిన్న పిల్లలు తప్పిపోకుండా జియో ట్యాగింగ్ విధానం అమలు చేస్తున్నామని చెప్పారు. బ్రహ్మోత్సవాల చిత్రీకరణ కోసం ఒక ముంబయి సంస్థ ముందుకొచ్చి ఉచితంగా ఈ సేవ చేయనున్నట్లు తెలిపారు. అలాగే భక్తుల రద్దీపై ఎప్పటికప్పుడు శాటిలైట్ పిక్చర్లు తీసుకుని క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలను తొలిసారి ఇస్రో పరిశీలించబోతోందని వెల్లడించారు. ఈ ఏడాది బ్రహ్మోత్సవాలకు ఇస్రో సహకారంతో శాట్?లైట్ ఆధారంగా భక్తుల సంఖ్యను లెక్కించేందుకు చర్యలు చేపట్టామన్నారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో పది రోజులపాటు సిఫార్సు లేఖలపై వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 23వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు దివ్యాంగులు, వయోవృద్ధులు, ఎన్ఆర్ఐ, చిన్నపిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక దర్శనాలను రద్దు చేశామని, బ్రేక్ దర్శనాలు కేవలం ప్రోటోకాల్ ప్రముఖులకు మాత్రమే పరిమితం చేశామని వెల్లడించారు. ప్రతి రోజు 8 లక్షల లడ్డూలను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ఈ నెల 28న గరుడ సేవ సందర్భంగా 27వ తేదీ రాత్రి 9 గంటల నుంచి 29వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు తిరుమలకు ద్విచక్ర వాహనాల రాకపోకలను రద్దు చేస్తున్నామన్నారు. అదేవిధంగా, అలిపిరి, శ్రీవారి మెట్టు నడక దారులు 28వ తేదీన రోజంతా తెరిచే ఉంటాయని వెల్లడించారు. నిరాధార ఆరోపణలు చేస్తే క్రిమినల్ కేసులు: అంతేకాకుండా, టీటీడీపై నిరాధార ఆరోపణలు చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. టీటీడీ ప్రతిష్ఠ దెబ్బతీయాలని ప్రయత్నించే ఎవరైనా ఉంటే, వారిని జైలుకు పంపించే విధంగా చర్యలు తీసుకుంటామని ఛైర్మన్ స్పష్టం చేశారు. మొత్తంగా ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు భక్తుల సౌకర్యం, మత పరిరక్షణ, టీటీడీ ప్రతిష్ఠను కాపాడే దిశగా కీలకంగా నిలవనున్నాయి.



# నేడే సిపిఎమ్ ఆధ్వర్యంలో భారీ సభ..

## ఎమ్ ఏ బేబీ రాకు

వై.విక్రమ్ సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి






**అక్షర విజేత :** వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవంలో భాగంగా ముగింపుగా స్థానిక భక్తరామదాసు నందు సెప్టెంబర్ 17 అనగా బుధవారం సాయంత్రం 5 గంటలకు సభా కార్యక్రమం మరియు సెమినార్ ఖమ్మం భక్త రామదాసు నందు జరుగుతుందని ఈ కార్యక్రమం జయప్రదానికి ఖమ్మం డివిజన్ లోని అన్ని ప్రాంతాల నుండి సిపిఎమ్ శ్రేణులు మరియు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున కదిలి రావాలని సిపిఎమ్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ పిలుపునిచ్చారు. భూమి భుక్తి వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన సాయుధ రైతాంగ పోరాట వారసత్వాన్ని మనమందరం ముందుకు తీసుకోపోవాలని దానిలో భాగంగా నేడు మన అందరి మీద అనేక రకాలుగా ప్రభుత్వాలు దాడి చేస్తున్నాయని వాటికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరం ఉద్యమించాలని నేడు జరగబోయే సెమినార్ కు సిపిఎమ్ ఆల్ ఇండియా సెక్రటరీ ఎమ్ ఏ బేబీ , కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం మరియు జిల్లా నాయకత్వం పాల్గొంటారను ఈ సందర్భంగా తెలియచేసారు.

# కాలనీ అభివృద్ధికి నూతన కమిటీ ఏర్పాటు

అధ్యక్షులుగా ధన్ రాజ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి యాదయ్య, ఉపాధ్యక్షులు నరసింహారావులు ఎన్నిక.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఆర్టీసీ, సాయి బాబా నగర్ కాలనీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, అయ్యప్ప సొసైటి ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నూతన కమిటిని ఎన్నుకున్నారు. నీతి నిజాయితిగా, నిస్వార్థంతో, కాలనీ అభివద్ధి చేయంగా, అందరం కలిసిమెలిసి ఉంటామని, మాకు మేముగా హామి ఇస్తున్నాము నూతన కమిటీ సభ్యులు తెలిపారు. నూతన కమిటిలో అధ్యక్షులుగా ఒత్తుల ధన్ రాజ్ గౌడ్, గౌరవ అధ్యక్షులుగా మొద్దు సికిందర్ రెడ్డి, కావలి వెంకటరమణ, ఉపాధ్యక్షులుగా హనుమంతు నరసింహరావు, కావలి సురేష్, ప్రధాన కార్యదర్శి రంగాపురం యాదయ్య, ఉప కార్యదర్శి చేపరి మణికంఠ, కోశాధికారి బొక్క శ్రీదర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు అనిరెడ్డి శ్రీదర్ రెడ్డి, అంగోస్ శ్రీనివాస్ నాయక్, పోలోజు భిక్షపతి చారి, అచ్చన క్రిష్ణ, పల్సా రాజు, కాలనీవాసులందరూ పాల్గొన్నారు.

# కేశేపల్లి రాములు మాదిగ ప్రథమ వర్ధంతికి హాజరై నివాళులర్పించిన

పి ఆనంద్ మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ఎం ఆర్ పి ఎస్ ఉద్యమంలో సుదీర్ఘకాలం పనిచేసి అసువులు బాసిన కేశపల్లి రాములు ఎమ్మార్పీఎస్ మాజీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గత సంవత్సరం అనారోగ్య కారణాలచే మృతి చెందాడు. ఈ సందర్భంగా ఆనంద్ మాదిగ మాట్లాడుతూ వారి సతీమణి సునీత, కుమారులను పరామర్శించి ధైర్యం చెప్పాడు. మంగళవారం వారి స్వగ్రామమైన గోధుమ గూడా వికారాబాద్ మండలంలో వారి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి శ్రేణులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి మహిళా విభాగం అధ్యక్షురాలు అన్నపూర్ణ, ఎం ఆర్ పి ఎస్ వికారాబాద్ మండలం ఇన్చార్జి శ్రీనివాస్, స్థానికులు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పాపన్నపేట మండల పెన్షనర్ల సంఘం అధ్యక్షులు గా హాఫీజ్



**అక్షరవిజేత,పాపన్నపేట :** పాపన్నపేట మండల పెన్షనర్ల సంఘం అధ్యక్షులుగా ఎండీ.హాఫీజ్, ప్రధాన కార్యదర్శిగా ఏ. సుధాకర్, ఫైనాన్స్ సెక్రటరీ గా టప్ప రాములు, అసోసియేట్ ప్రెసిడెంట్ గా వామన్ రావు, ఉపాధ్యక్షులుగా నర్సారెడ్డి, సరోజన, జాయింట్ సెక్రటరీ గా డి.కృష్ణ మూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా లచ్చమ్మ, పబ్లిసిటీ కార్యదర్శిగా పి. మహిపాల్ ఎన్ని కయ్యారు.

# బీరోల్, కోట్ పల్లి గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలలి

సమయానికి అనుకూలంగా బస్సులు నడిపించాలి

వికారాబాద్ డిపో మేనేజర్ ను కలిసిన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** బీరోల్, కోట్పల్లి గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్ అన్నారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్ వికారాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ ను కలసి వినతి పత్రం అందజేశారు. కొంపల్లి లోని ఎస్సీ హాస్టల్ ,పాలిటెక్నిక్ కాలేజీ, మదన్ పల్లి, బీరెల్లి గ్రామాల విద్యార్థులు విద్యను అభ్యసించడానికి జిల్లా కేంద్రంలోని పాఠశాలలు కళాశాలలకు వస్తారనీ, కొద్దికాలం క్రితం రోడ్లు సరిగా లేవని నేపంతో బిరెల్లి గ్రామానికి బస్సు సౌకర్యాన్ని ఆపివేశారని అన్నారు. దీంతో ఆయా గ్రామాల నుంచి పాఠశాలలు కళాశాలలకు చదువుకోవడానికి వికారాబాద్ పట్టణ కేంద్రానికి వచ్చే విద్యార్థులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోజు ఆటో చార్జీలు కట్టలేక చదువుకు దూరం అవుతున్న పరిస్థితి నెలకొందనీ, కోట్ పల్లి నుండి వికారాబాద్ వచ్చే బస్సు ఉదయం 10:30 అవుతుంది. దీంతో వారు తరగతులకు దూరం అవుతున్న పరిస్థితి నెలకొందనీ, విద్యార్థులకు ఇబ్బందులు గురి కాకుండా సమయానికి అనుకూలంగా బస్సులు నడిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు తేజ, నాయకులు అరుణ్ , రాకేష్, మహేందర్ ,వెంకట్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# యూరియా నిరంతర సరాపరా ఉంటుందని రైతులు ఆందోళన చెందవదు



యూరియాకు ప్రత్యామ్నాయంగా రైతులందరూ నానో యూరియాను వాడాలి.

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉషా.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** మంచాల మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉషా సందర్శించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో నిల్వ ఉన్న ఎరువులను ఈపాస్ మెషిన్ తో సరి చూసి పరిశీలించారు. యూరియా సరాపరపై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డి.ఎ.ఓ అన్నారు. యూరియా నిరంతర సరాపరా ఉంటుందని రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. జిల్లాకు అవసరమైన యూరియా నిరంతరం సరాపరా జరుగుతుంది అన్నారు. రైతులు అధిక మొత్తంలో యూరియా నిల్వ చేయాల్సిన అవసరం లేదని, అవసరమేరకే కనుగోలు చేయాలని కోరారు. యూరియాకు ప్రత్యామ్నాయంగా రైతులందరూ నానో యూరియాను వాడాలని తెలియజేశారు. నానో యూరియా వాడకంలో సాగు ఖర్చు తగ్గించవచ్చు. దీని ధర బాటిల్ కి 225/- రూపాయలు వుంటుంది. బాటిల్ అర లీటర్ (500 మీ. లీ)ఎకరానికి సరిపోతుంది అన్నారు. లీటరు నీటిలో 4 ఎంఎల్ నానో యూరియాను కలిపి స్ప్రే చేయాలి. డ్రోన్ ద్వారా వినియోగిస్తే 10 లీటర్ల సామర్థ్యం ఉంటే 250 ఎంఎల్, 20 లీటర్ల సామర్థ్యం ఉంటే 500 ఎంఎల్ సరిపోతుంది. పంట వేసిన తర్వాత పిలకలు వచ్చే దశ నుంచి నానో యూరియా స్ప్రే చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి, డైరెక్టర్ వెంకటేష్, మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీలత, వ్యవసాయ అధికారి హరినాథ్, విస్తరణాధికారి లింగస్వామి, సహకార సిబ్బంది శ్రీకాంత్, లింగం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి



విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు.

బీజేవైఎం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అధ్యక్షులు కంబలపల్లి శశిధర్ రెడ్డి.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** బీజేవైఎం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో 8,500 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని బీజేవైఎం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అధ్యక్షులు కంబలపల్లి శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చౌరస్తాలో మంగళవారం నిరసన దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర నాయకులు ముత్యాల భాస్కర్, నాయిని సత్యనారాయణ, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు జక్క రవీందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆడేపు రాఘవేంద్ర స్వామిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కంబలపల్లి శశిధర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయితున్నప్పటికీ కూడా ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అని తెలిపారు. ఫీజు రియంబర్స్మెంట్లు సరైన సమయానికి రాకపోవడంతో ఎంతోమంది పేద విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని అదేవిధంగా విద్యా వ్యవస్థలో ఎన్నో సమస్యలు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా ఉండడం సరికాదని అదేవిధంగా ఇంజనీరింగ్ కళాశాలలో విచ్చలవిడిగా డొనేషన్ల పేరుతో ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం కూడా పట్టించుకోకుండా ఉండడం సరికాదని ఈ విధంగా రానున్నటువంటి రోజుల్లో ఫీజులు వసూలు చేస్తే ఎంతోమంది విద్యార్థులు చదువుకోవడం కష్టంగా మారుతుంది అని అన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి 8500 కోట్ల స్కాలర్షిప్ ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గాతంలో కూడా ఈ యొక్క కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ కళాశాల భూములను అమ్ముకునే ప్రయత్నం చేస్తే ఇదే భారతీయ జనతా యువమోర్చా నాయకులు విద్యార్థులకు అండగా నిలిచి ఆ యొక్క భూములను కాపాడుకున్నటువంటి విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. కాబటి ప్రభుత్వం స్పందించి విద్యార్థుల యొక్క సమస్యలను అదేవిధంగా 8,500 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రానున్నటువంటి రోజుల్లో భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పి హెచ్చరించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి జె.శ్రీనివాస్, పంది మహేందర్, మున్సిపల్ బిజెపి ఉపాధ్యక్షులు ఆకుల సంతోష్, మైలారం శివ, కిసాన్ మోర్చా అధ్యక్షులు గోపి, ఖానాపూర్ గ్రామ అధ్యక్షులు శివరాజు, బీజేవైఎం నాయకులు ముత్యాల సాయి చందు, సందీప్, వినయ్, రాజేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ వెంకటేశ్వర కాలనీ లో విస్తృతం గా పర్యటించిన రజిత పరమేశ్వర్ రెడ్డి

అభివృద్ధి పనులతో కాలనీలలో సమస్యల పరిష్కారం..

ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి..





**అక్షర విజేత,ఉప్పల్ :** మేడ్చల్ జిల్లా ఉప్పల్ మండలం ఉప్పల్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలలో సమస్యలను పరిష్కరిస్తున్నట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.కాలనీలలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు. ఉప్పల్ డివిజన్లోని వెంకటేశ్వర కాలనీలో అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి కాలనీ లో పర్యటించి సమస్యలు తెలుసుకున్న రజిత పరమేశ్వర్ రెడ్డి వెంకటేశ్వర కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి దృష్టికి కాలనీలో ఎదుర్కొంటున్నా ప్రధాన సమస్యలు తీసుకువచ్చారు. కాలనీలోఅండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్ల నిర్మాణం పనులు రజిత పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు అతిత్వరలో వెంకటేశ్వర కాలనీలో మిగిలిన సీసీ రోడ్లు నిర్మాణం పనులను పూర్తి చేస్తామని రజిత పరమేశ్వర్ రెడ్డి కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో హెచ్ ఎం డబ్ల్యు ఎస్ అధికారి సత్యనారాయణ ,వెంకటేశ్వర కాలనీ ఆధ్యక్షులు ఏసోజు నరసింహ చారి ,బాకారం లక్ష్మణ్ ,సల్ల ప్రభాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, చంద్రశేఖర్, మరియు అన్నపురెడ్డి అపూర్ణ,సోమయ్య, పేరయ్య, రవీందర్ , శ్రీనివాసరావు, బాబీ,ముకుంద, కే వెంకటేష్ గౌడ్, స్వామి,వెంకటేష్ యాదవ్, వెంకటరమణ రెడ్డి ఆర్ సురేష్, పాల్గొన్నారు.


# నాగారం మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కాలనీలలో విస్తృతంగా పర్యటిస్తున్న ముప్పు శ్రీనివాసరెడ్డి





**అక్షర విజేత కీసర నాగారం :** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపల్ పరిధి లోని గోధుమ కుంట హెవెన్ డౌన్ కాలనీ అసోసియేషన్ సభ్యులు పిలుపుమేరకు కాలనీలో డ్రైనేజీ పనులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి , గోధుమకుంట ఎక్స్ ఎంపిటిసి కిరణ్ జ్యోతి ప్రవీణ్ , గ్రామ శాఖ అధ్యక్షులు చీర కుమార్ మరియు మాజీ వార్డ్ మెంబర్ చీర శేఖర్ ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు బండారి రమేష్ యాదవ్ , జనరల్ సెక్రెటరీ వీరయ్య కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

# గరిడేపల్లిలో ఘనంగా ఒంటెద్దు నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు



**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర నాయకులు, హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి జన్మదినాన్ని ఘనంగా జరిపారు. మండల అధ్యక్షులు గుగూలోతు కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ నాయక్ మాట్లాడుతూ %-% "ఒంటెద్దు నరసింహారెడ్డి హుజూర్నగర్ నియోజకవర్గంలో పార్టీ క్యాడర్‌కి దిశానిర్దేశం చేస్తూ, కార్యకర్తలందరినీ సమన్వయం చేస్తున్నారు. రాష్ట్ర నాయకత్వంలో తన వాక్చాతుర్యంతో ప్రత్యేక గుర్తింపు పొందారు" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో హుజూర్నగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, గరిడేపల్లి మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, మాజీ పిఏసియస్ చైర్మన్ వీరాంరెడ్డి శభిరెడ్డి, మాజీ సర్పంచులు గాలి రామకృష్ణ, నల్లపాటి భాస్కర్, మాజీ ఎంపిటిసి కడియం నలిని వెంకటరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు చామకూరి అంజి, మండల నాయకులు పెండ వెంకటరాములు గౌడ్, బేక్కం విజయ్, షేక్ రాజ్ మహ్మద్, సోషల్ మీడియా నాయకులు రేపూరి వీరస్వామి, షేక్ అజ్గర్, నకరికంటి సైదులు, నకిరేకంటి రమేష్, పెండేం సుందరయ్య, బండ్ల గోపాల్, కానుగు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి ఎల్ఈడీ లైట్స్ అందజేత



**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండలం లక్ష్మీపురం గ్రామంలో మాజీ సర్పంచ్ కుసుమ వెంకటమ్మ శ్రీనివాస్ రెడ్డి అభివృద్ధి పట్ల తన కృతనిశ్చయాన్ని మరోసారి చాటుకున్నారు. పదవులు అవసరం లేకుండానే గ్రామాభివృద్ధికి తోడ్పడాలనే ఉద్దేశంతో, సొంత ఖర్చుతో 50 ఎల్ఈడీ లైట్లు కొనుగోలు చేసి గ్రామ కార్యదర్శి బాలాజీకి అందజేశారు. తన సర్పంచ్ పదవిలో ఉన్న ఐదు సంవత్సరాల కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి, చిన్న గ్రామ పంచాయతీ అయినా పంచాయతీ భవనం నిర్మాణం జరిపి గ్రామాన్ని అభివృద్ధి దిశగా ముందుకు నడిపించానని తెలిపారు. గ్రామంపై ఉన్న అభిమానంతో ఇప్పుడు ఎల్ఈడీ లైట్లు అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం. అచ్చయ్య, జి. జానకిరాములు, జె. బిక్షం, జె. సైదులు, పి. గోపిరెడ్డి, వై. పిచ్చిరెడ్డి, కె. వెంకట్రెడ్డి, టీ. సుధాకర్, కె. సందీప్ రెడ్డి, జి. శ్రీకాంత్, ఎం. ప్రభాకర్ రెడ్డి, వై. రాంరెడ్డి, కె. శ్రీనివాస్ రెడ్డి, వై. సైదిరెడ్డి, వై. రామలక్ష్మయ్య, కె. శ్రీనివాసరెడ్డితో పాటు గ్రామ సిబ్బంది పాల్గొన్నారు

# ఇంటూరి శేఖర్ కు మాజీ ఎంపీ నామ పరామర్శ






**అక్షర విజేత ఖమ్మం:-** బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ మాతృమూర్తి భద్రమ్మ సోమవారం రాత్రి గుండెపోటుతో కన్నుమూశారు. ఈ విషయం తెలిసిన బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శేఖర్‌ను ఫోన్‌లో పరామర్శించినారు. వారి మాతృమూర్తి మృతి పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసి ఓదార్చినారు. నామ ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం కూసుమంచి మండలం, గోపాలరావుపేట గ్రామంలోని శేఖర్ స్వగృహానికి బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, గొడ్డేటి మాధవరావు, నామ వ్యక్తిగత కార్యదర్శి నాగరాజు వెళ్లి భద్రమ్మ పార్థివదేహానికి పూలు వేసి నివాళులర్పించారు.

# భూమి పర్యావరణ రక్షకులు మీరే

డాక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డి



**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండల పరిధిలోని గడ్డిపల్లి పీఎంశ్రీ తెలంగాణ మోడల్ పాఠశాలలో యంగ్ ఎర్త్ లీడర్స్ కార్యక్రమంలో భాగంగా గ్రీన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవీందర్, సిజిఆర్ రాష్ట్ర కోఆర్డినేటర్ యానాల వెంకటరెడ్డి, పర్యావరణ శాస్త్రవేత్త డాక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ %-% "మీరు రాజకీయ నాయకులు కాదు, యువజన సంఘాల నాయకులు కాదు, ఈ స్వచ్ఛమైన భూమిని రక్షించే పర్యావరణ నాయకులు" అని విద్యార్థులకు పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 13 జిల్లాలలో 276 పాఠశాలల ద్వారా 36 లక్షల మొక్కలు నాటడం, 10 లక్షల విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేయడం, సీడ్ బాల్స్ తయారీ వంటి కార్యక్రమాలను వివరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి గ్రీన్ ప్రతిజ్ఞ చేయించి, పాఠశాలలో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంత, ఔషధ వనం, కూరగాయల తోట, కంపోస్ట్ పిట్ ల ప్రాధాన్యం గురించి అవగాహన కల్పించారు. మదర్ ట్రీని వనదేవతలా పూజించి శాలువాలతో సన్మానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జంపాల ప్రసన్నకుమారి, ప్రధానోపాధ్యాయులు, మెంటార్ టీచర్స్, ఎర్త్ లీడర్స్ టీమ్ తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మంలో ఘనంగా ఎస్ డబ్ల్యూ ఎఫ్ 47వ ఆవిర్భావ దినోత్సవం










## ఆర్టీసీ కార్మికుల ఐక్యతే సమస్యల పరిష్కారానికి మార్గం.

## పోరాడి విజయం సాధించిన భద్రాచలం కార్మిక వర్గానికి జేజేలు.

## స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గడ్డం లింగమూర్తి.

**అక్షర విజేత ఖమ్మం:**–ఆర్టీసీ కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కార్మికవర్గ ఐక్యతా పోరాటమే ఏకైక మార్గమని,భద్రాచలం డిపో కార్మికులు సాధించిన విజయం కార్మికవర్గ ఐక్యతకు విజయం సాధించడానికి నిదర్శనమని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం ఖమ్మం లోని సిహెచ్.వి.రామయ్య స్మారక భవనం వద్ద గుర్రం రామారావు అధ్యక్షతన ఏర్పాటైన ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అల్లం శెట్టి వెంకటేశ్వర్లు శ్వేతారుణ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గడ్డం లింగమూర్తి మాట్లాడుతూ, ఆర్టీసీలో ఎస్డబ్ల్యూ ఎఫ్ ఆవిర్భావం తర్వాతనే ఐక్య పోరాటాల ఒరవడి ప్రారంభమైందని,ఐక్య పోరాటాల ద్వారానే అనేక విజయాలు ఆర్టీసీ కార్మికులు సాధించుకున్నారని పేర్కొన్నారు.భద్రాచలం డిపోలో కార్మికులు అపూర్వ ఐక్యత కనబరిచి పోరాడి తమ సమస్యలు పరిష్కరించుకున్నారని,వారి పోరాటానికి జేజేలు పలుకుతున్నామన్నారు.తమ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న భద్రాచలం కార్మికులకు అండగా రీజియన్ స్థాయి జేఏసీ ఏర్పాటు కోసం ఎస్ డబ్ల్యూ ఎఫ్ కృషి చేసిందని,భద్రాచలం సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఎర్రబ్యాడ్జీలు ధరించి ఆందోళన మరియు రీజనల్ మేనేజర్ కి మెమోరాండం ఇవ్వడం లాంటి కార్యక్రమాలు రీజియన్ జాయింట్ యాక్షన్ కమిటీ (జెఎసి)గా నిర్వహించారని తెలిపారు.రాష్ట్రస్థాయిలోనూ భద్రాచలం సమస్య వెళుతున్న క్రమంలో యాజమాన్యం స్పందించి సమస్యలు పురస్కరించటం అభినందనీయం అన్నారు. గతానికి భిన్నంగా భద్రాచలంలో రెండు రోజుల మస్టర్ డ్యూటీలను మూడు రోజులకు మార్చడం మరియు వారు పోరాడిన ఎనిమిది రోజుల కాలాన్ని సెలవుగా పరిగణించడం కార్మిక వర్గం సాధించిన గొప్ప విజయం అన్నారు.ఈ పోరాటంలో భాగస్వాములైన డ్రైవర్ సోదరులందరికీ,వారి పోరాటానికి మద్దతు ఇచ్చిన కార్మిక ప్రజా సంఘాలకు అదేవిధంగా సానుకూలంగా స్పందించి పరిష్కరించిన రీజనల్ యాజమాన్యానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్రస్థాయి లోనూ ఇదే రకమైన సమస్యలు ఉన్నాయని అందువల్ల రాష్ట్ర స్థాయిలో కార్మిక సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. యూనియన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీనియర్ సభ్యులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు, తోకలు బాబు,దండా కృష్ణమూర్తి,రంగా రామారావు, పొగాకు వెంకటకృష్ణ,కందికొండ నాగేశ్వరరావు తదితరులు కేక్ కట్ చేసి పంచి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం డిపో కార్యదర్శి గుగ్గిళ్ళ రోశయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు ఖమ్మం రీజియన్ అధ్యక్ష,కార్యదర్శులు గుండు మాధవరావు,పిట్టల సుధాకర్ రీజియన్ ఉపాధ్యక్షులు హెచ్.బసవయ్య,ప్రచార కార్యదర్శి తోకల బాబు,రీజియన్ కోశాధికారి పగిళ్లపల్లి నరసింహారావు తదితరులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో నాయకులు చెరుకూరి రామకృష్ణ(ఆర్కే నాయుడు)జి. బాబు,ఆర్.ఈ.వి.కుమార్,కోటి,వేణు,అయోధ్య,ఎ.శ్రీనివాస్,మారుతి, సురేష్,కెఎన్ చారి,సరిత,రామలక్ష్మి, షేక్ బాషా,యండి పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ఎరువుల సహాయం మంత్రి తో సమావేశమైన తుమ్మల






**అక్షర విజేత ఖమ్మం:**– కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ తో సమావేశమైన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. ఖరీప్ సీజన్‌లో ప్రణాళిక ప్రకారం ఇప్పటి దాక ఏర్పడిన యూరియా లోటు 2 లక్షల టన్నులను ఈ నెలలోనే భర్తీ చేయాలని విజ్ఞప్తి. రబీ సీజన్ లో రైతాంగానికి ఇబ్బంది లేకుండా ముందుగానే రైతులకు ప్రతి నెలా రెండు లక్షల టన్నుల యూరియా సరఫరా చెయ్యాలని కోరిన మంత్రి తుమ్మల. జియోపొలిటికల్ కారణాల వల్లనే సరఫరాలో ఇబ్బందులు ఎదురయ్యాయని,వీలైనంత త్వరగా తెలంగాణకు అవసరమైన యూరియా సరఫరా చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు తెలిపిన కేంద్ర సహాయ మంత్రి అనుప్రియ పటేల్.

# నాయి బ్రాహ్మణుల ఆపద బాంధవ్యుడు యలమందల జగదీష్

## మాదారపు నరసమ్మ కుటుంబానికి నిత్యవసర సరుకులు, ఆర్థిక సాయం అందజేత



**అక్షర విజేత ఖమ్మం:** ఆపద సమయంలో ఆదుకున్న వారే నిజమైన ఆత్మీయులు అన్నారు మహానుభావులు. ఖమ్మం జిల్లా, తల్లాడ గ్రామానికి చెందిన మాదారపు సైదులు ప్రమాదంలో మరణించడం, ఆయనకు భార్య నలుగురు కుమార్తెలు ఉండడంతో విషయం తెలుసుకున్న నాయి బ్రాహ్మణుల సంక్షేమ సంఘం ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు తన వంతు సహాయంగా మంగళవారం 3 వేల రూపాయల నిత్యవసర సరుకులు, 2 వేల రూపాయల ఆర్థికసాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా యలమందల జగదీష్ మాట్లాడుతూ.. ప్రతి మనిషి సహాయం చేసే గుణం కలిగి ఉండాలని, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం దైవ లక్షణం అన్నారు. ఆపదలో ఉన్న ఆ కుటుంబానికి తన వంతుగా సహాయం అందించడం జరిగిందన్నారు. ఇలానే మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరు స్పందిస్తే ఆ కుటుంబానికి కొంతైనా ఆర్థిక భారం తీరి, భర్త లేని లోటు కూడా ఉండదనే విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణుల జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

# విద్యా వలంటీర్లను నియమించాలి: రవి రాజ్ రాథోడ్

## నాణ్యమైన విద్య అందించాలి నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి..




**అక్షర విజేత, కీసర :** మేడ్చల్ జిల్లా కీసర మండలం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా వలంటీర్లను నియమించాల్సిన అవసరముంది. విద్యా ప్రమాణాలు పెరిగితేనే ప్రభుత్వ పాఠశాల లకు ఆదరణ తిరుగుతుందని కీసరలోని స్థానిక ఎన్ బి ఎమ్ ఐ కార్యాలయంలో మీడియా సమావేశంలో రవి రాజ్ రాథోడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయడంతో పాటు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా సదుపాయాలు కల్పిస్తే ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం చేకూరే అవకాశం ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత పరిష్కారానికి ప్రత్యామ్నాయంగా పాఠశాలల పున: ప్రారంభించే నాటికి విద్యా వలంటీర్లను నియమిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. గతంలో పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీర్చేందుకు అర్హత కలిగిన వారిని విద్యా వలంటీర్లుగా నియమించిన విషయం తెలిసిందే. కొత్త ప్రభుత్వం మళ్లీ విద్యా వలంటీర్లను నియమిస్తామని ప్రకటించడంతో పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీరుతుందని భావిస్తున్నారు. అయితే ఈ విషయమై ఇప్పటి వరకు ఎలాంటి స్పష్టత రా లేదు. పదోన్నతుల కారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీ అయిన ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్ తదితర పోస్టులు భర్తీ చేసే వరకు విద్యా వలంటీర్లను నియమించాలని ప్రభుత్వాన్ని రవి రాజ్ రాథోడ్ విజ్ఞప్తి చేశారు.

# సాయుధ పోరాట చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలి



**అక్షర విజేత బెల్లంపల్లి :** కొండు బానేష్. సిపిఐ తాండూర్. మండల కార్యదర్శి. మాట్లాడుతూ తాండూర్ మండలం మాదారం టౌన్షిప్ లో 77వ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా జెండా ఆవిష్కరించిన బయ్యు మొగిలి ఏ ఐ టి యు సి గోలేటి బ్రాంచి ఉపాధ్యక్షులు భూస్వాము నైజాం పాలనకు వ్యతిరేకంగా. వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం సాగిన పోరాటంలో రావి నారాయణరెడ్డి బద్దం ఎల్లారెడ్డి ఆరుట్ల కమలాదేవి మొయిద్దిన్ ఎంతోమంది అమరులయ్యారని రజాకారుల పాలనను అంతం చేయడానికి 4,500 మంది అమరులయ్యారని 3000 గ్రామాల్లో విముక్తి జరిగిందని పదివేల 10 వేల ఎకరాల భూమిని ప్రజలకు పంచి పెట్టడం జరిగినదని బాంచన్ దోరా అనే వారితోటే బంధుకూలు పట్టించిన కమ్యూనిస్టు నాయకత్వంలో జరిగినదని ఎంతో మంది ముందుకొచ్చి ఉద్యమంలో చేరారని. రాష్ట్ర ప్రభుత్వం సాయుధ రైతాంగ పోరాట చరిత్రను భవిష్యత్తు తరాలకు అందించాలని. అందులో భాగంగా పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని పోరాట యోధులకు పించన్లు మంజూరు చేయకపోవడం బాధాకరమని అమరుల త్యాగాలను గుర్తించకుండా బిజెపి మతం రంగు పులుమాలని చూడట శోషనీయమని సాయుధ పోరాటానికి సంబంధం లేకుండా మతపరమైన పోరాటంగా మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మలిశెట్టి సత్యనారాయణ సిపిఐ మండల సహాయ కార్యదర్శి. పట్టి శంకర్ సిపిఐ మాదారం టౌన్ షిప్ కార్యదర్శి. సముద్రాల ఆనంద్ ఏఐటీయూసీ నాయకులు. గద్దె శివరావు. గుండేటి రామచందర్. ముత్తినేని శంకర్. సిపిఐ మండల కార్యవర్గ సభ్యుడు ఎడ్లగోపాల్. తదితరులు పాల్గొన్నారు.

# కొంపల్లిలో కొత్త బ్రాంచ్‌తో ముందుకొచ్చిన మాక్సి విజన్ హాస్పిటల్






**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** లేసిక్ వైద్య సేవలను 15 ఏళ్ళ క్రితమే అందించిన ఘనత మాక్సి విజన్ హాస్పిటల్ యాజమాన్యంకు దక్కిందని ఏపీ డిప్యూటీ స్పీకర్ రామకృష్ణంరాజు స్పష్టం చేశారు. కొంపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన మ్యాక్స్ విజన్ ఆసుపత్రిని ఆయన ప్రారంభించారు. కంటి వైద్యంలో సాంకేతిక పరిజ్ఞానంను పరిచయం చేసింది మాక్స్ విజన్ హాస్పిటల్ అని కొనియాడారు. ఇప్పటికే దేశ వ్యాప్తంగా 68 బ్రాంచ్ లు ఉన్నాయని, హైదరాబాద్ లో 13వ బ్రాంచ్ ని కొంపల్లిలో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. మాక్సి విజన్ హాస్పిటల్ లో వైద్యం చేసుకున్న తనకు రెండు కళ్ళకు ఒకే సారి వైద్యం చేశారని వెల్లడించారు. రాబోయే రోజుల్లో100 బ్రాంచ్ లు స్థాపించాలని ఆశించారు. బీదలు,ధనికులు ఎవరైనా వారి కన్నులు తనకు సమానమే అని డాక్టర్ కాసు ప్రసాద్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అంజలి ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో శ్రవణ్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

## కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు జంగం రమేష్ గౌడ్



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఎమ్మార్వో శ్రవణ్ కుమార్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు జంగం రమేష్ గౌడ్ మంగళవారం రోజు గజ్వేల్ ఐఓసీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జంగం రమేష్ గౌడ్, మాట్లాడుతూ నిత్యం ప్రజలకు విశేష సేవలు అందిస్తూ ప్రభుత్వ అధికారిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఎమ్మార్వో శ్రవణ్ కుమార్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరారు. కాంగ్రేస్ సీనియర్ నాయకులు కరుణాకర్ రెడ్డి, లక్ష్మణ్,బాబు,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు, అంగన్వాడి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రూరల్ ఎమ్మెల్యే హామీ

## టిఎన్జీవో పక్షాన ఎంప్లాయిస్ జేఏసీ





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఆయా శాఖల్లో ఉద్యోగులు, అంగన్వాడి ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, జిల్లా కలెక్టర్ లతో చర్చించగా సానుకూలంగా స్పందించి పరిష్కారానికి హామీ ఇవ్వడంపట్ల టిఎన్జీవో పక్షాన ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్, జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తలిపారు. ఉద్యోగులు, అంగన్వాడి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై టిఎన్ జీఓస్ పక్షాన రూరల్ శాసనసభ్యులు రేకులపల్లి భూపతి రెడ్డిని, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డిని వారివారి కార్యాలయాల్లో టీఎన్జీవో పక్షాన మర్యాదపూర్వకంగా కలిసి, వివిధ శాఖల ఉద్యోగులు, అంగన్వాడి ఉద్యోగుల సమస్యలపై చర్చించినట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యలను పరిశీలించి సానుకూలంగా స్పందించిన శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినందుకు టిఎన్జీవో పక్షాన ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్, జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తలిపారు. వారితో పాటు జిల్లా సంయుక్త కార్యదర్శి జాఫర్ హుస్సేన్, అర్బన్ యూనిట్ అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



## తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్

**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో మంగళవారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ చేయడం జరిగింది.పాములపర్తి గ్రామానికి చెందిన తుప్పత్తి స్వామికి 33000 రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి విడుదలైన చెక్కును తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్ అందజేశారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ అవార్డు అందుకున్న శివంపేట మండల ఉత్తమ ఉపాధ్యాయులు!!






**అక్షర విజేత ,శివంపేట :** లయన్స్ క్లబ్ నర్సాపూర్ వారు నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల కార్యక్రమంలో శివంపేట మండలంలోని చెంది ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వి,సంతోష్ కుమార్ గుప్తా, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఎస్,నారాయణరావు , మరియు శివంపేట కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు ఏ,జ్యోతి ఈ అవార్డులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల విద్యాధికారి బుచ్చానాయక్ , శివంపేట మండల కేజీవీబీ ప్రిన్సిపల్ మంజుల మరియు లయన్స్ క్లబ్ నర్సాపూర్ అధ్యక్షులు ఎం ,రాఘవేందర్ రావు సెక్రటరీ ఎన్, అశోక్ కుమార్ కన్వీనర్ బుచేశ్ యాదవ్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మండల ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన తహసీల్దార్-ఎంఈఓ సుజాత




**అక్షరవిజేత,పాపన్నపేట :** మండల ఉత్తమ ఉపాధ్యాయులను టేక్మాల్ తహసీల్దార్ తులసీరాం, మండల విద్యాధికారి పి సుజాత ఘనంగా సన్మానించారు. టేక్మాల్ జెడ్పి ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన మండల ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రధాన ఉత్సవ కార్యక్రమానికి ఎంపిడిఓ రియాజోద్దీన్, తహసీల్దార్ తులసీరాం, ఎంఈఓ సుజాత, గజిటెడ్ హెడ్మాస్టర్లు హాజరై ఉత్తమ ఉపాధ్యాయులకు మెమెంటో, ప్రశంసా పత్రాలను అందజేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానం పొందిన వారిలో టేక్మాల్ జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం రాజేంద్రప్రసాద్,ఎంపిపియస్ తంపులూరు ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పి నాగభూషణం, స్కూల్ అసిస్టెంట్ లు ఎస్ శ్రీకాంత్ రెడ్డి, సఫీన అర్షియ, టి శ్రీనివాస్, కె శ్రీవిద్య, సెకండరీ గ్రేడ్ టీచర్స్ ఎం రవళి, జి నాగరాజు, సిహెచ్ నరేష్, బి.వికాస్, టి నరేష్, పి సంధ్య, జి రాజకుమార్, బి మనోహర్, డి సుధాకర్, పిఈటి పి రేణుక, సి ఆర్ టి కె మారుతి, ఎంఐఎస్ పి శ్రీకాంత్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎ.అమరెందర్ రెడ్డి, ఎస్ శ్రీనివాస్,రాజేంద్రప్రసాద్, ప్రసన్నవదన,వసంత,యశ్వంత్ రెడ్డి,ఉపాధ్యాయ సంఘాల నాయకులు,టీచర్ లు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం

### విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సురేందర్ చారి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ మహారాజ్ జయంతోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు వికారాబాద్ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సురేందర్ చారి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ శోభాయాత్ర వికారాబాద్ పట్టణంలో గంగవరం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం నుండి ప్రారంభమై ఎన్టీఆర్ చౌరస్తా, బి జె ఆర్ చౌరస్తా మీదుగా ఆలంపల్లికి చేరుకుంటుందనీ, అక్కడి నుండి ప్రత్యేక పూజలు అనంతరం గంగవరం దేవాలయానికి శోభయాత్ర చేరుకుంటుందని విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సురేందర్ చారి తెలిపారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. వికారాబాద్ జిల్లాలోని మారుమూల మండలాల నుండి విశ్వబ్రాహ్మణ సోదరులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన సూచించారు.

## నిజామాబాదులో ఇద్దరు ఏఎస్ ఐలకు ఎస్ఐలుగా ప్రమోషన్ - అభినందించిన పోలీసు కమిషనర్







**అక్షర విజేత , నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర డిజిపి ఆదేశానుసారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఏఎస్ఐ నుండి ఎస్ఐపిలుగా ఇద్దరు ప్రమోషన్ పొందగా వారిని నిజామాబాద్ పోలీసు కమిషనర్ పి.సాయి చైతన్య అభినందించారు. గత కొంతకాలంగా ప్రమోషన్ గురించి ఎదురు చూస్తున్న ఏఎస్ఐ లు ఎస్ఐపిలుగా ప్రమోషన్ రావడంతో సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రమోషన్ పొందిన ఏఎస్ఐలకు పోలీస్ కమిషనర్ శుభాకాంక్షలు తెలియజేశారు. పదోన్నతి పొందిన వారిలో ఏఎస్ఐ బి.బాలశౌరి రాజు కూ ట్రాఫిక్ పి ఎస్ నుండి నిజామాబాద్ కమిషనరేట్ కూ, అలాగే ఏఎస్ఐ దయాల్ సింగ్ నిజామాబాద్ రూరల్ నుండి నిర్మల్ జిల్లాకూ ఎస్ఐపిగా ప్రమోషన్ పై బదిలి చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## మండల ఉత్తమ పురస్కారాన్ని అందుకున్న ఎంఐఎస్ శ్రీకాంత్



**అక్షరవిజేత, పాపన్నపేట :** మండల ఉత్తమ పురస్కారాన్ని ఎంఐఎస్ పి. శ్రీకాంత్ అందుకున్నారు. మంగళవారం టేక్మాల్ జెడ్పి ఉన్నత పాఠశాల సభా ప్రాంగణంలో జరిగిన మండల ఉత్తమ పురస్కార ప్రధాన ఉత్సవ కార్యక్రమానికి ఎంపీడీవో రియాజుద్దీన్, తహసిల్దార్ తులసిరామ్, ఎంఈఓ పి. సుజాత, గజిటెడ్ హెడ్మాస్టర్లు హాజరయ్యారు. మండలంలో ఎంఐఎస్ గా ఉత్తమ సేవలందించిన పి శ్రీకాంత్ కు ఎంఈఓ సుజాత మెమెంటో, ప్రశంసాపత్రాన్ని అందజేసి, శాలువాను కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని గజిటెడ్ హెడ్మాస్టర్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గోవుల సంరక్షణతో పర్యావరణ చైతన్యం సాధ్యం

### మండలగోప్రముఖ్ కట్కూరి తిరుపతి రెడ్డి





**అక్షర విజేత,గణపురం :** గణపురం మండలం వైష్ణవ టకురాఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మండల స్థాయి అవగాహన పోటీలుగోవుల సంరక్షణ ద్వారా భూసారం సంరక్షణ, కాలుష్య నియంత్రణతో పాటు పర్యావరణ చైతన్యం సాధ్యమవుతుందని మండల గో ప్రముఖ్ కట్కూరి తిరుపతి రెడ్డి తెలిపారు.వైష్ణవ టకురాఫౌండేషన్ ఆధ్వర్యంలో గణపురంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు 'గోవుపర్యావరణ పరిరక్షణలో శాస్త్రీయ విజ్ఞానం' అనే అంశంపై మండల స్థాయి అవగాహన పోటీలలను జిల్లా గో ప్రముఖ్ సదాశివరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మండల గో ప్రముఖ్ తిరుపతి రెడ్డిగోవుల సాంస్కృతిక, శాస్త్రీయ,పర్యావరణ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయడం ద్వారా వారిలో పర్యావరణస్పృహనుపెంపొందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు.గణపురం ఉన్నత పాఠశాల హెచ్ఎం దేసు సతీష్ కుమార్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులలో సృజనాత్మకత,శాస్త్రీయ దృక్పథాన్ని ప్రోత్సహిస్తాయని, గోవుల పట్ల గౌరవం, పర్యావరణ సంరక్షణ బాధ్యతను విద్యార్థులు గుర్తించేలా చేస్తాయని అన్నారు.సుమారు వెయ్యి మంది విద్యార్థులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజేతలైన విద్యార్థులనుజిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసి, వారికి ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో బర్రె మృతి



**అక్షరవిజేత,పాపన్నపేట :** 11 కెవి విద్యుత్ లైన్ కండక్టర్ వైరు తీగలు తెగిపడి విద్యుత్ షాక్ తో గేద మృతి చెందిన ఘటన మండల పరిధిలోని ఎల్లాపూర్ గ్రామంలో మంగళవారం జరిగింది. ఎల్లాపూర్ కు చెందిన మంగన్న రవి మాట్లాడుతూ 11 కెవి విద్యుత్ లైన్ కండక్టర్ తీగలు తెగి బర్రె పై పడటంతో విద్యుత్ షాక్ కు గురై చనిపోయిందని తెలిపారు. సుమారు రూ.60 వేల విలువ ఉంటుందన్నారు. ప్రభుత్వం,విద్యుత్ శాఖ వారు ఆదుకొని నష్టపరిహారం ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

## వైభవంగా ఉట్ల పండగ శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు









**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలో అధికమాసం సందర్భంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించబడినవి. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శ్రీకృష్ణ బలరామ వేషధారణ ధరించి యువకులు ఉట్టి కార్యక్రమాన్ని ఉత్సాహంగా ఎంతో వైభవంగా ఉట్ల పండుగను కొనసాగించారు. ఈ ఉట్ల కార్యక్రమంలో పాల్గొన్న యువకులకు శ్రీ నాగ లింగేశ్వర స్వామి రెడ్డి గుడి వద్ద శ్రీకృష్ణ బలరాముల వేషధారణను దిండు బద్రి, రావుల సురేష్ వారిని తయారు చేశారు.అనంతరం గ్రామంలో ఊరేగింపుగా శ్రీ పట్టాభి రామస్వామి రామాలయం చేరుకొనిమొదటగా రామాలయంలోలోని ఉట్టి కొట్టి గణపురం గ్రామంలోని పోచమ్మ గుడి, రెడ్డి గుడి, మెయిన్ రోడ్డు వద్ద, గుడివాడ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన ఉట్లను ఉత్సాహంగా ఉట్టి కొట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొని శ్రీకృష్ణ బలరాముల వేషధారణ లో ఉన్న వారిని రంగురంగుల నీటిని వారిపై పోస్తూ ఉంటే శ్రీకృష్ణ బలరాములు ఎంతో సంతోషంగా ఉట్టి కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని గణపురం గ్రామంలోని పెద్దలు, చిన్నపిల్లలు, యువతీ, యువకులు సంతోషంగా తిలకించారు.

## ఘనంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ జన్మదిన వేడుకలు







**అక్షర విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ 69వ జన్మదిన సందర్భంగా బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున హాజరై కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాట్లాడుతూ శాసనసభ్యులు ఆయురారోగ్యాలతోని నిండు నూరేళ్లు వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతున్ని వేడుకోవడం జరిగింది. ఆయన ఆరోగ్యంగా ఉంటేనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని సీనియర్ నాయకులు అందరూ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు, పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య టి.పి.సి.సి. రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి , మాజీ బెల్లంపల్లి జడ్పిటిసి కార్కూరి రామచందర్, టిపిసిసి మెంబర్ చిలుముల శంకర్, ఎస్ సి సెల్ కార్యదర్శి మల్లారపు చిన్నరాజం, ఓబీసీ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్, జిల్లా జనరల్ సెక్రెటరీ గేల్లి జయరాం, చిలువేరు సత్యనారాయణ, తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి ఈసా, మాజీ తాండూరు మండల అధ్యక్షులు సిరంగి శంకర్, మాజీ తాండూర్ మండల జెడ్పిటిసి సభ్యులు బానయ్య, మాజీ కౌన్సిలర్లు బొడ్డు నారాయణ, గెల్లి రాయలింగు, కటకం సతీష్, సురేష్, చింతపండు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు సన్నీ బాబు, సీనియర్ నాయకులు డికొండ రాజలింగు, ఎండి నహీం, సేవాలాల్ జిల్లా అధ్యక్షులు బండి రాము, యూత్ కాంగ్రెస్ నాయకులు అఖిల్, హరీష్, సీనియర్ నాయకులు దుర్గం గోపాల్, జుమ్మిడి బానయ్య మండల జనరల్ సెక్రెటరీ జాడి మహేష్, సీనియర్ నాయకులు దావ రమేష్, మునిమంద రమేష్, ఎస్ సి సెల్ నాయకులు జమ్మికుంట విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కోశాధికారిగా బాధ్యతలు స్వీకరించిన దేవకీవాసుదేరావు







### రాష్ట్ర అధ్యక్షుని చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం.

### ఖమ్మం జిల్లా నుండి భారీగా తరలి వెళ్లిన నాయకులు.

### దేవకీ వాసుదేవరాలను అభినందించిన నెల్లూరి.

**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం జిల్లాకు చెందిన దేవకి వాసుదేవరావు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర కోశాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు నారపునేని రామచంద్రరావు సమక్షంలో ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా రామచంద్రరావు దేవకి వాసుదేవరావును అభినందించి, పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని కోరారు. అలాగే, తన పదవికి వన్నె తెచ్చేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో వచ్చిన నాయకులు, కార్యకర్తలు వాసుదేవరావును సన్మానించి అభినందించారు. ఖమ్మం జిల్లా నాయకుడికి రాష్ట్రస్థాయిలో పదవి లభించడం తమ జిల్లాకు గర్వకారణమని నాయకులు పేర్కొన్నారు. వాసుదేవరావు నైపుణ్యం, కృషి పార్టీ బలోపేతానికి దోహదపడుతుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా నుంచి రాష్ట్ర కోశాధికారిగా దేవకి వాస్తవరావుని నియమించడం పట్ల రాష్ట్ర అధ్యక్షుని కి, జాతీయ నాయకులకు జిల్లా నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మందడపు సుబ్బారావు, పుల్లారావు యాదవ్, రంగా కిరణ్, నున్న రవికుమార్, నంబూరి రామలింగేశ్వరరావు, ఏలూరి నాగేశ్వరరావు, సుదర్శన్ మిశ్రా, పెరుమాళ్ళపల్లి విజయరాజు, వీరవల్లి రాజేష్, కోటేశ్వరరావు, వేల్పుల సుధాకర్, రాష్ట్ర, జిల్లా నాయకులు,మండల అధ్యక్షులుతదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ హాస్పిటల్స్ సౌజన్యతో హెల్మెట్లను పంపిణి చేసిన పోలీస్ కమీషనర్






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య స్థానిక ప్రైవేట్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో అందించిన 100 హెల్మెట్లను హాస్పిటల్ సిబ్బందికి, పోలీసు సిబ్బందికి, వాహనదారులకు అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి తమ వాహనాలను నడపాలని పేర్కొన్నాడు, అదేవిధంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదానికి గురి అయినప్పుడు ముఖ్యంగా హెల్మెట్ లేనందున తలకు బలమైన గాయాలై చనిపోతున్నారని, అందువలన ద్విచక్ర వాహన దారులు అనుకొని ప్రమాదానికి గురైనప్పుడు తమ ప్రాణాలను రక్షించుకోవడానికి అలాగే వారి కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని తప్పనిసరిగా హెల్మెట్ ధరించిన తర్వాతనే ద్విచక్ర వాహనదారులు తమ వాహనాలను నడపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ యాజమాన్యంపాటు ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, ఆర్ఐ వినోద్, ఎస్ఐ వంశీకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ లో మాక్ పోలింగ్




**అక్షర విజేత కేసముద్రం :** కేసముద్రం మండల పరిధిలో గల కల్వల మోడల్ స్కూల్,కళాశాలలో ఎలక్షన్ పై విద్యార్థులకు అవగాహన కోసం ప్రిన్సిపాల్ పరిమి నవీన్ పర్యవేక్షణ లో మంగళ వారం మాక్ పోలింగ్ నిర్వహించారు.ఎన్నికల నిర్వహణ,పోలింగ్, ఈవీఎంపై ఓటింగ్ విధానం, కౌంటింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలింగ్ కొనసాగించారు.దేశంలో,రాష్ట్రంలో, స్థానిక సంస్థల ఎలక్షన్స్ ఎలా జరుగుతాయో ప్రత్యక్షంగా చూపించారు. పిల్లల నుండి పోటీ చేయు అభ్యర్థులు నామినేషన్ వేయించారు.నియమావళి, ఓటర్ లిస్టు, బ్యాలెట్ పేపర్ ద్వారా మొత్తం ప్రక్రియను నిజమైన ఎన్నికల తరహాలో నిర్వహించారు. విద్యార్థులంతా ఓటు వేశారు. ఎలక్షన్ అధికారిగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు యాకయ్య, శ్వేత, విజయ కుమారి, పూర్ణచంద్ర లను ప్రిన్సిపాల్ పరిమి నవీన్ అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమయ్య,,నరసయ్య, దుర్గాప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ లలిత, ప్రవళిక, అరుణ బాయ్, కృష్ణ నాయక్, పార్థసారథి, వీరబాబు, దుర్గాప్రసాద్, చంద్రశేఖర్ , రేణుక,విద్యార్థులు తేజశ్రీ, శివాని యశ్వంత్ యాకాంబరం, నవీన్, వర్షిని,పాల్గొన్నారు.

# క్రైస్తవులందరు ఐక్యతగా సమస్య పరిష్కరించుకోవాలి

### తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ కొక్కడన్.





**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి జిల్లా క్రైస్తవులందరూ ఐక్యతగా ఉండి సమాజంలో తమ అభివృద్ధిని సాధించుకోవాలని తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ కొక్కడన్ సూచించారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ వనపర్తి జిల్లాను సందర్శించారు. జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో జిల్లాలోని పాస్టర్లు, క్రిస్టియన్ మత పెద్దలతో నిర్వహించిన సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి పాల్గొన్నారు. జిల్లాలో క్రిస్టియన్ మతస్తులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదుర్కొంటున్న సమస్యలు, వాటిని పరిష్కరించుకునే అంశాల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ దీపక్ జాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సెక్యులర్ ప్రభుత్వం నడుస్తుందని, అన్ని కులాలను సమానంగా ఆదరిస్తూ, అన్నీ కులాలు, మతాల అభివృద్ధికి కృషి చేస్తున్నందున జిల్లాలోని క్రైస్తవ సోదరులు అందరూ సమిష్టిగా ఐక్యమత్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందిస్తున్న అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్రైస్తవులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రైస్తవులకు వెంకటాపూర్ గ్రామంలో చర్చి నిర్మాణానికి అనుమతి ఇవ్వడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అక్కడ ప్రార్థనా స్థలం నిర్మించుకోవడానికి అనుమతులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. జిల్లాలోని మండలాలు, గ్రామాల్లో క్రైస్తవుల సమాధులకు స్థలం కేటాయించాలని కలెక్టర్ ను కోరారు. అదేవిధంగా ప్రభుత్వ పరంగా క్రైస్తవులకు అందాల్సిన అన్ని అభివృద్ధి, సంక్షేమ ఫలాలు పారదర్శకంగా అందే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ క్రైస్తవులకు బి.సి.(సి) కుల ధృవీకరణ పత్రం జారీ విషయంలో సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. క్రైస్తవులకు వనపర్తి పట్టణంలో ఇప్పటికే సమాధుల కొరకు 2 ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందని దానికి ప్రహరీ నిర్మించుకునేందుకు రూ.30 లక్షల నిధులు సైతం మంజూరు చేసినట్లు తెలిపారు. అట్టి స్థలంలో గుట్టలు, రాళ్ళు ఉన్నాయని అంటున్నందున దానిని కొంతవరకు చదును చేయించి మౌలిక వసతులు కల్పించేందుకు ఇప్పటికే కేటాయించిన రూ. 30 లక్షల నిధులకు అదనంగా మరిన్ని నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇప్పటికే అమడబాకుల తండాలో క్రైస్తవ ప్రార్థనా మందిరానికి అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. వెంకటాపూర్ గ్రామంలో చర్చి నిర్మాణానికి ఉన్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జిల్లాలోని క్రైస్తవ ప్రార్థనా స్థలాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్రిస్టియన్ మైనార్టీ మహిళలకు ఇప్పటికే జిల్లాలో ఉచిత్నంగా కుట్టు మిషన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ద్వారా మైనార్టీలకు అమలు చేసే అన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలను జిల్లాలో పారదర్శకంగా అర్హులైన వారికి అందేవిధంగా చూస్తామని కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాస్టర్లు తమ సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. భారత దేశంలో క్రైస్తవులు అణచివేతకు గురి అవుతున్నారని, ఇటు ఎస్సీ సర్టిఫికెట్ దొరకక అటు బి.సి. (సి) సర్టిఫికెట్ దొరకక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. గ్రామాల్లో, పట్టణాల్లో క్రైస్తవ ప్రార్థనా మందిరాలు నిర్మించుకోవడానికి ఇతర మతస్తులు అడ్డుపడుతున్నారని అదే విధంగా ప్రభుత్వ పరంగాను చర్చిల నిర్మాణానికి అనుమతులు ఇవ్వడం లేదన్నారు. తమ స్వంత ఇళ్లలోనే చర్చిగా చేసుకొని సువార్తలు చెప్పుకుందామనుకుంటే కూడా అభ్యంతరాలు తెలుపుతున్నారని చైర్మన్ దృష్టికి తెచ్చారు. సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా చాలా వివక్షకు గురవుతున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, ప్రతి మండలంలో చర్చి నిర్మాణానికి ప్రభుత్వ స్థలాలకు కేటాయించాలని, ప్రతి గ్రామంలో సమాధుల కొరకు స్థలం కేటాయించాలని వాటికి ప్రహరీలు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ప్రతి మండల కేంద్రంలో, పట్టణ కేంద్రములో క్రిస్టియన్ సామాజిక భవనం మంజూరు చేయాలని కోరారు. మైనారిటీ ముస్లింలకు హజ్ యాత్రకు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం చేస్తున్నట్లే క్రైస్తవులకు జెరూసలేం యాత్రకు వెళ్ళేందుకు ఆర్థిక సహాయం ప్రభుత్వం ద్వారా అందజేయాలని కోరారు. క్రైస్తవులు తమ ఇళ్ళలో ప్రార్థన చేసుకునే హక్కును కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి అఫ్జలుద్దీన్, జిల్లాలోని పాస్టర్లు, క్రిస్టియన్ మత పెద్దలు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

# సింగూర్‌కు పోటెత్తిన వరద మూడు గేట్లు ఓపెన్

### దిగువ ప్రాంత ప్రజలకు హెచ్చరిక



**అక్షర విజేత మెదక్ :** మెదక్ జిల్లా పరిధిలోని సింగూర్ ప్రాజెక్ట్‌లోకి ఎగువ ప్రాంతాల నుండి భారీగా వరద ప్రవాహాలు చేరుతున్నాయి. ఎగువ ప్రాంతాల్లో కురిసిన విస్తారమైన వర్షపాతం కారణంగా ప్రాజెక్ట్‌లో నీటిమట్టం వేగంగా పెరుగుతోంది. దీంతో అధికారులు జాగ్రత్త చర్యలుగా మూడు గేట్లను ఎత్తి వరద నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం సింగూర్ ప్రాజెక్ట్‌లో 17,277 క్యూసెక్కుల వరద నీరు ఇన్‌ఫ్లో వస్తుండగా, 16,512 క్యూసెక్కుల నీటిని గేట్ల ద్వారా డౌన్‌స్ట్రీమ్‌కు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్ట్ మొత్తం సామర్థ్యం 29.917 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 17.560 టీఎంసీల నీరు నిల్వగా ఉంది. వరద నీరు నిరంతరంగా పెరుగుతున్న దృష్ట్యా అధికారులు నీటి విడుదలను కొనసాగిస్తున్నారు. ప్రాజెక్ట్ నుండి నీటి విడుదల కారణంగా మంజీరా నది పరివాహక ప్రాంతాల్లో నీటి మట్టం పెరిగే అవకాశం ఉంది. దీంతో మెదక్, జిల్లాల్లో నది పరివాహక గ్రామాల ప్రజలు తప్పనిసరిగా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. నది పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలు రాత్రిపూట జాగ్రత్తలు పాటించి సురక్షిత ప్రదేశాలకు తరలించుకోవాలి. పశువుల కాపరులు తమ పశువులను ఎత్తైన ప్రదేశాలకు తరలించాలి. రైతులు పొలాల్లోకి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలి. వాహనదారులు నదిని దాటే ప్రయత్నం చేయరాదు. ఎట్టి పరిస్థితుల్లోనూ వరద నీటిలోకి ప్రవేశించకూడదు ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కొనసాగుతున్నందున రాబోయే గంటల్లో సింగూర్ ప్రాజెక్ట్‌లోకి మరిన్ని వరద నీరు వచ్చే అవకాశం ఉంది. పరిస్థితి మరింత క్లిష్టంగా మారవచ్చని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ అధికారులు, పోలీస్ విభాగాలు అప్రమత్తంగా ఉండి పర్యవేక్షణ చేస్తున్నారు. అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అధికారులు మరోసారి పునరుద్ఘాటిస్తూ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయకూడదు. ప్రభుత్వ సూచనలు తప్పనిసరిగా పాటించాలి. భద్రతను ముఖ్యంగా భావించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. సింగూర్ ప్రాజెక్ట్ గేట్లను మరింత ఎత్తే అవకాశం ఉన్నందున రాబోయే గంటల్లో పరిస్థితి అత్యంత కీలకంగా మారవచ్చని అధికారులు హెచ్చరించారు.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల ముగింపు సభను జయప్రదం చేయండి

### పార్టీ శ్రేణులకు సిపిఎం పార్టీ పిలుపు.






**అక్షర విజేత వైరా:-** ఖమ్మం నగరంలో రేపు సాయంత్రం ఐదు గంటలకు జరిగే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల ముగింపు సభ భక్త రామదాసు కళాక్షేత్రంలో జరుగుతుందని ఈ సభకు పార్టీ సభ్యులు రానుభూతిపరులు, ప్రజలు ప్రజాతంత్ర వాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఖానాపురం గ్రామానికి చెందిన కుక్క వెంకటేశ్వర్లు ,యాగంటి నారాయణ ,యాగంటి జోగయ్య ఆనాటి సాయిధరైతంగా పోరాట ఉద్యమంలో అమరులైనారు. ఆ అమరవీరుల స్థూపం వద్ద పార్టీ సీనియర్ నాయకులు గాలి నరసింహారావు పార్టీ జెండా ఎగుర వేశారు. అనంతరం స్థూపం వద్ద హాజరైన నాయకులు, కార్యకర్తలు పుష్పాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా బాణాల శ్రీనివాసరావు, తోట నాగేశ్వరరావు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు పోరాటాలు చేసి ప్రాణాలు అర్పించిన చరిత్ర ఆనాటి సాయుధ రహితంగా పోరాట ఉద్యమం కుందని అన్నారు. కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో దు న్నేవాడికే భూమి కావాలని పోరాటాలు జరిగాయని పోరాటాల ఫలితంగానే నాలుగు లక్షల ఎకరాలని పేదలకు పంచడం జరిగిందని అన్నారు. అలాంటి త్యాగాల చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉందని అన్నారు. మరే పార్టీకి పోరాటాల చరిత్ర త్యాగాల చరిత్ర లేదని అన్నారు. ఇలాంటి ఘనమైన చరిత్రను చరిత్రను కలిగిన సాయుధ రైతాంగ పోరాట ఉద్యమాన్ని నేటి బిజెపి నాయకులు నిజాం రాజులకు హిందువులకు మధ్య జరిగిన ఉద్యమం అని వక్ర భాష్యం చెప్పడం హాస్యస్పదంగా ఉందని అన్నారు. అలాంటి ఘనమైన చరిత్ర కలిగిన సాయిధరైతంగా పోరాట ఉద్యమం గురించి ప్రజలకు వివరించే బాధ్యత పార్టీ శ్రేణులు లౌకికవాదులు తీసుకోవాలన్నారు. తెలంగాణ సాయుధ రైతంగ పోరాటం వారోత్సవాలు ముగింపు సభలో సిపిఎం పార్టీ ఆల్ ఇండియా కార్యదర్శి ఎం ఏ బేబీ పాల్గొంటున్నారు కావున పార్టీ శ్రేణులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు సేలం విష్ణువర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు తోట రాజ్యాలు, భాగం శ్రీకాంత్, లాలు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కష్టాలకు బాధ్యత కేంద్రానిదే: సిపిఐ

### వనపర్తి నియోజకవర్గం కార్యదర్శి రమేష్, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరామ్

### గోపాల్పేట్ ఎమ్మార్వో ఆఫీస్ వద్ద నిరాసన ధర్నా



**అక్షర విజేత :** ఉమ్మడి గోపాల్పేట్: రాష్ట్రంలో రైతుల యూరియా కష్టాలకు కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యతని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరామ్ విమర్శించారు. యూరియా సరఫరా లో పాలకుల వైఫల్యాన్ని నిరసిస్తూ గోపాల్పేట ఎమ్మార్వో ఆఫీస్ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. తాసిల్దార్ పాండుకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం మాట్లాడారు. రాష్ట్రానికి కేటాయించిన యూరియాను కేంద్రం సకాలంలో సరఫరా చేసి ఉంటే కష్టాలు వచ్చేవి కావన్నారు. పనులు వదులుకొని బస్తా యూరియా కోసం తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు పడిగా పలికాస్తున్నారని, దొరకక నిరాశతో వెళ్ళిపోతున్నారన్నారు. వరిపైర్లు పొట్ట కొరకు దశకు వస్తున్నాయని యూరియా వేయకుంటే దిగుబడి తగ్గుతుందని, అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి నష్టపోయే పరిస్థితి వచ్చిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. పానగల్ పి ఎస్ సి ఎస్ లో ఆరవ తేదీన పేర్లు నమోదు చేసుకున్న వారికి 15వ తేదీన యూరియా ఇచ్చారన్నారు. గోపాల్పేటలో నాలుగైదు రోజుల నుంచి తిరుగుతున్న యూరియా దొరకటం లేదని రైతుల చెపుతున్నారన్నారు. గోపాల్పేట, గణపురం, ఆత్మకూరు, పానగల్ తదితర మండలాల్లో ఆందోళనలు జరిగాయి అన్నారు. యూరియాను పిఎసిఎస్ ల వద్దనే కాకుండా రైతు వేదికల వద్ద గ్రామాల్లోప్రవేట్ డీలర్ల ద్వారా అధికారుల పర్యవేక్షణలో పంపిణీ చేయించాలన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, జె.చంద్రయ్య,శ్రీరామ్, కృష్ణవేణి, జయమ్మ, గోపాల్పేట మండల కార్యదర్శి మంకలి శాంతయ్య, మండల సహాయ కార్యదర్శి కురుమూర్తి, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

# కన్నెపల్లి లో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు





**అక్షర విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాధవరపు నర్సింగరావు పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ కన్నెపల్లి మండల అధ్యక్షుడు పప్పుల రామాంజనేయ ఆధ్వర్యంలో బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ జన్మదినం సందర్భంగా కన్నెపల్లి మండల కేంద్రంలో టపాసులు కాల్చి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది. కన్నెపల్లి మండల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్వీట్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీహరి రావు ,యూత్ కాంగ్రెస్ బెల్లంపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఏల్పుల రోహిత్ ,మాజీ కో ఆప్షన్ మెంబర్ అంకూస్ ,నాయకులు బట్టు శ్రీనివాస్ ,తనుగుల శంకర్, పెంట్టయ్య, దేవయ్య, మాజీ ఉపసర్పంచ్లు గడ్డల వెంకటేష్ ,మొర్ల సుధాకర్, అట్ల సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తీష్ ,డిష్ రాజు, పెద్దన్న, పూదరి వెంకన్న, బోరిగాం జలపతి, నామ్దేవ్, మహేష్, అభిలాష్,భాస్కర్, వెంకటి, ప్రశాంత్, రాజేష్, వికాస్, తదితరులు పాల్గొన్నారు

# నాయి బ్రాహ్మణుల ఆపద బాంధవ్యుడు యలమందల జగదీష్

### మాదారపు నరసమ్మ కుటుంబానికి నిత్యవసర సరుకులు, ఆర్థిక సాయం అందజేత





**అక్షర విజేత ఖమ్మం :** ఆపద సమయంలో ఆదుకున్న వారే నిజమైన ఆత్మీయులు అన్నారు మహానుభావులు. ఖమ్మం జిల్లా, తల్లాడ గ్రామానికి చెందిన మాదారపు సైదులు ప్రమాదంలో మరణించడం, ఆయనకు భార్య నలుగురు కుమార్తెలు ఉండడంతో విషయం తెలుసుకున్న నాయి బ్రాహ్మణుల సంక్షేమ సంఘం ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు తన వంతు సహాయంగా మంగళవారం 3 వేల రూపాయల నిత్యవసర సరుకులు, 2 వేల రూపాయల ఆర్థికసాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా యలమందల జగదీష్ మాట్లాడుతూ.. ప్రతి మనిషి సహాయం చేసే గుణం కలిగి ఉండాలని, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం దైవ లక్షణం అన్నారు. ఆపదలో ఉన్న ఆ కుటుంబానికి తన వంతుగా సహాయం అందించడం జరిగిందన్నారు. ఇలానే మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరు స్పందిస్తే ఆ కుటుంబానికి కొంతైనా ఆర్థిక భారం తీరి, భర్త లేని లోటు కూడా ఉండదనే విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణుల జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వేడుకల ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్, సిపి





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకల నిర్వహణలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో బుధవారం నిర్వహించనున్న కార్యక్రమ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణ రెడ్డితో కలిసి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్యక్రమ ఏర్పాట్లను సంబంధిత అధికారులతో కలిసి పర్యవేక్షించారు.

# పాపన్నపేట మండల యుటిఎఫ్ అధ్యక్షులుగా భూషణం



**అక్షరవిజేత,పాపన్నపేట :** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పాపన్నపేట మండల అధ్యక్షులుగా భూషణం ఎన్నికయ్యారు. ఈ మేరకు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా భూషణం, ప్రధాన కార్యదర్శిగా రఫీక్ ,కోశాధికారిగా కెవిఆర్ నాయుడు,ఉపాధ్యక్షులుగా బాబు, వనిత సులక్ష్మి, జిల్లా కార్యదర్శులుగా అనిల్ కుమార్, శ్రావణ్ కుమార్ , మండల కార్యదర్శులుగా మోహన్ రావు, వెంకటేష్, ఎల్లయ్య, నవీన్ కుమార్, లక్ష్మణ్ కుమార్ లను ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భీమ్లా వ్యవహరించగా, ఎన్నికల అధికారిగా జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి వ్యవహరించారు.

# పోలీసుల అత్యుత్సాహంతో ఆందోళన

### ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరామ్.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి పట్టణ పోలీసుల అత్యుత్సాహం వల్ల కార్మికులు ఆందోళన చెందారని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరామ్ అన్నారు. ఏఐటీయూసీ అనుబంధ తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ హైదరాబాదులో ఎలాంటి ఆందోళనకు పిలుపు లేనప్పటికీ అత్యుత్సాహంతో వనపర్తి జిల్లా జనరల్ ఆస్పత్రి లో విధుల్లో ఉన్న ఏఐటియుసి మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, నాయకులు నరసింహ రాజేష్ కుమార్ బాలకృష్ణ శ్రీకాంత్, కార్మికులను అదుపులోకి తీసుకొని పట్టణ పోలీస్ స్టేషన్కుతరలించాలన్నారు. కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఎంతో ఆందోళనకు గురయ్యారన్నారు. అత్యుత్సాహం ప్రదర్శించిన పోలీసులపై చర్య తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆందోళన పిలుపు ఉన్నప్పుడు కనీసం ఉన్నత స్థాయి నాయకులతో సమాచారం కన్ఫామ్ చేసుకోవాలని సూచించారు.

# మోడల్ స్కూల్ లో మాక్ పోలింగ్




**అక్షర విజేత కేసముద్రం :** కేసముద్రం మండల పరిధిలో గల కల్వల మోడల్ స్కూల్,కళాశాలలో ఎలక్షన్ పై విద్యార్థులకు అవగాహన కోసం ప్రిన్సిపాల్ పరిమి నవీన్ పర్యవేక్షణ లో మంగళ వారం మాక్ పోలింగ్ నిర్వహించారు.ఎన్నికల నిర్వహణ,పోలింగ్, ఈవీఎంపై ఓటింగ్ విధానం, కౌంటింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలింగ్ కొనసాగించారు.దేశంలో,రాష్ట్రంలో, స్థానిక సంస్థల ఎలక్షన్స్ ఎలా జరుగుతాయో ప్రత్యక్షంగా చూపించారు. పిల్లల నుండి పోటీ చేయు అభ్యర్థులు నామినేషన్ వేయించారు.నియమావళి, ఓటర్ లిస్టు, బ్యాలెట్ పేపర్ ద్వారా మొత్తం ప్రక్రియను నిజమైన ఎన్నికల తరహాలో నిర్వహించారు. విద్యార్థులంతా ఓటు వేశారు. ఎలక్షన్ అధికారిగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు యాకయ్య, శ్వేత, విజయ కుమారి, పూర్ణచంద్ర లను ప్రిన్సిపాల్ పరిమి నవీన్ అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమయ్య,,నరసయ్య, దుర్గాప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ లలిత, ప్రవళిక, అరుణ బాయ్, కృష్ణ నాయక్, పార్థసారథి, వీరబాబు, దుర్గాప్రసాద్, చంద్రశేఖర్ , రేణుక,విద్యార్థులు తేజశ్రీ, శివాని యశ్వంత్ యాకాంబరం, నవీన్, వర్షిని,పాల్గొన్నారు.

# బొల్లారం సర్దార్ బజార్ బస్తీలో 13.50 లక్షలతో డ్రైనేజ్ పనుల ప్రారంభం



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలోని 8వ వార్డు బొల్లారం సర్దార్ బజార్ పెద్దమ్మ టెంపుల్ బస్తీలో భూగర్భ డ్రైనేజ్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. కంటోన్మెంట్ బోర్డ్ నిధుల నుండి రూ.13.50 లక్షల రూపాయలతో ఈ పనులను కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బానుక నర్మద మాట్లాడుతూ, వార్డు పరిధిలోని మరికొన్ని బస్తీల్లో కూడా ఇలాంటి సమస్యలు ఉన్నాయని గుర్తించాం, వాటిని కూడా త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తాం, అవసరమైన నిధుల కోసం బోర్డ్ సీఈఓ గారి దృష్టికి తీసుకెళ్తాం, అలాగే స్థానిక పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సహకారంతో కంటోన్మెంట్‌లోని అన్ని బస్తీల సమస్యలను వేగంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి వార్డు అధ్యక్షులు పింజర ప్రవీణ్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు ధనుంజయ్ చారి, జే.వి. నర్సింగ్ రావు, కిరణ్, శ్రీకాంత్, అలాగే బస్తీ వాసులు వినోద్, ప్రమోద్, హేమంత్ శెట్టి, కిషోర్, సంజయ్ స్వామి, రమేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు పోషన్ బి పడాయ్ బి శిక్షణ కార్యక్రమం



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలో పోషన్ బి పడాయ్ బి కార్యక్రమం మంగళవారం రెండో రోజు కొనసాగింది. ఇందులో భాగంగా ఫ్రీ స్కూల్ ఎడ్యుకేషన్ గురించి రెండవ రోజు శిక్షణ ఇవ్వడం జరిగింది. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ ప్రోగ్రాం భాగంగా మూడు నుంచి ఐదు సంవత్సరాల పిల్లలకు ఫ్రీ స్కూల్ ఎడ్యుకేషన్ పైన శిక్షణ ఇవ్వడం. 0 నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు గ్రోత్ మానిటరింగ్ గురించి నేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ కళావతి, మద్నూర్, సూపర్వైజర్ కవిత, బిచ్కుంద సూపర్వైజర్ వినోద, దేవకర్ణ, నసీమా, బీసీ బాలకృష్ణ, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు పాల్గొన్నారు. ఇందులో భాగంగా బిచ్కుంద మండలానికి సంబంధించిన 29 మంది ఉత్త ఉపాధ్యాయులను సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంగాధర్, సీనియర్ నాయకులు మల్లికార్జున్ అప్ప, గోపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పిసిసి డెలికేట్ విట్టల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ సాయిని అశోక్, యూత్ ఉపాధ్యక్షులు యోగేష్ సేట్, నాగ్నాథ్ పటేల్, నౌషా నాయక్, బొగడ మీది సాయిలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


# శ్రీవాణి స్కూల్ ఆయాలకు చీరల పంపిణీ చేసిన అలియన్స్ క్లబ్ అధ్యక్షుడు ఆనంద్ కుమార్




**అక్షర విజేత ఇల్లంతకుంట :** మండల కేంద్రంలో శ్రీవాణి స్కూల్ ఆయాలకు దసరా కానుక గా ప్రముఖ జ్యోతిషులు అలియన్స్ క్లబ్ ఆఫ్ ఇల్లంతకుంట అధ్యక్షుడు అల్లాడి ఆనంద్ కుమార్ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా కానుకగా స్కూల్ ఆయాలకు చీరలు అందజేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో అల్లాడి సంగీత, ఆరాధ్య, స్కూల్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ ,ప్రముఖ ఫార్మా డిస్ట్రిబ్యూటర్ కొంజర్ల మహేష్, తదితరులు పాల్గొన్నారు

# బాధ్యతాయుతంగా పని చేస్తేనే మంచి ఫలితాలు

## కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాళ్లతో సమావేశం





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఉత్తమ ఫలితాలు సాధించడానికి ప్రణాళిక బద్ధంగా పనిచేయడానికి కార్యోన్ముఖులు కావాలని జిల్లా కలెక్టర్ వినయకృష్ణారెడ్డి సూచించారు. జిల్లా కలెక్టర్ వినయకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ ల సమీక్షా సమావేశం జరిగింది. ప్రభుత్వ కళాశాలల్లో ప్రిన్సిపాళ్లు బాధ్యతాయుతంగా పనిచేస్తూ మంచి ఫలితాలను సాధించేందుకు ఇప్పటి నుండే ఆచరణాత్మక ప్రణాళికబద్ధంగా విద్యా బోధనపై దృష్టి సారించాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపుడి రవికుమార్ అన్నారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ వినయ్ కృష్ణరెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు, సాంఘిక సంక్షేమ, గురుకుల, మోడల్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ ల సమావేశం జరిగింది. జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమల పూడి రవికుమార్ మాట్లాడుతూ ఇంటర్ విద్య కమిషనర్ ఆదేశాల మేరకు మొదటి సంవత్సరం అడ్మిషన్లు, యుడైస్, ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం, గత సంవత్సరం ఫలితాలపై సమీక్ష నిర్వహించారు. అలాగే 2025-26 విద్యా సంవత్సరంకు గాను మంచి ఫలితాలు సాధించడానికి ప్రణాళిక బద్ధంగా పనిచేయడానికి కార్యోన్ముఖులు కావాలని అన్నారు. సమాజంలోని పేద, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ విద్యావ్యవస్థను నమ్మి ప్రభుత్వ కళాశాలల్లో చేర్పించారని, వారి ఆశలను వమ్ము చేయకుండా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు విద్యాబోధన జరగాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి అన్నారు. ప్రతి కళాశాలలో వారం వారీగా స్లిప్ టెస్ట్ లు నిర్వహించి విద్యార్థుల ప్రతిభను గుర్తించి అందుకు అనుగుణంగా విద్య బోధన జరగాలన్నారు. ఆ తర్వాత నెలవారి పరీక్షలు, త్రైమాసిక పరీక్షలు, అర్ధ వార్షిక పరీక్షలు, ఫ్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించి విద్యార్థుల ప్రతిభను వెలికి తీయాలన్నారు. విద్యార్థుల భవిష్యత్ తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఇంకా విద్యార్థుల ఫేసియల్ రికగ్నిషన్ సిస్టం పూర్తికాని కళాశాలలో ప్రతి ప్రిన్సిపల్ ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలని అన్నారు. అలాగే విద్యార్థుల యుడైస్, అపార్, పెన్ నంబర్లను పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏవేని సమస్యలు తలెత్తినట్లయితే వెంటనే జిల్లా ఇంటర్ విద్యా అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని, ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి కృషి చేయడానికి తమ సిద్ధంగా ఉంటామని జిల్లా ఇంటర్ విద్యాధికారి స్పష్టం చేశారు.

# దశాబ్దాల కల సాకారం

## అర్నకొండ - మల్యాల

## డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ. 50 కోట్లు మంజూరు చేపించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్




**అక్షర విజేత, చొప్పదండి :** చొప్పదండి నియోజకవర్గ ప్రజల దశాబ్దాల కల ఎట్టకేలకు నెరవేరింది. అర్నకొండ నుండి మల్యాల క్రాస్ రోడ్డు వరకు 30 కిలోమీటర్ల మేర ఉన్న సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చి కొత్తగా నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం రూ. 50 కోట్లు మంజూరు చేసింది. కేంద్ర రహదారుల మౌలిక వసతుల నిధుల నుండి మంజూరి లభించడంతో చొప్పదండి రూరల్ మండల బీజేపీ శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు స్థానికులు టపాసులు కాల్చి, మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు. గతంలో ఈ రోడ్డు అధ్వాన్నంగా ఉండటం వల్ల ప్రజలు పడుతున్న కష్టాలు తీరనున్నాయని హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణం వల్ల సమీప గ్రామాల ప్రజల రవాణా సమస్యలు తీరుతాయని, గోపాలరావుపేట ఒక వాణిజ్య కేంద్రంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని తెలిపారు. జూలపల్లి, ధర్మారం, చొప్పదండి మండలాల ప్రజలు రామడుగు, పెగడపల్లి, మల్యాల, జగిత్యాల వంటి పట్టణాలకు, అలాగే కొండగట్టు, వేములవాడ వంటి పుణ్యక్షేత్రాలకు సులభంగా ప్రయాణించవచ్చని పేర్కొన్నారు. రైతులు తమ పంట ఉత్పత్తులను తరలించడానికి, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు ప్రయాణించడానికి ఈ రోడ్డు ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. తెలంగాణ రాష్ట్రానికి మొత్తం 868 కోట్ల నిధులు మంజూరు కాగా కేవలం కరీంనగర్ పార్లమెంటు పరిధిలోనే 150 కోట్లు వచ్చాయని ఇందులో మూడో వంతు 50 కోట్ల రూపాయలు చొప్పదండి నియోజకవర్గానికి రావడం అనందకరమని, ఈ రోడ్డు మంజూరు కోసం ప్రత్యేక శ్రద్ధ వహించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, స్థానిక శాసనసభ్యులు మేడిపల్లి సత్యంకి ఈ సందర్భంగా బీజేపీ నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. అర్నకొండ నుండి రాగంపేట, గోపాలరావుపేట, బూరుగుపల్లి మీదుగా మల్యాల క్రాస్ రోడ్డు వరకు ఉన్న ఈ సింగిల్ రోడ్డు అధ్వాన్నంగా మారడంతో, డబుల్ రోడ్డుగా మార్చాలని అనేక సంవత్సరాలుగా ప్రభుత్వానికి విజ్ఞప్తులు అందుతున్నాయి. ఈ రోడ్డు కోసం గతంలో కూడా సింగిరెడ్డి కృష్ణారెడ్డి నాయకత్వంలో పోస్ట్ కార్డు ఉద్యమం నిర్వహించడంతోపాటు ఎన్నోసార్లు బీజేపీ నాయకులు ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పించారు. ఎట్టకేలకు డబుల్ రోడ్డు మంజూరు కావడంతో ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమంలో, తాజా మాజీ సర్పంచ్ గుంట రవి, స్థానిక సంస్థల జెడ్పిటిసి కన్వీనర్ సింగిరెడ్డి భూమిరెడ్డి, మాజీ అసెంబ్లీ కన్వీనర్ మొగిలి సారయ్య మాజీ మండల అధ్యక్షులు మావురం సుదర్శన్ రెడ్డి, బైరగోని కిట్టు గౌడ్, మాజీ ఉపసర్పంచ్ విలాసాగరం అంజయ్య, బద్దెనపల్లి రాజేందర్, దామెర మధుసూదన్ రెడ్డి, సింగసాని కనకయ్య, గసిగంటి రవి, గొల్లపల్లి మునీందర్, దీకొండ శంకర్, మేకల రాములు, మల్లేశం, వెంకటేష్, దూస చిరంజీవి, పరశురాం , అశోక్ , ఇరుకుల రాజు, బాబు తమ్ముడి రాజు తదితరులు పాల్గొన్నారు

# బీర్ల తయారీ నోటిఫికేషన్ తక్షణమే రద్దు చేయాలి




## విచ్చలవిడిగా మద్యం దుకాణాలు బెల్టు షాపులు.

## ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షులు. ఎత్తం మహేష్.

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** మైక్రో బ్రేవరీల(బీర్ల తయారీ యూనిట్) ఏర్పాటుకు ఎక్సైజ్ శాఖ విడుదల చేసిన నోటిఫికేషన్ ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలి. ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షులు. ఎత్తం మహేష్... వనపర్తి జిల్లా ఎక్సైజ్ ప్రొహిబిషన్ సూపర్డెంట్ కార్యాలయంలో వెంకటేశ్వర రెడ్డి కి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రధాన జిల్లాల్లో ఎక్సైజ్ శాఖ ద్వారా మైక్రో బ్రేవరీల ఏర్పాటు నిర్ణయాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము.ఎందుకనగా, మైక్రో బ్రేవరీల ఏర్పాటు వలన విద్యార్థులు, యువతపై సామాజిక ప్రభావం, మద్యం అధిక వినియోగం, హింస, అశాంతి,నియంత్రణ లేకపోవడం, ఆరోగ్యపరమైన సమస్యలు ఉత్పన్నమౌతాయని భావిస్తున్నాము. ఇప్పటికే రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యం దుకాణాలు, బెల్ట్ షాపులు ఉన్నాయని, మైక్రో బ్రేవరీలు కార్పొరేషన్ స్థాయిలో ఏర్పాటు అయితే ఇప్పటికే గల్లీకో వైన్ షాప్, వందలాది బెల్ట్ షాపులు ఉన్న పరిస్థితుల్లో ఈ బీర్ల తయారీ వల్ల చిన్న చిన్న కిరాణా షాపుల్లో సైతం బీర్ల అమ్మకాలు జరపడంతో పాటు దుకాణాదార్లు అత్యాశకు పోయి బీర్లను కల్తీ చేసే అవకాశాలు ఉన్నాయి. అంతేకాకుండా ఈ లీజుదార్లు సిండికేట్ గా మారి ఆయా ప్రాంతాల్లో వీళ్ల తయారు చేసినటువంటి బీర్లనే అమ్మే విధంగా అక్రమ రిటైల్ షాప్ లను నడిపే అవకాశాలు ఉన్నాయి. దీని మూలంగా తెలంగాణలో మద్యం ఏరులై పారుతుంది. ఎక్సైజ్ శాఖ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ రెవెన్యూ కోసం ప్రజల ప్రాణాలను ఫణంగా పెట్టే ఈ మైక్రో బ్రేవరీల నోటిఫికేషన్ ను రద్దు చేయాలని ఏఐవైఎఫ్ .జిల్లా సమితిగా డిమాండ్ చేస్తున్నాము. కావున, తక్షణమే మైక్రో బ్రేవరీల ఏర్పాటుకు ఎక్సైజ్ శాఖ విడుదల చేసిన నోటిఫికేషన్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు ఎత్తం.మహేష్. జిల్లా నాయకులు. చంద్రశేఖర్. రాజేష్.ఎత్తం విష్ణు. తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులపై నేరాలను అరికట్టడంలో ఉపాధ్యాయులది కీలక పాత్ర

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.





**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** ఉపాధ్యాయులు విద్యార్థులకు పోక్సో చట్టంపై నిరంతర అవగాహన కల్పించాలి.గుడ్ టచ్, బాడ్ టచ్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించాలి: ఎస్పీ గిరిధర్ రావుల పోక్సో చట్టంపై విస్తృత అవగాహన కల్పించి, సమాజంలో చిన్నారులపై నేరాలను అరికట్టడంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సూచన మేరకు, జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీస్ శాఖ తరఫున ఉపాధ్యాయులకు పోక్సో చట్టంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో చిన్నారులపై నేరాలను అరికట్టడంలో అందరి పాత్ర ఉంటుందని, ఉపాధ్యాయుల పాత్ర మరీ ముఖ్యమని అన్నారు. ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులు పిల్లలకి థర్డ్ పేరెంట్ గా వ్యవహారించాలని, వారిపై ఎల్లప్పుడూ ఒక దృష్టి పెట్టి తప్పుడు మార్గంలో వెళ్లకుండా చర్య తీసుకోవాలన్నారు.బాల్యవివాహాల విషయంలోనూ టీచర్ల బాధ్యత కీలకమని, అలాంటివి దృష్టికి వచ్చినప్పుడు 1098 నెంబర్ కి కాల్ చేయాలని, వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేశారు. బాల్యవివాహాల విషయంలో 18 ఏళ్లు నిండకుండా వివాహం చేయడం వల్ల కలిగే నష్టాలను వివరించాలన్నారు. అదేవిధంగా కట్నం అనేది కూడా నేరమని దీనిని కూడా అరికట్టాలని చెప్పారు. ఎస్పీ గిరిధర్ రావుల మాట్లాడుతూ అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు గుడ్ టచ్ బాడ్ టచ్ మీద అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాలలో ఉపాధ్యాయులతో పాటు, ఇంటిదగ్గర తల్లిదండ్రులు కూడా పిల్లలపై పర్యవేక్షణ ఉంచాలని తెలియజేశారు. సమాజంలో అందరూ కలిసికట్టుగా ఒక అంశాన్ని లేవనెత్తినప్పుడే నేరాలు జరగకుండా నివారించవచ్చని చెప్పారు. ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించి పోక్సో చట్టంపై అందరికీ అవగాహన కల్పించాలని, చక్కటి వనపర్తి నిర్మాణానికి కృషి చేయాలని తెలియజేశారు. జిల్లాలో అనేక విషయాల్లో కలెక్టర్ సహకారం పోలీస్ శాఖకు అందుతుందని, ఈ ఏడాది సైబర్ నేరాలను కూడా గణనీయంగా తగ్గించగలిగామని ఎస్పీ తెలిపారు. ఇప్పుడు పోక్సో కేసులను కూడా తగ్గించేందుకు కృషి చేస్తామని తెలిపారు. చిన్నారులపై జరిగే అఘాయిత్యాలపై ప్రతి ఒక్కరూ గలం విప్పాలని చెప్పారు. పోక్సో చట్టం గురించి క్విజ్ నిర్వహించి, అందులోని ప్రశ్నల గురించి అందరికీ ఎస్పీ సవివరంగా తెలియజేశారు. చట్టం గురించి ఉపాధ్యాయుల్లో ఉన్న అనుమానాలను ఎస్పీ నివృత్తి చేశారు.ఈ సందర్భంగా పోక్సో చట్టం పై అవగాహన కల్పించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్కిట్ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, డి సి పి ఓ రాంబాబు, చైల్డ్ చాప్టర్ ఎన్జీవో సంస్థ అధినేత జాకీర్ హుస్సేన్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీసు శాఖ సిబ్బంది, ఇతరులు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలకు జరిగింది ముమ్మాటికీ విద్రోహవే



**సిపిఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ :** 17న గ్రామ గ్రామాన విద్రోహ దినం జరపండి న్యూడెమోక్రసీ శ్రేణులకు పిలుపునిస్తున్న ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ చరిత్రను నిర్మించలేని ఆర్.ఎస్.ఎస్, బిజేపీ పార్టీలు చరిత్రను వక్రీకరించడం అవివేకం. నిజాం నావాబు, రజాకార్ల అరాచకాలకు, పల్లెల్లో దొరలు, భూస్వాములు, పటేల్, పట్వారి, జాగీర్దార్ లు సాగించిన క్రూరత్వాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుండి విముక్తి కోసం మహత్తర తెలంగాణ గెరిల్లా సాయుధ రైతాంగ పోరాటం విరోచితంగా జరిగింది. ఈ పోరాటంలో నాలుగు వేల మంది వీరులు అమరులయ్యారు. పది లక్షల ఎకరాల భూములను ప్రజలు స్వాధీనం చేసుకొని నిరుపేదలు పంచుకున్నారు. మూడు వేల గ్రామాలలో గ్రామ స్వరాజ్యాలను నిర్మించుకున్నారు. తెలంగాణ ప్రజలను నిజాం నవాబు, రాజాకార్లు సగ భాగం దోపిడీ చేస్తే,హిందువుల పేరుతో కొనసాగిన దొరలు, భూస్వాములు, పటేల్, పట్వారిల దోపిడీ, అరాచకాలు సగ బాగానికి పైగా చేశారు. కానీ బీజేపీ, ఆర్.ఆర్.ఎస్ ఈ పోరాటాన్ని హిందూ, ముస్లిం ల మధ్య జరిగిన పోరాటంగా చరిత్రకు మసి పూసి వక్రీకరిస్తూ యువత మేధళ్ళలో విష బీజాలు నాటుతున్నారు. తెలంగాణ సాయుధ పోరాటంతో ఏమాత్రం సంబంధం లేని మతోన్మాద శక్తులు చేసే విష ప్రచారాన్ని యువత, తెలంగాణ సమాజం తిప్పికొట్టాలని సిపిఐ (ఎంల్) న్యూ డెమోక్రసీ ఖమ్మం జిల్లా కమిటీ పిలుపునిస్తుంది. కమ్యూనిస్ట్ పార్టీ నాయకత్వంలో తెలంగాణ ప్రజలు సాగించిన సాయుధ తిరుగుబాటుతో నిజాం నవాబు, ఖాసీం రిజ్వి సైన్యంతో పాటు గ్రామాల్లోని దొరలు, భూస్వాములు, పటేల్లు పలాయానం చిత్తగించారు. ప్రజల పోరాటానికి తట్టుకోలేని నిజాం నవాబు భారత ప్రధాని నెహ్రూ, పటేల్ లను ఆశ్రయించి లోపాయికారి ఒప్పందం కుదుర్చుకొని లొంగిపోయాడు. 1948 సెప్టెంబర్ 17 న "పోలీస్ చర్య" ఆపరేషన్ ఫోలో పేరుతో తెలంగాణ పై దండెత్తి వేలాది మంది కమ్యూనిస్టులను, ప్రజలను ఊచకొతతో రక్తపుటేరులు పారించారు. ప్రజల ధన, మాన, ప్రాణాలను హరించారు. వేలాది మందిని అత్యంత కృరంగా హత్య చేసిన చీకటి రోజు విలీనమో? విమోచనమో? ఎట్లవుతుంది. అది తెలంగాణ ప్రజలకు ముమ్మాటికీ విద్రోహమే అవుతుంది. సెప్టెంబర్ 17 చర్యతో తిరిగి నిజాం నవాబును సత్కరించి, వేల కోట్ల నజారణతో ప్రభుత్వ బాధ్యతల్లో కూర్చోబెట్టారు. పట్టణాలకు పారిపోయిన దొరలు తిరిగి గ్రామాలకు వచ్చి ప్రజల భూములను బలవంతంగా లాక్కొని చాలామని మవుతున్నారు. అనేక అసమానతలు నేటికీ రాజ్యమేలుతున్నాయి. సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలకు జరిగింది ముమ్మాటికీ విద్రోహమే. ఈసందర్భంగా జిల్లా వ్యాప్తంగా విద్రోహ సభలను, నిరసనలు చేయాలనీ విప్లవ శ్రేణులకు, ప్రజాస్వామిక వాదులకు, మేదావులకు సిపిఐ ఎం-ఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కమిటీ పిలుపునిస్తుంది.

# మండల వ్యవసాయ శాఖ అధికారులహస్త నైపుణ్యం



**అక్షర విజేత నర్సింహులపేట :** రాష్ట్రంలోని రైతాంగానికి పైరుకు వేయడానికి యూరియా నిలువలు లేక అష్ట కష్టాలు పడి రోజంతా అన్నపానియాలు వదిలి క్యూలో నిలుచుంటే ఒక్క యూరియా బస్తా దొరుకుతే చాలు బ్రతుకు జీవుడా అంటూ తీసుకు వెళుతున్నారు, మరి కొంతమంది రైతులు యూరియా కొరకు వెళ్లి రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు వదులుతున్న సంఘటనలు సామాజిక మధ్యలలో నిత్య కృత్యమవుతున్నాయి, ఇలాంటి విపత్కర సమయంలో మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల వ్యవసాయ శాఖ అధికారుల తీరు మాత్రం రైతులకు ఆగ్రావేశాలను తెప్పిస్తుంది, పొద్దస్తమానం రైతులు క్యూ లైన్ లో నిలబడి ఇచ్చే ఒక యూరియా బస్తా కొరకు రాత్రి వరకు ఎదురు చూస్తుంటే, వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం భూమి లేనటువంటి కొంతమంది రాజకీయ నాయకులకు, వారి అనుచరులకు కావలసినన్ని యూరియా బస్తాలు ఇస్తూ, అధికారులకు అనుకూలంగా ఉన్నటువంటి రైతులు కానటువంటి వ్యక్తులకు కూడా కూపన్లిస్తూన్నారని రైతులు తమ గోడును .వెల్లబుచ్చుకుంటున్నారు, గత శనివారం రోజు నుండి క్లస్టర్ వారిగా పట్టాదారు పాసుబుక్ ఉన్న రైతులకే ఒక యూరియా బస్తా పంపిణీ చేస్తామని రైతుల పేర్ల లిస్టు పెట్టి రోజుకు కొంతమంది రైతులకు మాత్రమే కూపన్లు ఇస్తూ, ఆరోజు లిస్టులో పేరు ఉండి తీసుకోనటువంటి రైతుల యొక్క యూరియా బస్తాలను, లిస్టులో పేరు లేనటువంటి వేరే వ్యక్తులకు యూరియా బస్తాలని మళ్లిస్తూన్న సంఘటనలు రైతులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తున్నాయి. మొదటి లిస్టులో రైతు పేరున ఒక క్రమ సంఖ్య ఉండి కూపన్ తీసుకొనటువంటి రైతుల పేరును, మరుసటి రోజు ఇచ్చే లిస్టులో వేరొక క్రమ సంఖ్యకు మార్చి అదే రైతు పేరును మరల చూపిస్తున్నారు. మొదటిరోజు పంపిణీ చేయవలసిన యూరియా బస్తాల సంఖ్యను పూర్తిస్థాయిలో రైతులకే పంపిణీ చేసినట్లు చూపిస్తూ, మరల రెండో రోజు కూడా అదే రైతుల పేర్లను పంపిణీ చేయవలసిన యూరియా బస్తాల సంఖ్యలో చూపించటం వలన, మొదటిరోజు పంపిణీ చేయవలసిన యూరియా బస్తాలను అసలైన అర్హులైన రైతులు తీసుకోనటువంటి ఆ యూరియా బస్తాలు ఎవరికి ఇచ్చారు అనేది చిదంబర రహస్యం, రైతులకే ఇస్తున్నామని గొప్పలు చెప్పుకునే మండల వ్యవసాయ శాఖ అధికారులు అసలైన రైతులకు ఇవ్వకుండా రైతుల నెత్తిన శఠగోపం పెడుతున్నారు, ఇప్పటికైనా ఈ యూరియా గోల్ మాల్ పంపిణి పై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి పెట్టి అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకొని రైతులకే యూరియా సరఫరా అయ్యేవిధంగా చూడాలని మండల రైతులు ప్రాధేయ పడుతున్నారు

# అభివృద్ధికి ఆమడ దూరం కృష్ణ మండలం

### సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విపక్షాల ఆధ్వర్యంలో ధర్నా....



**అక్షర విజేత కృష్ణ :** కృష్ణ మండల కేంద్రంలోని ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో హిందూపూర్ కృష్ణ మెయిన్ రోడ్ నాభిశీల దగ్గర నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి నాయకులు అమర్ కుమార్ దీక్షిత్ మాట్లాడుతూ కృష్ణ మండలం ఒక పుణ్య క్షేత్రం రైల్వే జంక్షన్ కలదు ఇక్కడే రాజీవ్ గాంధీ,ఇందిరాగాంధీ, ఎన్టీ రామారావు మరియు చిట్టెం నర్సిరెడ్డి లాంటి మహానుభావుల అస్తికలు నదిలో కలపడం జరిగినది, ఇంత పవిత్ర క్షేత్రం ఇక్కడే కృష్ణ మరియు భీమ పుష్కరాలు కూడ జరుగుతాయి. ప్రతిరోజు మహారాష్ట్ర,కర్ణాటక,ఆంధ్ర నుండి యాత్రికులు వస్తుంటారు పోతుంటారు. 40సంవత్సరాల క్రితం ఒక ఎకరా భూమి ని కేవలం 8500/-రూపాయల చొప్పున శేషాద్రి పవర్ ఫ్యాక్టరీ కృష్ణలో వెస్తామని రైతులను మోసగించి శేషాద్రి పవర్ వాళ్ళు మరియు అగర్వాల్ గ్రూప్స్ హైదరాబాద్ వాళ్ళు అందాజు 400 ఎకరాలు భూమి కొన్నారు. ఇంతవరకు కృష్ణలో ఏ కంపెనీ వేయలేదు, అట్టి భూమిని ఇప్పుడు కొన్ని లక్షల్లో ఎక్కువ దరకు అమ్ముతున్నారని వినికిడి, రైతుల నుండి కంపెనీ వాళ్లు కొన్న ధరకు రెండింతల డబ్బు రైతుల నుండి తిరిగి కంపెనీ వాళ్ళకి ఇప్పించి అట్టి భూమిని రైతులకు తిరిగి ఇవ్వాలి లేదా కృష్ణలో కంపెనీ వేయాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు.అంతేకాకుండా బి ఆర్ ఎస్ నాయకుడు శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ కృష్ణ మెయిన్ రోడ్డు,మరాఠీ గల్లీ రోడ్డు, నది రోడ్డు, మరియు డ్రైనేజీలు పూర్తిగా పాడైనది కొంత వర్షం వస్తే చాలు రోడ్డు మీద వర్షం నీరు పారుతాయి. ముక్కు మీద బట్ట పెట్టుకుని రోడ్డుమీద నడవాలి,అడిగే నా తుడే లేదు అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఈ సమస్యలు ప్రభుత్వ అధికారులకు పట్టదా! ఇప్పటికైనా ప్రభుత్వం ప్రభుత్వ అధికారుల స్పందించాలని అన్నారు అలాగే ఒక కోటి రూపాయి విలువైన భూమిని ప్రభుత్వానికి గ్రామస్తులు ఉచితంగా దానం ఇచ్చి అక్కడే తహసిల్ ఆఫీస్, ఎంపీడీవో ఆఫీస్ కట్టమని గ్రామస్తులు ఇచ్చారు. ఇంతవరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉలుకు లేదు పలుకు లేదు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోని కేజీబీవీ పాఠశాల, కాలేజీ, రైతు వేదికలు సీసీ రోడ్లు, గ్రామపంచాయతీలు మరియు ప్రభుత్వ ఆసుపత్రి బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే మంజూరయ్యాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలైనా కృష్ణ మండల కేంద్రానికి ఏ ఒక్క భవనాన్ని కానీ అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదని అన్నారు.అధ్యక్షుడు నల్లె నర్సప్ప మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో అణచి వెతకు గురైన కృష్ణ మండల%శీ% తెలంగాణ సాధించిన తర్వాత కూడా కృష్ణ మండలం ఏర్పడి 9సంవత్సరాలు కావస్తున్న సమస్యలు ఎక్కడి కక్కడే ఉన్నాయని కర్ణాటక సరిహద్దు సంస్కృతి సంప్రదాయలకు ఇక్కడి ప్రజలు నిలువెత్తు నిదర్శనం అని తెలంగాణ కే తలమానికంగా ఉన్న కృష్ణ మండలాన్ని ప్రభుత్వ%శీ% నిర్లక్ష్య%శీ% చేస్తుంది అని అన్నారు. మండల కేంద్రంలో అస్తవ్యస్తమైన ప్రధాన రహదారి తో పాటు కుసుమర్తి,సుకుర్ లింగంపల్లి,అయినపూర్ రోడ్డు నిర్మిచాలని,మాగనూర్ మండలంలోని వాద్వాట్ మందిపల్లి రోడ్డు నిర్మిచాలని ప్రభుత్వాన్ని కోరారు.మండలం ఏర్పడి 9 సంవత్సరాలు అయినా అధికారిక తహసీల్దార్ కార్యలయం, ఎంపీడీఓ కార్యాలయాలు లేకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు, స్థితిలో వ్యక్తులు ఉన్న ప్రభుత్వ పాఠశాల భవనాలను కూల్చివేసి నూతన భవనాలు మంజూరు చేయాలని, కృష్ణ గ్రామంలోని కృష్ణానది ప్రవహిస్తున్న త్రాగునీటి ఎద్దడి చాలా వరకు ఉందని మంచినీటి సౌకర్యం కల్పించాలని, మండల కేంద్రానికి నూతన భవనాలు మంజూరు చేయాలనీ మంత్రి వాకిటి శ్రీహరిని కోరారు. ఇప్పటికైనా మంత్రి వాకటి శ్రీహరి స్పందించి కృష్ణ మండల కేంద్రాన్ని దృష్టిలో ఉంచుకొని మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలను అభివృద్ధి దిశగా తీసుకువెళ్లాలని కృష్ణ మండల అఖిలపక్ష నాయకుల తరపున కోరుతున్నామని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ జాతీయ కౌన్సిలర్ అమర్ కుమార్ దీక్షిత్ బిఆర్ఎస్ మండల యువ నాయకుడు శివరాజ్ పాటిల్, ఉమ్మడి మండలాల బిజెపి అధ్యక్షుడు నల్లె నర్సప్ప,మాజీ సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు వై శివప్ప,బీజేపీ ఉమ్మడి మండల ప్రధాన కార్యదర్శులు డి రాఘవేంద్ర,కే తిమ్మప్ప,బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు మహాలింగ శంకర్ నాయక్,మాజీ కోఆప్షన్ మెంబర్ అబ్దుల్ ఖాదర్,డీకే కిష్టప్ప,శంక్రప్ప, శివరాజ్, అశోక్ గౌడ,నర్సింహా రెడ్డి, హన్మంతు,మ్యాకలి భీమ్,బీజేపీ నాయకులు ఆంజనేయ, వడ్ల మారెప్ప, మనివర్ధన్, గౌరీశంకర్, మోహన్ కుమార్,ఉప్పరి అశోక్ గుండెల మహేష్,బిఆర్ ఎస్ నాయకులు జగదీశ్ గౌడ,గుండెల లక్ష్మణ్, చిన్న అశోక్ గౌడ,హుసేన్,బీజేపీ,బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా మండల స్థాయి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (టి.ఎల్.ఎం) మేలా



ప్రతిభ కనబరిచిన పాఠశాలలకు బహుమతులు.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** మండల స్థాయి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (టి.ఎల్.ఎం) మేలా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం మండల విద్య అధికారి హీర్య నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల నుండి వచ్చిన ఉపాధ్యాయులు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ తో స్టాల్స్ ఏర్పరచుకొని వచ్చిన ఉపాధ్యాయులకు అతిథులకు ప్రదర్శనలతో వివరించడం జరిగింది. ఈ ప్రదర్శనలో తెలుగు నుండి మొదటి బహుమతి ఎంపియుపిఎస్ ఉప్పరిగూడ, రెండో బహుమతి ఎంపీపీఎస్ జి ఇబ్రహీంపట్నం, మూడవ బహుమతి ఎంపీపీఎస్ ఆదిభట్ల, ఇంగ్లీష్ నుండి మొదటి బహుమతి ఎంపీపీఎస్ వి.ఆర్ కాలనీ, రెండవ బహుమతి ఎంపీయుపిఎస్ ఇబ్రహీంపట్నం, మూడో బహుమతి ఎంపీపీఎస్ దండుమైలారం, మాథ్స్ నుండి మొదటి బహుమతి ఎంపీపీఎస్ చర్ల పటేల్ గూడ, రెండో బహుమతి ఎంపీపీయూపీఎస్ రాందాస్ పల్లి, మూడవ బహుమతి ఎంపీహెచ్ఎస్ నాగన్ పల్లి, ఎన్విరాన్మెంటల్ స్టడీస్ (ఈవీఎస్) నుండి మొదటి బహుమతి ఎంపీపీఎస్ వి.ఆర్ కాలనీ, రెండవ బహుమతి ఎంపీయుపిఎస్ కప్పపహాడ్, మూడవ బహుమతి ఎంపీపీఎస్ కె.వి.వి తండా లకు బహుమతుల ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఎం.వెంకట్ రెడ్డి, కె.శ్రీనివాస్, వివిధ సంఘాల నాయకులు, మండల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ పోలీసులు మరియు పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆటో డ్రైవర్ల అవగాహన సదస్సు





ప్రజల భద్రత కోసమే మై ఆటో ఇస్ సేఫ్ కార్యక్రమం.

ప్రతి ఆటోకు క్యూఆర్ కోడ్ తో కూడిన రక్షణ స్టిక్కర్.

ప్రయాణించే మార్గంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైన క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఎమర్జెన్సీ బటన్ నొక్కితే సంబంధిత పోలీస్ వారు అలర్ట్ఐ రక్షణ కల్పిస్తారు.

దీనితో మహిళలకు విద్యార్థినులకు వృద్ధులకు మరింత భద్రత.

ఆటోవాలాలు బాధ్యతగా ఉండాలి.

ప్రతి ఒక్కరికి లైసెన్స్ ఉండాలి.

400 మంది ఆటోవాలాలకు డ్రైవింగ్ లైసెన్స్ ఉచితంగా అందించిన ఆర్టిఏ పోలీస్ శాఖ.

యువత విద్యార్థులు సైబర్ వారియర్స్ గా డ్రగ్స్ నిర్మూలన అంబాసిడర్ గా ఉండాలి.

జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్.

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** ప్రజల రక్షణ మహిళల, విద్యార్థినిల రక్షణ, ప్రయాణ సమయంలో మెరుగైన భద్రత కల్పించడంలో భాగంగా సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మై ఆటో ఇస్ సేఫ్ అనే ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ కార్యక్రమం ద్వారా జిల్లాలో ఉన్న అన్ని ఆటోలకు క్యూఆర్ కోడ్ తో కూడిన రక్షణ సర్టిఫైడ్ కాపీని అందించడం జరుగుతుందని, దీనిని ఆటోలో అట్టింపెట్టెలా చర్యలు తీసుకుంటున్నాం అని జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ తెలిపారు. ఆటోవాలా వేసూలుబాటులో భాగంగా 400 మంది డ్రైవర్లకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ అందించడం జరిగినది అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో రవి మహల్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన మై ఆటో ఇస్ సేఫ్ కార్యక్రమం లో భాగంగా ఆటో కు క్యూఆర్ కోడ్ ఇవ్వడం, అలాగే డ్రైవర్లకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సుల పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ ముఖ్యఅతిథిగా హాజరై ఆటో లకు, డ్రైవర్లకు క్యూఆర్ కోడ్ లు, ఉచిత డ్రైవింగ్ లైసెన్సులు అందజేసి మాట్లాడారు. ప్రజలకు మెరుగైన భద్రత కల్పించడమే జిల్లా పోలీస్ శాఖ లక్ష్యమని దీనిలో భాగంగానే అత్యంత రక్షణ వలయమైన మై ఆటో ఇస్ సేఫ్ అనే కార్యక్రమం ద్వారా ప్రతి ఆటోకు క్యూఆర్ కోడ్ ను అందించామని దీని ద్వారా ఎవరైనా ఆటోలో ప్రయాణించే ప్రయాణికులు అనుకోని ఇబ్బందులకు గురైనట్లయితే క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి మీ యొక్క స్థితిగతులను, ఎక్కడ ఉన్నారు అనే సమాచారాన్ని కుటుంబ సభ్యులకు, స్నేహితులకు పోలీసు వారికి తెలియజేసే అవకాశం ఉందని దీని ద్వారా మీరు మరింత భద్రంగా ఉంటారు ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు. క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి ఎమర్జెన్సీ బటన్ నొక్కినట్లయితే క్యూఆర్ కోడ్ ప్రొవైడర్ ద్వారా సంబంధిత పోలీసు వారికి సమాచారం చేరి పోలీస్ వారు అలర్ట్ అవుతారు మీకు రక్షణ కల్పిస్తారని అన్నారు. దీని ద్వారా మహిళలకు విద్యార్థినిలకు, బాలికలకు, వృద్ధులకు, పిల్లలకు చాలా ఉపయోగకరమైనదిగా, రక్షణగా ఉంటుందని తెలియజేశారు. ప్రయాణికులను చేరవేసే సమయంలో ఆటో డ్రైవర్లు బాధ్యతగా ఉండాలని వారిని సురక్షితంగా గమ్యానికి చేర్చాలని కోరారు. ఆటోలు నడుపుతున్న వారిలో విద్యావంతులు గ్రాడ్యుయేట్స్ ఉన్నారని సమాజాన్ని చైతన్య పరచడంలో మీ వంతుగా కృషి చేయాలని అన్నారు ప్రతిరోజు ఎంతోమంది ప్రజలను కలుస్తుంటారని అన్నారు. ఈ క్రమంలో ఎవరైనా అనుమానితులు, పాత నేరస్తులు, గంజాయి రవాణా చేసేవారు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారు తారసపడినట్లయితే వెంటనే సంబంధిత పోలీసు వారికి సమాచారం ఇచ్చి బాధ్యతగా ఉండాలని నేరాల నివారణలో కృషి చేయాలని, పోలిసుతో భాగస్వామ్యం కావాలని కోరారు. హాజరైన విద్యార్థులను, యువతను ఉద్దేశించి మాట్లాడుతూ మీరు ప్రయాణించే సమయంలో ఈ క్యూఆర్ కోడ్ సద్వినియోగం చేసుకోవచ్చని అన్నారు. విద్యార్థులు దేశ భవిష్యత్తు అని భావితరాలని అన్నారు, ఆర్థిక వేత్త అయిన అమర్త్యసేన్ యువతను ఉద్దేశించి భారత దేశ భవిష్యత్తు, అభివృద్ధిలో యువతే ప్రధాన భూమిక పోషిస్తున్నారని తెలియజేశారు అని గుర్తు చేశారు. యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి శక్తిని కోల్పోతున్నారని మాదకద్రవ్యాలకు గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్నా రవాణా చేస్తున్న వినియోగిస్తున్న అలాంటి వారి సమాచారాన్ని పోలీసులకు అందించాలని సూచించారు. విద్యార్థులు యువత సైబర్ వారియర్స్ గా పని చేయాలి డ్రగ్స్ నివారణ అంబాసిడర్స్ గా పని చేయాలి ప్రజలను సమాజంలో ఉన్న కిందివర్గాల వారిని వీటిపట్ల చైతన్యపరిచి వీటిని నిర్మూలించడంలో భాగస్వామ్యం కావాలని కోరారు. డిజిటల్ అరెస్ట్ అనేది లేదు అని సైబర్ మోసగాళ్ల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా ఎస్పీ కోరారు. ఆటో డ్రైవర్ల సంక్షేమంలో భాగంగా సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం టౌన్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమం చాలా ఉపయోగవంతమైనదని వీరిని అభినందిస్తున్నానని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్, ఇన్చార్జి ఆర్టీవో రాజేందర్ రెడ్డి, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, మై ఆటో ఇస్ సేఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ అనిల్ కుమార్, ఎస్సై సాయిరాం పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, విద్యార్థులు ఆటో డ్రైవర్లు ఐ ఎన్ టి యు సి కొత్త బస్టాండ్ అధ్యక్షులు షేక్ మక్బూల్ పి రాజు ఎండి మౌలానా కే రాము ఎండి యాకూబ్ హుస్సేను భాను డీలక్స్ 786 హైమద్ వెంకట్ నాయుడు ఇతరులు పాల్గొన్నారు.

# భారత ప్రధాని మోడీ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం విజయవంతం చేయాలి

### మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్



**అక్షర విజేత ఇల్లంతకుంట :** మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ బుధవారం నరేంద్ర మోడీ 75 వ పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలో నిర్వహించబోతున్న రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని విన్నవించారు. ఈ సందర్భంగా భూమల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ దేశమాత సేవలో ఆయురారోగ్యాలతో ఉండాలని రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈరోజు చేసే రక్తదానమే రేపటి రోజున ప్రాణదానం అని అన్నారు. నరేంద్ర మోడీ అభిమానులు మండల ప్రజలందరూ రక్తదాన శిబిరం లో పాలు పంచుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యురాలు కొలనురు ముత్తక్క, రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం, మాజీ మండల అధ్యక్షుడు నాగసముద్రాల సంతోష్, మండల నాయకులు పినకాసి అనిల్, బూత్ అధ్యక్షులు తుమ్మనపల్లి కమలాకర్ రావు పాల్గొన్నారు.

# మాల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా రేపాక గ్రామానికి చెందిన గూడ బాబు ఎన్నిక



**అక్షర విజేత ఇల్లంతకుంట :** మాల మహానాడు జిల్లా నూతన కమిటీని జిల్లా కేంద్రంలో రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా నీరటి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని రేపాక గ్రామానికి చెందిన గూడ బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ నవంబర్ 26న జాతీయ మాల మహానాడు చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాక్షులు నాలుక సత్యం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, రాష్ట్ర సాంస్కృతిక కన్వీనర్ ఎలుక దేవయ్య, రాష్ట్ర కార్యదర్శి రొడ్డ రాంచెంద్రం, జేఏసీ చేర్మెన్ తుంగ శివరాజు, వేములవాడ నియోజక వర్గ ఇంచార్జ్ బత్తుల కామలాకర్, సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ ఎడ్ల రాజు కుమార్, జిల్లా నాయకులు, దామెర నర్సయ్య, రాక్యం సుమన్, తదితరులు పాల్గొన్నారు

# అదనపు కలెక్టర్ స్థానిక గురుకులాల వసతి గృహాల ఆకస్మికత తనిఖీలు



**అక్షర విజేత, చొప్పదండి :** చొప్పదండి పట్టణ పరిధిలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద గల సమీకృత బాలుర వసతి గృహము ఎస్సి సాంఘీక సంక్షేమ వసతి గృహము బాలికల గురుకుల పాఠశాలను కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ వాకాడే మంగళవారంఆకస్మిక తనిఖీ చేసినారు, వసతి గదులను, టాయిలెట్లను పరిశీలించారు. శిథిలావస్థలోని భవనములను వెంటనే తొలగించుటకు టాయిలెట్లకు సంబంధించి అవసరమగు మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టుటకు హాస్టల్ వార్డెన్ సంబంధిత ఎస్.ఇ. లను ఆదేశించినారు, ఇట్టి కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు, తహశీల్దార్ పి. నవీనకుమార్, ఆర్.ఐ. త్రిపాల్సంగ్, యంపిడిఓ ఆర్. వేణుగోపాలరావు, యంపిఓ జి. రాజ్గోపాలరెడ్డి మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ డి. నరేష్ ఇంచార్జీ సానిటరీ ఇన్స్పెక్టర్ ఎన్నం అంజయ్య, వార్డు అధికారులు, హాస్టల్ వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

# ఓజోన్ పొరను కాపాడుకుందాం



**అక్షర విజేత: చిగురుమామిడి :** ఓజోను పొరను మనమందరం కాపాడుకుందాం అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోల రాంచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం రోజున చిగురుమామిడి మండలంలోని గాగిరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓజోన్ పొర ప్రధానంగా భూమి యొక్క వాతావరణం లోని దిగువ భాగంలో కనిపిస్తుందని, ఇది సూర్యుడి నుండి వచ్చే హానికరమైన అతినీలలోహిత కిరణాలను గ్రహిస్తుందని అన్నారు. ఓజోన్ పొరా లేకపోతే భూమిపై జీవానికి హాని కలుగుతుందని, లక్షలాది మందికి చర్మవ్యాధులు వచ్చేవని పేర్కొన్నారు. ఓజోన్ అనేది మూడు ఆక్సిజన్ అణువులతో తయారైన వాసన లేని, రంగులేని వాయువు అని తెలిపారు.ఓజోన్ పొర ప్రాముఖ్యతపై నిర్వహించిన ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. రాంచంద్రారెడ్డి,ఉపాధ్యాయులు డి. నర్సింహస్వామి, పి.అనూరాధ,యం. అనితా కుమారి, కె. ప్రేమలత,వి. రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# మృత్యురాలి కుటుంబాని పరామర్శించిన

### కొల్లాపూర్ నియోజక వర్గ బిజెపి పార్టీ ఇన్చార్జ్ ఎల్లేని సుధాకరావు.



**అక్షర విజేత,చిన్నంబావి :** చిన్నంబావి మండల పరిధిలో ని చిన్నదగడ గ్రామంలో బిజెపి కార్యకర్త భగవంతు తల్లి బిచ్చమ్మ గత వారం రోజుల కిందట మరణించిన సంగతి మండల అధ్యక్షుడు బొగ్గ కురుమయ్య కొల్లాపూర్ నియోజక వర్గ ఇన్చార్జి ఎల్లేని సుధాకర్ రావు కు తెలియజేసిన వెంటనే ఆ గ్రామానికి వచ్చి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆ కుటుంబం బిజెపి పార్టీకి ఎనలేని కృషి చేసారణి వారు అన్నారు. కుటుంబంలోనీ మహిళా మోర్చా సభ్యురాలు రాధమ్మ పార్టీకి అందించిన సేవలను మెచ్చుకొని బిజెపి పార్టీ కి ఇలాంటి వ్యక్తులు కావాలనీ, పార్టీకి పనిచేసే వారికి ఎప్పుడైనా గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు. బిజెపి పార్టీ వారికి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని వారికి ఆర్థిక సాయం కొల్లాపూర్ నియోజక వర్గ ఇన్చార్జి ఎల్లేని సుధాకర్ రావు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య, నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గారి శ్రీధర్ రెడ్డి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు కత్తి జానీ, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు చిన్నదగడ వెంకటస్వామి, డి. వెంకటయ్య, మీనిగా బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత



# దశాబ్దాల కల నెరవేరుస్తున్నందుకు ముఖ్యమంత్రికి కేంద్రమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన చొప్పదండి ఎమ్మెల్యే



**అక్షర విజేత,చొప్పదండి :** చొప్పదండి నియోజకవర్గంలోని ఆర్నకొండ గ్రామం నుండి మల్యాల క్రాస్ రోడ్డు వరకు దాదాపు 35 కి.మీల మేర సింగిల్ రోడ్డును డబుల్ లేన్ రోడ్డుగా విస్తరించడానికి సీఆర్ఎఫ్ పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం వాటాగా 60 శాతం, రాష్ట్ర వాటా 40 శాతం నిధులతో రూ.50 కోట్లు మంజూరు చేయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కి నియోజకవర్గ ప్రజలందరి తరపున మేడిపల్లి సత్యం కృతజ్ఞతలు తెలిపారు

# నేడు కలెక్టరేట్లో ఘనంగా ప్రజాపాలన

దినోత్సవానికి సర్వం సిద్ధం.

ఉదయం 10 గంటలకు ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి

పతాకావిష్కరణజి







**అక్షర విజేత మెదక్ :** మెదక్ కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ప్రజాపాలన దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజాపాల దినోత్సవం ఏర్పాట్లను మెదక్ ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు డీఎస్పీ ప్రసన్నకుమార్, ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవాన్ని ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి ముఖ్యఅతిథిగా విచ్చేయుచున్నారని పోలీస్ గౌరవ వందనం,పతాకావిష్కరణ గావించి ముఖ్యఅతిథి సందేశం ఉంటుందన్నారు. పోలీస్, రెవిన్యూ, సమన్వయంతో ఎటువంటి లోటు పాట్లు తలెత్తకుండా పగడ్బందీగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# ఓ వ్యక్తిని కొట్టి చంపిన దంపతులు

నగర శివారులోని దొడ్డి కొమరయ్య కాలనీలో ఘటన





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** స్థానికంగా ఏర్పడిన గొడవ ఒకరి హత్యకు దారి తీసింది. మద్యం మత్తులో దంపతులు షకీల్ అనే వ్యక్తిపై దాడి చేసి తీవ్రంగా గాయపరచగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సంఘటన గత శనివారం నగర శివారులోని దొడ్డి కొమరయ్య కాలనీలో చోటు చేసుకుంది. దొడ్డి కొమరయ్య కాలనీకి చెందిన పండ్లు విక్రయించే షకీల్(45) అనే వ్యక్తి గత శనివారం తప్ప తాగిన మైకంలో తన ఇంటి పక్కన ఉండే నాగు, సరస్వతి అనే దంపతులతో గొడవపడ్డాడు. అప్పటికే తాగిన మైకంలో ఉన్న దంపతులు కర్రతో దాడి చేసి షకీల్ తలపై బలంగా కొట్టారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడ్డ షకీల్ ను చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమించి సోమవారం రాత్రి మృతి చెందాడు. అతని మృతికి కారణమైన దంపతులపై ఆరవ టౌన్ పోలీసులు హత్య కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టినట్లు సౌత్ రూరల్ సిఐ సురేష్ కుమార్ తెలిపారు.

# బిఆర్ఎస్ కి భారీ షాక్



**అక్షర విజేత ముదిగొండ:-** ముదిగొండ మండలంలో వార్ వన్ సైడ్ మరి కొద్ది రోజుల్లో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనన్న మండల నాయకత్వం. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్కని మర్యాద పూర్వకంగా కలిసినముదిగొండ బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మండల ప్రెసిడెంట్ మీగడ శ్రీనివాస్ యాదవ్, మాజీ మండలం కమిటీ సభ్యులు వీరనారాయణ , వీరితో వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , కరివేద సుధాకర్ , పాల్గొన్నారు.

# అన్నిధానాలలో కన్నా అన్నదానం గొప్పది

మహాలయ పక్షముల సందర్భంగా కల్నల్ సంతోష్ బాబు జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి.



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** అన్ని దానాల కన్నా అన్నదానం చాలా గొప్పదని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. మంగళవారం కల్నల్ సంతోష్ బాబు జ్ఞాపకార్థం ఆయన సతీమణి జాయింట్ కలెక్టర్ సంతోషి శ్రీ భానుపురి సేవా బృందం ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వేణారెడ్డి మాట్లాడుతూ... దివంగత కల్నల్ సంతోష్ బాబు మరణం దేశానికి తీరని లోటని అన్నారు. ఈ మహాలయ పక్షముల సందర్భంగా కల్నల్ సంతోష్ బాబుని స్మరిస్తూ ఆయన తిథి రోజు వారి సతీమణి సంతోషి వారి కుటుంబసభ్యులు ఈ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రానున్న అమావాస్య సందర్భంగా పితృదేవతలకు అన్న సమర్పణ చేస్తే వారి ఆత్మ శాంతిస్తుందనే నమ్మకంతో కల్నల్ సంతోష్ బాబు జ్ఞాపకార్థం ఈ అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. శ్రీ భానుపురి సేవా బృందం ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలో పలు సందర్భాలలో అనేక అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్న శ్రీ భానుపురి సేవా బృందం నిర్వాహకుడు శ్రీరంగం రామును ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సెక్రటరీ ముకరం, పబ్లిక్ క్లబ్ డైరెక్టర్ రాచకొండ శ్రీనివాస్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉప్పల సత్యనారాయణ, వాసవి క్లబ్ సీనియర్ సభ్యులు కలకోట లక్ష్మయ్య, బిక్కుమల్ల కృష్ణ, చల్లా లక్ష్మయ్య, మంచాల శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, బజ్జూరి శ్రీనివాస్, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులలో ఉన్న నైపుణ్యాలను పెంచేందుకే టిఎల్ఎం మేళా..



**అక్షర విజేత:చిగురుమామిడి :** విద్యార్థులకు సులభతరంగా అర్థమయ్యేలా బోధించేందుకు వీలుగా ఉపాధ్యాయుల్లో నైపుణ్యాలను పెంచేందుకే టిఎల్ఎం మేళాను నిర్వహిస్తున్నమని,ప్రాథమిక విద్య బలోపేతానికి ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని ఎస్ఈఆర్ టీ డైరెక్టర్ గాజర్ల రమేష్ పిలుపునిచ్చారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,భవిత కేంద్రం,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగా ప్రాథమిక స్థాయిలో విద్యా బోధనకై ఏర్పాటు చేసిన ఆక్సిలరేషన్ లెర్నింగ్ (ఏఎక్స్ఎల్) ల్యాబ్ ను పరిశీలించారు.అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,భవిత కేంద్రంలో దివ్యాంగులకు అందిస్తున్న సేవలను ఐఈఆర్పి,ఫిజియోథెరపీ డాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు.అలాగే చిగురుమామిడి మండల కేంద్రంలో ఫంక్షన్ హాల్ నిర్వహిస్తున్న మండల స్థాయి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (టిఎల్ఎం) మేళాను జిల్లా విద్యాధికారి శ్రీరామ్ మొండయ్య లతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా టీ ఎల్ ఎం లను ఏ విధంగా ఉపయోగిస్తున్నారో ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.అలాగే టిఎల్ఎం ఉపయోగించడం ద్వారా విద్యార్థులలో ఎలాంటి విద్య సామర్థ్యాలు పెంపొందుతాయని వారిని అడిగి తెలుసుకున్నారు.ఉత్తమ ప్రదర్శన కనబరిచిన ఉపాధ్యాయులను అభినందించారు.హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,తహసిల్దార్ ముద్దసాని రమేష్,ఎంపీడీవో బాస మధుసూదన్ లు ముఖ్యఅతిథిగా హాజరై టిఎల్ఎం మేళాను ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరల్ అధికారి అశోక్ రెడ్డి,మండల విద్యాధికారి పావని, మండల నోడల్ అధికారి రాజయ్య,చిగురుమామిడి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ ఇర్షాద్,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు,ఆయా ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు,ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, సిఆర్పిలు నాయకులు చిట్టమల్ల రవీందర్,పూల లచ్చిరెడ్డి,జిల్లెల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమంతోనే సహకార సంఘాల అభివృద్ధి

సమీక్ష సమావేశంలో బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రైతుల సంక్షేమంతోనే సహకార సంఘాలు అభివృద్ధి సాధిస్తాయని బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు.నిజామాబాద్ లోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షులు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన సమీక్ష సమావేశంలో మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సంఘ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ లావాదేవీలను సంస్థ అభివృద్ధిని అధికారులను ఆడికి తెలుసుకున్నారు. అనంతరం సుదర్శన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ సహకార బ్యాంకులను దాదాపు 100 సంవత్సరాల కంటే ముందు రైతుల అభివృద్ధి కొరకు స్థాపించడం జరిగిందని రైతులు పండించిన పంటకు రైతులకు లాభం చేకూరాలని ఆలోచనతో సహకార రంగాలను ప్రారంభించడం జరిగిందని, సహకార సంఘాలు రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి సహాయ సహకారాలు అందించాలని తెలిపారు.రైతులు క్షేమంగా ఉంటేనే సహకార సంఘాలు అభివృద్ధి చెందుతాయని సుదర్శన్ రెడ్డి అన్నారు. గతంలో ఉన్న ప్రతినిధుల ద్వారా సంస్థ నష్టాల్లోకి వెళితే ప్రస్తుతం నూతనంగా వచ్చిన కార్యవర్గ సభ్యులు అధికారులు కలిసి 17 శాతం నష్టాల్లో ఉన్న సంస్థను 10 శాతం రికవరీ చేసి లాభాల్లోకి తీసుకువచ్చినందుకు వారికి అభినందనలు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ కంపెనీ ఇఫ్కో రసాయనిక యూరియా చల్లడం బదులు నానో యూరియా స్ప్రే మెరుగ్గా ఉంటుందని ఆలోచనతో యూరియాను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు.ప్రస్తుతం వాడుతున్న యూరియా ద్వారా క్యాన్సర్ బారిన ప్రజలు పడుతున్నారని అదేవిధంగా పంట పొలాలు కూడా యూరియా చల్లడం ద్వారా ఒకేసారి నలుపు కి వచ్చి తెగుళ్లను తట్టుకునే శక్తి క్షీణిస్తుందని తద్వారా తెగుళ్ల సమస్య ఎక్కువ అవుతుందని యూరియాను చల్లడం ద్వారా పంటకు కావాల్సిన అంత యూరియా తీసుకున్న తర్వాత మిగిలిన మిశ్రమం భూమిలో ఉండడం ద్వారా భూమి తన స్వభావాన్ని కోల్పోయి గట్టిగా మారుతుందని నీరును నిలువ చేసుకునే సామర్థ్యం తగ్గిపోతుంది అని తద్వారా భూమి గట్టి పడటంతో సౌడుగా ఏర్పడి పంట పొలాలు బీడు భూములుగా మారుతున్నాయని వీటన్నింటిని అధిగమించడానికి రైతులకు నానో యూరియాను వాడాలని అధికారులు కూడా రైతులకు గ్రామాలలోకి వెళ్తూ నానో యూరియా పై అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా డ్రోన్లు సబ్సిడీ ద్వారా ప్రభుత్వం కల్పించే దిశగా అడుగులు వేస్తుందని జిల్లాకు డ్రోన్లు తెప్పించి రైతులకు అందుబాటులోకి తెస్తామని అన్నారు. అదేవిధంగా రైతులు పొలాలలో పంట మార్పిడి పద్ధతి అవలంబించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ గడుగు గంగాధర్,మాజీ పిసిసి ప్రధాన కార్యదర్శి నాగేష్ రెడ్డి, నుడా చైర్మన్ కేశ వేణు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి, పిసిసి డెలిగేట్ గంగా శంకర్, వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యంరెడ్డి, బాల్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, ఎడపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పులి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాధికారం సాధనే లక్ష్యంగా రాష్ట్ర బంజర నాయకులు

సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు అంగోత్ రామ్ బాబు నాయక్



**అక్షర విజేత ఉమ్మడి గోపాల్పేట్ :** మండల కేంద్రంలో శ్రీ శ్రీ కోదండ రామస్వామి దేవాలయం ఆవరణలో నిర్వహించిన పత్రికమితుల సమావేశంలో భాగంగా దశాబ్ద కాలంగా లంబాడి, బంజారాల మనుగడ సాధనకై పోరాడుతున్న సంఘం సేవాలాల్ సేన సంత్ శ్రీ తపస్వి రామరావు మహారాజ్ చేతుల మీదగా ఆవిర్భావించి యుద్ధానికి సిద్ధం కండి అని చేతిలో ఆయుధం ఇచ్చి ఆశీర్వదించినటువంటి మహానీయుడి స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో లంబాడి ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై,అక్రమాలపై అలుపెరుగని పోరాటం చేస్తూ నేటికీ పది సంవత్సరాలు కావస్తుంది.ఈ దశాబ్ద కాలంలో లంబాడి గిరిజన హక్కుల సాధనకై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై అనేక పోరాటాలు చేసి ఎన్నో హక్కులను సాధించుకుని ప్రతి బంజారా బిడ్డల స్థితిగతుల గురించి సామాజిక ఆర్థిక రాజకీయ కోణంలో ఎప్పటికప్పుడు వారిని సమీకరించి ఓటు చైతన్యం, రాజకీయ చైతన్యం పరచడంలో అలసట లేకుండా ముందడుగు వేసి ఎన్నో ఫలితాలను సాధించి జాతికి అంకితం చేయడం జరిగింది.అందులో భాగంగా సేవాలాల్ సేనఆవిర్భావ దశాబ్ది జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నేడు వనపర్తి జిల్లా చిట్యాల తూర్పు తాండ కేంద్రంలో జెండా ఆవిష్కరణ సేవాలాల్ సేన తిరుపతి నాయక్ చేతుల మీదగా జిల్లా అధ్యక్షుడు ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఆంగోత్ రాంబాబు నాయక్ హాజరయ్యారు.ప్రతి రోజు దశాబ్ద ఉత్సవ ఆవిర్భావ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేసి జాతి ఐక్యతను చాటి చెప్పడమే సేవాలాల్ సేన ప్రధాన కర్తవ్యం.స్వతంత్రం వచ్చి నీటికి 79 సంవత్సరాలు కావస్తున్న ప్పటికీ అలాగే ఈ రాష్ట్రంలో ఎన్ని అగ్రకులాల ప్రభుత్వాలు మారినప్పటికీ అమాయక లంబాడి,బంజారా గిరిజనుల భవిష్యత్తు స్థితిగతులు మారే పరిస్థితి కనబడటం లేదు.ఈ దశాబ్ద కాలంగా చేసినటువంటి పోరాటాల ఫలితం రేపటి రూపానికి మరోమార్గదర్శకంగా ఉండాలనే ఆలోచనతోటి ఈ రాష్ట్రంలో ఉన్నబడినటువంటి లంబాడి గిరిజన బిడ్డలను దృష్టిలో పెట్టుకొని సమర శంఖాన్ని పూరించాలనే సంకల్పంతో ముందుకు కదులుతున్నాం.ఈ కార్యక్రమంలో స్వేర్డ్స్ రాష్ట్ర కన్వీనర్ రమేష్ నాయక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయక్ రాష్ట్ర కన్వీనర్ రఘురాం రాథోడ్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గోపాల్ నాయక్ కిషన్ నాయక్ గోవింద నాయక్ జగపతి నాయక్ తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ విద్యావ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించిన కాంగ్రెస్ ప్రభుత్వం

బి ఆర్ఎస్ నాయకులు గోగిక ర్ శివకుమార్..

ఫీజు రియంబర్స్మెంట్ పై పూర్తిగా చేతులు ఎత్తేసిన కాంగ్రెస్ ప్రభుత్వం..

నిరుపేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించడానికి ఒక్క పైసా కూడా లేదన్న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క..

22 నెలల నుండి 3500 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు పెట్టిన రేవంత్ సర్కార్..

ప్రభుత్వ తీరుతో నిరవధిక బందుకు సిద్ధమైన 1500 కాలేజీలు..



**అక్షర విజేత, కాప్రా :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపాలిటీ పరిధిలోని ఉప్పల్ నియోజకవర్గం కాప్రా డివిజన్ టిఆర్ఎస్ నాయకులు గోగికరు శివకుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రేవంత్ సర్కార్ పై తెలంగాణ విద్య వ్యవస్థను పూర్తి గా పట్టించారని నిరుపేద విద్యార్థులు చదువుకోవడానికి ఫీజు రియంబర్స్మెంట్ వారికి వరం లాంటిదని అలాంటి దానిని పూర్తిగా పట్టించుకోకపోవడంపై నిరుపేద విద్యార్థులు చాలా అష్ట కష్టాలు పడవలసి వస్తుందని వారు చదవడానికి కూడా ఇబ్బందులు పడవలసి వస్తుంది. రేవంత్ సర్కారు ఎన్నికల ముందు ప్రతి విద్యార్థికి విద్యా భరోసా కార్డు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత దానిని తుంగలో తొక్కింది. విద్య భరోసా కార్డు దేవుడి ఎరువు కానీ కనీసం ఫీజు రియంబర్స్మెంట్ నిధులు కూడా ఇవ్వకుండా విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది రేవంత్ సర్కార్.

# చీరలు,డ్రెస్సులు అమ్మేవారితో అప్రమత్తంగా ఉండాలి

మర్కూక్ ఎస్సై దామోదర్



**అక్షర విజేత గజ్వేల్:** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల ప్రజలు చీరలు,డ్రెస్సులు%బ% అమ్మడానికి వచ్చేవారి వద్ద ముఖ్యంగా మహిళలు జాగ్రత్తగా ఉండాలని ఎస్సై దామోదర్ అన్నారు.ఈ సందర్భంగా ఎస్సై దామోదర్ మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా గ్రామాల్లోకి వాహనాల మీద చీరలు,డ్రెస్ లు తీసుకుని వచ్చేవాళ్ళని నమ్మవద్దని,వాళ్ళు మీకు ఒకటి రెండు కొత్తవి చూపించి మిగతావి చిరిగిపోయినవి ఇచ్చి మోసం చేస్తారని,ముఖ్యంగా టైలరింగ్ చేసే వాళ్లే వీరియొక్క లక్ష్యం అని అన్నారు.మర్కూక్ మండల ప్రజలు జాగ్రత్తగా ఉండలని అనుమానాస్పదంగా అలాంటి వారిని చూస్తే వెంటనే పోలీస్ వారికి 8712667341,8712667464 పైన ఫోన్ నెంబర్లను సంప్రదించలని అన్నారు.

# 17న భద్రాచలంలో భద్రగిరి ప్రదక్షిణలో పాల్గొనండి

భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు

శ్రీరామ అంటే సమస్త శుభాలు కలుగును



**అక్షర విజేత గజ్వేల్ :** ఈ నెల 17న భద్రాచల దేవస్థానంలో శ్రీరామచంద్రుని జన్మ నక్షత్రాన్ని (పునర్వసు) పురస్కరించుకొని బుధవారం ఉదయం భద్రాచల దేవస్థానం ఆధ్వర్యంలో భద్రగిరి ప్రదక్షణ ఉంటుందని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక,అధ్యక్షులు,భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు తెలిపారు. ఈ దైవ కార్యక్రమంలో భక్తులందరు వేలాదిగా పాల్గొని సీతారాముల కృపకు పాత్రులు కావాలన్నారు. రామనామం అజేయమైందని శ్రీరామ అంటే సమస్త శుభాలు కలుగుతాయన్నారు.రామ నామాన్ని మించిన నామం మరొకటి లేదన్నారు.ప్రతిరోజు రామ నామాన్ని లిఖించి తరించాలన్నారు.

# నేపాల్ సంక్షోభం - ప్రపంచానికి ఒక హెచ్చరిక







(సి.హెచ్.ప్రతాప్)

**అక్షర విజేత :** హిమాలయ పర్వతాల నడుమ ఉన్న నేపాల్ ఇటీవల ఎన్నడూ లేనంత అస్థిరతను ఎదుర్కొంటోంది. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ప్రారంభమైన ఉద్యమం, ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయాల కారణంగా ఆందోళనలుగా మారి, చివరకు రక్తపాతం వరకు దారితీసింది. ముఖ్యంగా సోషల్ మీడియాపై నిషేధం విధించడం ప్రజల అసహనానికి ప్రధాన కారణమైంది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, ఎక్స్ వంటి వేదికలను ఒక్కసారిగా నిలిపివేయడం ప్రజాస్వామ్య హక్కులపై నేరుగా దాడిగా భావించబడింది. దీనికి ప్రతిస్పందనగా యువత విపరీతంగా రోడ్లపైకి వచ్చారు. నిరసనల్లో 50 మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం దేశాన్ని మరింత విషాదంలోకి నెట్టింది. నేపాల్ యువతలో పెరుగుతున్న అసహనం వెనుక కారణాలు చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి. నిరుద్యోగం, పెరుగుతున్న జీవన వ్యయాలు, పాలక వర్గాల అవినీతి, రాజకీయ నాయకులపై విశ్వాసం కోల్పోవడయివన్నీ కలసి అస్థిరతకు దారితీశాయి. గత 15 ఏళ్లుగా నేపాల్‌లో ప్రభుత్వాలు తరచుగా మారుతూ వస్తున్నాయి. ఒక ప్రభుత్వం ఏర్పడితే, మరొకటి పడిపోవడం అలవాటైపోయింది. 2008లో రాజ్యాంగ రాజ్యాన్ని రద్దు చేసినప్పటి నుండి ప్రజలు నిజమైన ప్రజాస్వామ్య పాలన కోసం ఆశపడ్డారు. కానీ ఆ ఆశలు నెరవేరకపోవడంతో ఈ నిరసనలు సహజ పరిణామంగా మారాయి.

ఈ ఉద్రిక్తతల అనంతరం నేపాల్‌లో పెద్ద మార్పులు చోటుచేసుకున్నాయి. పార్లమెంట్ రద్దు చేయబడింది. 2026 మార్చిలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. తాత్కాలిక ప్రధానమంత్రిగా మాజీ ప్రధాన న్యాయమూర్తి సుషిలా కార్కి బాధ్యతలు చేపట్టడం విశేషం. దేశ చరిత్రలో తొలిసారి ఒక మహిళ ప్రధానమంత్రి అవ్వడం ఈ సంక్షోభానికి చిహ్నంగా నిలిచింది. ఈ పరిణామాలు భారతదేశాన్ని కూడా బలంగా తాకుతున్నాయి. ఇండో%-%నేపాల్ సరిహద్దు వాణిజ్యం దెబ్బతింది. సరుకుల రవాణా నిలిచిపోవడంతో ఆర్థిక లావాదేవీలు మందగించాయి. నేపాల్‌లోని హింసలో చిక్కుకున్న భారతీయుల భద్రతపై ఆందోళన పెరిగింది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వందలాది మంది ప్రత్యేక విమానాల ద్వారా రక్షించబడ్డారు. సరిహద్దు శాంతి, ఆర్థిక సంబంధాలు, భద్రతుఅల్ల్ ఇవన్నీ భారతదేశానికి కీలకం కాబట్టి నేపాల్ పరిస్థితులు మనకూ అత్యంత ప్రాముఖ్యత సంతరించుకున్నాయి. నేపాల్‌లో సంక్షోభానికి మూల కారణాలు గమనిస్తే అవినీతి, అసమానతలు, పాలక వర్గాల దుర్వినియోగం, పేదరికం, యువతకు అవకాశాల లేమి ముఖ్యంగా నిలుస్తాయి. విద్య, ఉపాధి, జీవన భద్రత లాంటి ప్రాథమిక అంశాలు నిర్లక్ష్యం చేయబడ్డాయి. దీనికి తోడు ప్రభుత్వం ప్రజాస్వామ్య స్వేచ్ఛలను నిరోధించాలనే యత్నం యువత ఆగ్రహానికి దారితీసింది. సోషల్ మీడియా నిషేధం ఒక చిన్న చర్యలా కనిపించినా, అది సమాజంలోని అసంతృప్తిని ఒక్కసారిగా వెలికి తీసింది. ప్రపంచ దేశాలు ఈ సంక్షోభం నుండి లోతైన సందేశం అందుకోవాలి. మొదటగా, ప్రజాస్వామ్యం కేవలం ఎన్నికల వరకు పరిమితం కాదని గుర్తించాలి. ప్రజల స్వేచ్ఛను గౌరవించకుండా, వారిని భాగస్వాములుగా మార్చకుండా పాలన సాగించలేము. రెండవది, యువతకు అవకాశాలు కల్పించకపోతే, వారు నిరసన రూపంలోనే తమ గళాన్ని వినిపిస్తారు. మూడవది, రాజకీయ వ్యవస్థ స్థిరంగా లేకుంటే ప్రజల విశ్వాసం త్వరగా కూలిపోతుంది. నాలుగవది, ప్రభుత్వానికి జవాబుదారీ తత్వం లేకపోతే అణచివేతకే ప్రాధాన్యం పెరుగుతుంది. నేపాల్ పరిస్థితులు మనకందరికీ ఒక స్పష్టమైన గుర్తు. ప్రజల ఆకాంక్షలు, ముఖ్యంగా యువత ఆశలు, నిర్లక్ష్యం చేయబడితే ఆ అసహనం చివరకు రగిలే అగ్నిగా మారుతుంది. స్వేచ్ఛలను కత్తిరించే ప్రయత్నం ఎంతటి శక్తివంతమైన ప్రభుత్వాన్నైనా కూలగొట్టగలదు. ఈ సంఘటనల నుండి ప్రపంచం గ్రహించవలసిన విషయయిప్రజాస్వామ్యం పారదర్శకతతో, సమాన అవకాశాలతో, ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవడమే శాశ్వత స్థిరత్వానికి మార్గం. నేపాల్ సంక్షోభం ఒక దేశానికే పరిమితం కాదు. ఇది సమకాలీన ప్రపంచానికి ఇచ్చే హెచ్చరిక. ప్రజలతో విభేదించే ప్రభుత్వాలు ఎంత కాలం నిలబడలేవు. నిజమైన ప్రజాస్వామ్యం అంటే ప్రజల గళాన్ని వినడం, వారి అవసరాలను తీర్చడం. అదే మానవ సమాజానికి శాంతి, అభివృద్ధి, స్థిరత్వాన్ని అందించే నిజమైన మార్గం.

# రైతాంగానికి సరిపడా యూరియాను వెంటనే సరఫరా చేయాలి







**బ్లాక్ మార్కెట్లో యూరియా దందాను అరికట్టాలి.**

**యూరియా ను అందించలేని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గద్దె దిగాలి.**

**కొత్తపల్లి శివకుమార్ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి**

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** రైతాంగానికి సరిపడా యూరియాను అందించాలని, బ్లాక్ మార్కెట్లో యూరియా దందాను అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ వద్ద సీపీఐ(ఎం.ఎల్ ) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ జూన్ లో రావలసినటువంటి యూరియాను ఈరోజు వరకు కూడా కేంద్ర ప్రభుత్వం పంపించకపోవడం తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ అర్థమవుతుందని అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వంపై యూరియా కోసం రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎలాంటి ఒత్తిడి తేవడం లేదని, దీనిని బట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై రైతాంగ సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం సకాలంలో వర్షాలు పడక మొదట్లో రైతులు ఇబ్బంది పడ్డారు. ఆ తర్వాత అధిక వర్షాలతోటి రైతాంగం తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. రైతాంగం అప్పులు చేసి కాపాడుకున్న పంటలకు గోటి చుట్టు పై రోకలి పోటు లాగా నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎరువులను సరఫరా చేయకపోవడంతో రైతాంగం తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఆయన ఆవేదన చెందారు. తొలకరిలో విత్తులునాటి , చెమట చుక్కలతో మొక్కలు పెంచితే, ఆ మొక్కను ఏపుగా ఎదగడానికి యూరియా అవసరం ఉంది. కానీ ఈ నాటికి యూరియా సరిపడా అందించలేక ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆయన అన్నారు. ఇదే అదునుగా భావించిన కొంతమంది దళారీలు యూరియాను బ్లాక్ మార్కెట్లో విక్రయిస్తున్నారని, బ్లాక్ మార్కెట్ ను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమైనాయని ఆయన ఆరోపించారు. బ్లాక్ మార్కెట్లో యూరియా అమ్ముతున్న వారిపై నాన్బెయిలబుల్ వారంటూ జారీ చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. తెలంగాణ రైతాంగం పై కేంద్ర ప్రభుత్వ సవతి తల్లి వైఖరి, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి రైతాంగానికి శాపంగా మారిందని ఆయన ఆవేదన చెందారు. వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర వ్యవసాయ విధానాన్ని అమలు చేస్తూ, రైతాంగానికి సరిపడా యూరియాతోపాటుగా, అన్ని రకాల ఎరువులను సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఎరువులు సరఫరా చేయకుండా ఇలాగే నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తే రాబోయే రోజులలో మా పార్టీ ఆధ్వర్యంలో అన్ని రకాల ప్రజాసంఘాలను ఐక్యం చేసి ఎక్కడికక్కడ ప్రభుత్వ వ్యవస్థను స్తంభింపజేసి ప్రభుత్వం దిగివచ్చే వరకు ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం(పిఓడబ్ల్యు) జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కామ్రేడ్ పేర్ల నాగయ్య, సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ హుజూర్నగర్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ వాసపల్లయ్య, సహాయ కార్యదర్శి చెరుకు ఎల్లయ్య,టియుసిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ హుస్సేన్, సహాయ కార్యదర్శి గోగుల వీరబాబు,ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు చంద్రకళ, జయమ్మ, రేష్మ, పావని, లక్ష్మి, అంజయ్య, మోహన్,కల్పన,రేణుక,రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సమస్యను ఎదుర్కొంటున్న ప్రజలు

**కాగ్నా పంపుహౌస్ ద్వారా మీరు సరఫరా చేయాలి**

**మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సంగీత ఠాకూర్**





**అక్షర విజేత, తాండూరు :** తాండూరు పట్టణం లోని మున్సిపల్ పరిధి గాంధీనగర్ కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని మాజీ, కౌన్సిలర్ సంగీత అజయ్ సింగ్ ఠాకూర్ అన్నారు. మంగళవారం తాగునీటితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీ మహిళలతో కలిసి మాజీ, కౌన్సిలర్ సంగీత ఠాకూర్ మాట్లాడుతూ గత నాలుగైదు రోజులుగా మిషన్ భగీరథ తాగునీరు నిలిపిపోవడంతో తాగునీటి ఎద్దడి ఏర్పడిందన్నారు. మిషన్ భగీరథ తాగునీటి సరఫరాకు ప్రత్యామ్నాయంగా కాగ్నానది పంపుహౌస్ ఉన్నా అధికారులు దాని వినియోగంపై దృష్టిసారించడం లేదన్నారు. తాగునీటికి తాండూరు కాగ్నానది వరం లాంటిదని అన్నారు. ఈ పంపుహౌస్ మరమ్మత్తులకు గత కౌన్సిల్ లో నిధులు మంజూరు చేయడం జరిగిందని గుర్తుచేశారు. పైపులైన్ మరమ్మత్తులు చేయించడంలో అధికారులు నిర్లక్ష్యం వ వాంచారని ఆరోపించారు. పట్టణానికి చెంతనే కాగ్నానది ఉన్న ప్రజలకు తాగునీరు అందించడంలో నిర్లక్ష్యం వహించడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా అధికారులు మరమ్మత్తులపై దృష్టిసారించాలని, తాండూరు కాగ్నానది పంపుహౌస్ నుంచి ప్రజలకు తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా అవసరాలకు అనుగుణంగా నీరు సరఫరా చేయాలని అన్నారు. లేదంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.


# మూసీలో బట్టలు లేకుండా మహిళ డెడ్ బాడీ..

**మూడు రోజుల క్రితం మహిళను హత్య చేసి మూసి నదిలో పడేశారు**

**స్థానిక పరిసరాల్లో సీసీ ఫుటేజ్ పరిశీలిస్తాం**

**రాజేంద్రనగర్ ఇన్స్పెక్టర్**





**అక్షర విజేత రాజేంద్రనగర్ :** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి కిస్మత్ పూర్ లో దారుణ హత్య జరిగింది. మూడు రోజుల క్రితం మహిళను హత్య చేసి మూసి నదిలో పడేశారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందజేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. సంఘటనా స్థలానికి చేరుకున్న రాజేంద్రనగర్ ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో.. మహిళ మృతదేహంగా గుర్తించారు. మహిళా ఒంటిపై దుస్తులు లేకపోవడంతో హత్య చేసినట్టుగా గుర్తించారు. ఈ హత్యకు గల కారణాలపై రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. అతి త్వరలోనే ఈ హత్యకు గల నిందితులను అరెస్టు చేస్తామని తెలిపారు. రాజేంద్ర నగర్ ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో తెలిపిన వివరాల ప్రకారం..మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో కిస్మత్ పూర్ లో డెడ్ బాడీని చూసి స్థానికులు సమాచారం అందించారు. వెంటనే ఘటనస్థలికి చేరుకున్నాం డెడ్ బాడీని పోస్టుమార్టం నిమిత్తం తరలించాము. డెడ్ బాడీని మహిళా డెడ్ ఎక్కడో హత్య చేసి కిస్మత్ పురలో పడవేసినట్టుగా అనుమానిస్తున్నాం. డెడ్ బాడీ కుళ్ళిన స్థితిలో ఉంది. హత్య జరిగి రెండు మూడు రోజులు అయి ఉండవచ్చు. మృతురాలి వయసు 25 నుంచి 30 సంవత్సరాలలోపు ఉంటుందని భావిస్తున్నాం. డెడ్ బాడీ దొరికిన ప్రాంతానికి సమీపంలో సీసీ కెమెరాలు ఉన్నాయి వెరిఫై చేస్తున్నాం. మహిళపై అత్యాచారం చేసి హత్య చేసినట్టు అనుమానిస్తున్నాం. స్టేషన్లో ఉన్న మిస్సింగ్ కేసులను పరిశీలిస్తున్నాం. సమీప పోలీస్ స్టేషన్లలో ఏవైనా మిస్సింగ్ కేసులు ఉన్నాయా అని కూడా విచారిస్తాం. ఘటనా స్థలంలో క్లూస్, అలానే ఫింగర్ ప్రింట్స్ సేకరిస్తున్నాం. మృతురాలు ఎవరు.. ఆమెను హత్య చేసింది అన్నది ఎవరు? అన్నది త్వరలోనే తెలుస్తామని వెల్లడించారు. మృత దేహంపై బట్టలు లేకపోవడంతో రేప్ అండ్ మర్డర్గా పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న రాజేంద్రనగర్ పోలీసులు, క్లూస్ టీమ్ బృందాలు పలు ఆధారాలు స్వేకరిస్తున్నాయి. కిస్మత్ పూర్ బ్రిడ్జి కిందకి మహిళలను తీసుకొని వెళ్ళి అత్యాచారం చేసి ఆపై హత్య చేసినట్లు అనుమానిస్తున్న పోలీసులు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న రాజేంద్రనగర్ పోలీసులు.. స్థానిక పరిసరాల్లో సీసీ ఫుటేజ్ పరిశీలిస్తున్నారు.

# వృద్ధురాలిని గాయపర్చి ఆపై అత్యాచారం



**నిందితుడిని కఠినంగా శిక్షించాలి అని స్థానిక ప్రజల డిమాండ్.**

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** యాచక వృద్ధురాలిపై గుర్తుతెలియని వ్యక్తి అత్యాచారానికి పాల్పడిన ఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇబ్రహీంపట్నం సిఐ మహేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... గత రోజుల క్రితం గుర్తుతెలియని యాచక వృద్ధురాలు (55 సంవత్సరాలు) బిక్షాటన చేస్తూ రాత్రివేళ సాగర్ రహదారిపై, ఆర్టీసీ దుకాణ సముదాయాల వద్ద సేద తీర్చుకుంటుండగా.. సోమవారం రాత్రి 2 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తి (40 సంవత్సరాలు) వృద్ధురాలిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. దీంతో ప్రతిఘటించిన వృద్ధురాలి తలకు గాయాలవడంతో పోలీసుల ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. బాధితురాలిని అబ్దుల్లాపూర్మెట్ లోని ఆలేటి ఆశ్రమంలో చేర్పించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మహేందర్ రెడ్డి తెలిపారు. ఇబ్రహీంపట్నం ప్రాంత ప్రజలు ఇలాంటి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి!





**ఎంపీఓ ఉపేందర్**

**అక్షరవిజేత మామడ:** మండలంలోని పొన్కల్ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను మంగళవారం రోజున ఎంపీవో ఉపేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్లు నిర్మించుకుంటున్న వారికి దశలవారీగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని తెలిపారు. మంజూరైన ఇండ్లు కనీసం బేస్మెంట్ లెవల్ కి చేరాలని, ఏవైనా సమస్యలు ఉంటే వాటిని అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎంపీఓ బాధ్యతలు చేపట్టి మొదటిసారిగా గ్రామానికి వచ్చిన సందర్భంగా సిబ్బంది ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో గణేశ నవదుర్గా మండలి త్రిశక్తి ఆలయ సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గా శరన్నవరాత్రోత్సవ కరపత్రం ఆవిష్కరణ



**అక్షరవిజేత, కోరుట్ల ప్రతినిధి:** కోరుట్ల పట్టణంలోని గణేశ నవదుర్గా మండలి త్రిశక్తి ఆలయ సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గా శరన్నవరాత్రోత్సవ కరపత్రం ఆవిష్కరణ చేసిన మండలి సభ్యులు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేవి నవరాత్రులు అత్యంత వైభవంగా జరుపుకోవాలని భక్తులు ప్రతి ఒక్కరు దేవి నవరాత్రులు విజయవంతం చేయాలని వారు కోరారు. గణేష నవదుర్గా మండలి త్రిశక్తి ఆలయ సేవాసమితి అధ్యక్షులు కటుకం గణేష్ ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్ లు మాట్లాడుతూ దుర్గా శరన్నవరాత్రోత్సవాలు తేదీ 22-09-2025 రోజున ప్రారంభమై తేదీ 002-10-2025 రోజున ముగింపు అవుతాయని వారు తెలిపారు. తేదీ 26- 9- 2025 శుక్రవారం రోజున పంచమి బోనాలు నిర్వహిస్తామని, శనివారం రోజున లక్ష గాజుల అర్చన ఉంటుందని, సోమవారం రోజున సరస్వతి పూజ సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసం, ఉంటాయని, అలాగే మంగళవారం రోజున దుర్గాష్టమి సందర్భంగా చండి హవనం, లక్ష పుష్పార్చన అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు.

# క్యాన్సర్ బాధిత స్నేహితునికి రూ 5,11,000ల సాయం అందించిన పూర్వ స్నేహితులు

**సరస్వతి విద్యా నిలయం 1985 86 పూర్వ విద్యార్థుల దాతృత్వం**



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సరస్వతి విద్యా నిలయం 1985 - 86 బ్యాచ్ పూర్వ విద్యార్థులు క్యాన్సర్ తో బాధపడుతున్న మిత్రుడికి అండగా నిలిచి సమాజానికి మంచి సందేశాన్ని ఇచ్చారు. 40 సంవత్సరాల తర్వాత ఇటీవల కలుసుకున్న ఆనాటి పూర్వ విద్యార్థులంతా ఆనందంగా ఆడి పాడి ఉత్సాహంగా గడిపారు. అంతలోనే తమ స్నేహితుడు బోనగిరి శ్రీనివాస్ కష్టాల్లో ఉన్నాడని క్యాన్సర్ తో సంవత్సరకాలంగా బాధపడుతున్నాడని తెలుసుకొన్నారు. విషయం వారి దృష్టికి వచ్చిన మూడు రోజుల్లోనే ఇండియాతో పాటు అమెరికాలో స్థిరపడిన స్నేహితులంతా కలసి బాధిత స్నేహితుడికి అండగా నిలిచేందుకు రూ 5,11, 000 ల ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ దాతృత్వం చాటుకున్నారు. స్నేహితుని కలసి పరామర్శించి ఆర్థిక సహాయం అందించి త్వరగా కోలుకోవాలని ఇంకా తమ వంతు సహాయం ఏదైనా చేస్తామని ధైర్యం చెప్పి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మిత్రులు జి. రమేష్, ఏ. అంజు, ఏ. కృపాకర్, జి. కేశవ్, కె. సురేందర్ రెడ్డి, వి. భరద్వాజ్. ఎంపీపీ. సురేష్, పి శ్రీనివాస్, కెనావ్. ప్రకాష్,కె. శ్రీనివాస్,టీ. రమేష్, జి. వీరాస్వామి, వి శ్రీనివాస్, ఆర్ రఘు, టీ. రామకృష్ణ, టీ శ్యామ్ ప్రసాద్, ఎన్. రవిచంద్ర, జి. సురేషరెడ్డి, రాజశేఖర్, ఎం. అనిత, కె. నీవేధిత, వి. పద్మ, జి. సవిత, రమాదేవి, కవిత, శ్రీలత, శోభ, సుచరిత. శుభ, ఎన్.ఆర్.ఐ మిత్రులు సిహెచ్ రమేష్, వి జగన్, పి శ్రీనివాస్, పి.వెంకటరమణారెడ్డి,వి శ్రీకాంత్, టీ సునీత లు ఉన్నారు.

# ప్రమాదల నివారణకు రోడ్ల పై గుంతలు, మరియు పిచ్చి మొక్కలను తొలగించిన పోలీస్ అధికారులు



**అక్షర విజేత కేసముద్రం :** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ IPS ఆదేశాలమేరకు మహబూబాబాద్ జిల్లా పరిధిలో ఉన్న ప్రధాన రహదారుల్లో ఏర్పడిన క్రాక్స్, గుంతలను మట్టితో పూడ్చి, రోడ్డు ఇరువైపులా పెరిగి అడ్డుగా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించిడం జరిగింది. జాతీయ ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలు ప్రమాదాలకు నిలయంగా మారడం తో మహబూబాబాద్ జిల్లా పోలీస్ యంత్రాంగం రంగంలోకి దిగి గుంతలు పుడ్చే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మహబూబాబాద్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సరవయ్య ఎస్. ఐ నరేష్ మరియు సిబ్బంది తాళ్లపూసపల్లి నుండి కేసముద్రం వరకు రోడ్డు క్లియర్ చేయడం జరిగింది.

# ఎమ్మార్వో శ్రవణ్ కుమార్ కు బిజెపి గజ్వేల్ మండల శాఖ తరపున ఘన సన్మానం



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఎమ్మార్వో శ్రవణ్ కుమార్ జన్మదినం సందర్భంగా మంగళవారం వారిని గజ్వేల్ ఐఓసీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ గజ్వేల్ మండల అధ్యక్షుడు పంజాల అశోక్ గౌడ్,గజ్వేల్ మండల ప్రధాన కార్యదర్శి బారు అరవింద్, ఉపాధ్యక్షులు భినమైన ప్రభాకర్, శాతం స్వామి,మండల నాయకులు మురాడి లక్ష్మణ్, గడ్డం నవీన్, పొట్టి లక్ష్మణ్ ఈ సందర్భంగా పంజాల అశోక్ గౌడ్ మాట్లాడుతూ నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ ప్రజలకు విశేష సేవలు అందిస్తూ ప్రభుత్వ అధికారిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఎమ్మార్వో శ్రవణ్ కుమార్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకుంటున్నాం

# స్మోక్ గన్ తో స్మోక్ చేయించిన 19వ డివిజన్ కార్పొరేటర్



**అక్షర విజేత ఖమ్మం టౌన్:-** 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ దగ్గర ఉండి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నివారణకు స్మోక్ గన్ తో డివిజన్ లో స్మోక్ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జవాన్ నాగరాజు, పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య, మున్సిపల్ సిబ్బంది నరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా హాస్టళ లో విద్యార్థులు ఇబ్బందులు ఆర్డీవోకు వినతిపత్రం అందజేత



**అక్షర విజేత. దేవరకొండ :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేవరకొండ నియోజకవర్గంలో ఉన్నటువంటి కస్తూర్బా పాఠశాలలో ఇతర హాస్టల్స్ లో సరైన ఆహారం మెనూ ప్రకారం పాటించకపోవడం, విద్య విషయంలో సరైన సమయపాలన పాటించకపోవడం నాణ్యమైన విద్య అందించకపోవడం వలన విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చందంపేట కస్తూర్బా పాఠశాలలో సరియైన సమయపాలన నాణ్యమైన విద్యా బోధన సరైనటువంటి మెనూ పాటించకపోవడం వల్ల పూర్తిగా నిర్లక్ష్య వైఖరి అవలంబించడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సామాజికవేత్త బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆర్డీవోకు వినతి పత్రం అందిస్తూ ఆవేదనని వ్యక్తపరిచారు. పాఠశాలలు హాస్టల్లపై తక్షణమే తనిఖీ నిర్వహించి విద్యార్థులకు సరైనటువంటి నిబంధనల ప్రకారం ఆహారం అందిస్తూ సరియైన విద్యా బోధనను అందించగలరని, లేని పక్షంలో బారిఎత్తున ఉద్యమం చేయడానికి కూడా సిద్ధమేనని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరికుప్పల ఆర్మీ శ్రీను, గడ్డం బిక్షమయ్య , రెడ్డి కోటేశ్వరరావు, దామెర శ్యామ్సన్, పెరికేటి శ్రీనివాస్ చారి, జక్కుల అంజి, మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణి

### 184 షాదీముబారక్,92 కల్యాణ లక్ష్మి, మొత్తం 276 చెక్కులను ఆడబిడ్డలకు

### రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**అక్షర విజేత రాజేంద్రనగర్ :** పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లు ఘనంగా జరిపించేందుకు కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు వరంగా మారాయని స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయం వద్ద రాజేంద్రనగర్ మండలంలోని లబ్దిదారులకు 184 షాదీముబారక్,92 కల్యాణ లక్ష్మి, మొత్తం 276 చెక్కులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకొని ఆర్థికంగా లబ్ధిపొందాలన్నారు. పేదింటి యువతుల వివాహానికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ఎంతో లబ్ధిచేకూరుస్తున్నాయన్నారు.అన్ని వర్గాల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పార్టీ నాయకులు లబ్ధిదారులు, తహసీల్దార్,రాములు,సిబ్బంది ఉన్నారు.

# శివ భక్త మార్కండేయ ఆలయంలో చోరీ



**అక్షరవిజేత,గాంధారి :** గాంధారి మండల కేంద్రంలో గల శివ భక్త మార్కండేయ ఆలయ ఆవరణంలో వరండా వద్ద గత 20 రోజుల క్రితం పెట్టిన హుండీ ని గుర్తు తెలియని వ్యక్తి పగలగొట్టి దాంట్లో గల దాదాపు 3 వేల రూపాయల నగదు ను దొంగిలించుకుని పోయినాడు. ఆలయ కమిటీ మెంబర్ గుంటుక అశోక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనది. అలాగే గాంధారి గ్రామంలో ఒక బైకు కూడా దొంగతనం జరిగినది.

# కలిసి నడుద్దాం రండి

### జపానీయుల 100 ఏళ్ల ఆరోగ్య రహస్యం ఇదే

### సుఖసంతోషాలకు డబ్బు కాదు ఆర్యోగం కావాలి: కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి





**అక్షర విజేత మహేశ్వరం :** తుక్కుగూడ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకుల 2 కి. మీ. నడక. ఆరోగ్యమే మహాభాగ్యమని పెద్దలు ఊరికే అనలేదని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి,అన్నారు. ఉదయం నడక, వ్యాయామంతో వందేళ్ల ఆయుషును సొంత చేసుకోవచ్చని లక్ష్మారెడ్డి తెలిపారు. తుక్కుగూడ కార్యాలయానికి వచ్చిన నాయకులను చూసి మెయిన్ గేట్ వద్దే కారు దిగారు. అందరం కలిసి నడుద్దాం. ఆరోగ్యాన్ని కాపాడుకుందాం అంటూ వేగంగా నడకను ప్రారంభించారు కేఎల్ఆర్. అందరూ కార్లు పక్కన పెట్టి ఆఫీసు వరకు 2.కి.మీ వరకు అడుగులు వేశారు. ఈ సందర్భంగా కిచ్చెన్నగారు మాట్లాడుతూ.మనం తిన్న ఆహారం త్వరగా జీర్ణమవటం, మన ఒంట్లో క్యాలరీల కొవ్వును కరిగించుకోవాలంటే ఉదయం - సాయంత్రం వ్యాయామం లేదా నడక ముఖ్యమన్నారు. జపానీయులు 100 ఏళ్లకు పైగా బతకడానికి కారణం ఆహారం, ఆరోగ్యం, వ్యాయామం అన్నారు. పని ఒత్తిడి, ఉరుకుల పరుగుల ప్రస్తుత జీవితంలో.. చిన్నారులు సైతం ఒబెసిటీతో బాధపడటం, అనారోగ్యాలకు గురికాకుండా ఉండాలంటే వయస్సుతో సంబంధం లేకుండా ఎక్స్ ర్ సైజులు, వామప్స్ తప్పకుండా ఒక గంట పాటు చేసి... పోషకాహారం తీసుకోవాలని కేఎల్ఆర్ సూచించారు.ఆరోగ్యమేమహాభాగ్యం

# అంబులెన్స్ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన 108 పీఎం మరియు ఈఎంఈ



**అక్షర విజేత అదిలాబాద్ టౌన్:** ఆదిలాబాద్ జిల్లా జైనాథ్ హెడ్ క్వార్టర్ లొకేషన్ లోని 108 అంబులెన్స్ ని మంగళవారం రిమ్స్ హాస్పిటల్లో పీఎం సామ్రాట్ సర్ ఈఎంఈ రాజశేఖర్ ఫయాజ్ లు ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆన్ డ్యూటీ లో ఉన్న 108 సిబ్బంది ఈఎంటి సంతోష్ పైలట్ అజీమ్ లను తగు సలహాలు ఇస్తూ మంచి సేవలు అందించాల్సిందిగా తగు సూచనలు ఇచ్చారు. ఇందులో భాగంగా మెడిసిన్ మరియు రికార్డు వెహికల్ కండిషన్ తదితర రికార్డు లను పరిశీలించారు.

# సామాజికవేత్త రామకృష్ణ ఘనంగా జన్మదిన వేడుకలు



**అక్షర విజేత వరంగల్ ప్రతినిధి :** వరంగల్ నగరంలో సామాజిక వేత రామకృష్ణ జన్మదిన పురస్కరించుకొని సామాజిక కార్యక్రమాల్లో ముందుండి రక్తదానం విషయాల్లో ముందుండి నడిపించే వ్యక్తిగా పేర్కొందినవాడు. పత్రికా రంగంలో వార్తలు రాయగలిగిన వ్యక్తిగా పేరు ఈ సందర్భంగా రంగురవి మాట్లాడుతూ ఇలాంటి ఎన్నోబాలులకు పండ్లు వృద్ధాశ్రమంలో నెలవారీ సరుకులు ఇచ్చినారు ఆయనే సేవలు రంగురవి కొనియాడారు ఈ కార్యక్రమంలో రంగు రవీందర్ రామ భాస్కర్ భాయ్ కురుపులు రాము సరస మనోజ్ అస్లాం తదితరులు పాల్గొన్నారు

# బాధితులకు సీఎంర్ఫ్ చెక్కులు పంపిణీ





**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం డబ్లుగూడ గ్రామం లో గ్రామ శాఖ అధ్యక్షులు బొర్రా దయాకర్ ఆధ్వర్యంలో 2 చెక్కుల పంపిణీ కార్యక్రమం అల్వాల రాజు,అల్వాల బాల్రాజ్ఇవ్వడం జరిగినది పేదలకు కార్పొరేట్ వైద్యం అందించే లక్ష్యంతో ఆరోగ్యశ్రీని నాటి వైఎస్ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. అదే వైద్య సేవలను నేటి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తూ... చికిత్సకు అయ్యే ఖర్చులను రూ.10 లక్షలకు పెంచింది. అత్యవసర ఆరోగ్య చికిత్సలు చేయించుకున్నమధ్య, పేద తరగతికి సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరంగా మారింది. మహేశ్వరం నియోజకవర్గంలో ఇవాళ డబ్లుగూడ గ్రామం లో 2 చెక్కులను రోగులు, వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నేతల సమక్షంలో ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ఆరోగ్యం బాగు చేసుకునేందుకు అనేక మంది పేదలు ఉన్న ఆస్తులు, బంగారం అమ్ముకోవటం, తనఖా పెట్టడం లాంటి పనులు చేస్తున్నారని కేఎల్ఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందించే ముఖ్యమంత్రి సహాయ నిధి డబ్బులు రోగులకు కొంత ఉపసమనం కలిస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. జబ్బు బారిన పడి ఇంటికి వచ్చిన రోగుల కుటుంబాల్లో సీఎంర్ఫ్ సాంత్వన చేకూర్చుతుందని లబ్ధిదారులు, రోగుల కుటుంబ సభ్యులు ఆనందం వక్తం చేస్తున్నారు. వైద్య సేవలకు అందించే సీఎంర్ఫ్ అప్లై చేసేందుకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసిన కిచ్చెన్నగారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో డబ్లుగూడ గ్రామ శాఖ అధ్యక్షులు బొర్రా దయాకర్ మరియు మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల యాదయ్య,ఇంద్రమ్మ కమ్మటి అధ్యక్షులు,బొర్రా జనార్ధన్,కిషన్,బొగ్గని యాదయ్య,కర్ణం జంగయ్య,ఆవుల రాఘవేందర్,మండల రవీందర్,మాణిక్యమ్మ గూడా గ్రామ శాఖ అధ్యక్షులు వద్దేమోని దావీదు,మరియు మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్,మరియు గ్రామ పెద్దలు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీల ఆవేదనకు నేను స్వరం - బర్క కృష్ణలి

### బర్క కృష్ణ జోష్ నింపిన ప్రసంగం

### బీసీల భవిష్యత్తు నిర్ణయం

### నిజమైన నాయకుడిగా గుర్తింపు



**అక్షర విజేత షాబాద్ :** షాబాద్ మండలంలోని మక్తగూడ గ్రామంలో బీసీ సేన గ్రామ కమిటీ ఎన్నికలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి హాజరైన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ బీసీ సేన కార్యకర్తల్లో ఆవేశం, ఉత్సాహం నింపుతూ, సభా వేదికను ఉగ్రూతలూగించారు.

తన జ్వలంత ప్రసంగంలో బర్క కృష్ణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను తీవ్రంగా హెచ్చరించారు. "జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కేటాయించకపోతే బీసీలు ఇక మౌనంగా ఉండరు. ఉద్యమాల జ్వాలలు రగులుతాయి. అవసరమైతే రాష్ట్రాన్ని కుదిపేస్తాం. బీసీల ఆవేదనకు నేను స్వరం. బీసీల హక్కుల కోసం నా ప్రాణం అర్పించడానికి సిద్ధంగా ఉన్నాను. బీసీలకు రాజకీయారం వచ్చే వరకు మా పోరాటం ఆగదు" అని బర్క కృష్ణ గర్జించారు. "గత 42 ఏళ్లుగా ఆర్. కృష్ణన్న చేసిన పోరాటమే బీసీ సేనకు బలం. ప్రతి బీసీ గళం వినిపించే వరకు నా ఊపిరి ఆగదు. బీసీలు అణగారినవారు కాదు, రేపటి ఈ రాష్ట్ర భవిష్యత్తు బీసీలదే. నిజమైన శాసనాధికారమే మన బలమని నేను స్పష్టం చేస్తున్నాను" అని ఆయన ఘాటుగా ప్రకటించారు. బర్క కృష్ణ ప్రసంగంతో సభలో విద్యుద్వేగం చెలరేగింది. ప్రజలు "జై బీసీ సేన" నినాదాలతో సభా ప్రాంగణాన్ని మార్మోగించారు. గ్రామస్తులు, కార్యకర్తలు ఒకే స్వరంతో ఆయనను తమ నిజమైన నాయకుడిగా గుర్తించి సంఘీభావం ప్రకటించారు. తరువాత బర్క కృష్ణే నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడిగా పత్తి శంకర్, ఉపాధ్యక్షుడిగా కాషనోళ్ల శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా గోవుల అంజయ్య, కోశాధికారిగా మిద్దెంగుల నరసింహులు, ప్రచార కార్యదర్శిగా పత్తి ప్రవీణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. కొత్త కమిటీ బాధ్యతలు చేపట్టడంతో గ్రామంలో ఉత్సాహ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో పాలమాకుల ఆనంద్, తిరుపతి రాజేందర్ గౌడ్, కే. యాదగిరి, చంద్రశేఖర్ చారి, మాధవా చారి, మహేందర్, లింగం, ప్రసాద్, బోకుల మల్లేష్, సత్యనారాయణ చారి, భూషణ్ చారి, శ్రీశైలం తదితర నాయకులు పాల్గొన్నారు. గ్రామస్థులు భారీ ఎత్తున హాజరై బర్క కృష్ణకు మద్దతుగా నినాదాలు చేస్తూ సభను విజయవంతం చేశారు.

# స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలు ప్రారంభించిన కొప్పుల వేణారెడ్డి







### విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సూర్యాపేట నియోజకవర్గ స్థాయి - కబడ్డీ క్రీడోత్సవాలు టోర్నమెంట్ మరియు సెలక్షన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే కెరీర్ ఉజ్వలంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి. అంజద్ అలి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ నాయుడు, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్ గౌడ్, పట్టణ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల రాంబాబు, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ మందాడి కిరణ్, జిల్లా పరిషత్ పాఠశాల సిబ్బంది, ఫిజికల్ డైరెక్టర్లు, ఫిజికల్ ట్రైనర్లు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మెడికవర్ హాస్పిటల్స్ సికింద్రాబాద్‌లో 300 పడకల ఆధునిక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** యూరప్‌లోని అతిపెద్ద హెల్త్‌కేర్ గ్రూపులలో ఒకటి గా ప్రపంచవ్యాప్తంగా 12 దేశాలలో కార్యకలాపాలు నిర్వహిస్తూ అత్యంత గౌరవనీయమైన హెల్త్‌కేర్ బ్రాండ్ గా గుర్తింపు పొందటంతో పాటుగా హాస్పిటల్స్ తో భారతదేశంలో ప్రముఖ హాస్పిటల్స్ చైన్ గా గుర్తింపు పొందిన మెడికవర్ హాస్పిటల్స్ ఇప్పుడు నగర వాసుల కోసం తమ 24 వ హాస్పిటల్ 300 పడకల వైద్య సేవలను సికింద్రాబాద్ కి విస్తరించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర బొగ్గు గనుల మంత్రి జి. కిషన్ రెడ్డి, కేంద్ర హోమ్ వ్యవహారాల మంత్రి బండి సంజయ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరికీ నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో, మెడికవర్ హాస్పిటల్స్ సికింద్రాబాద్‌లో తమ 24 వ నూతన ఆస్పత్రిని ప్రారంభించడం చాల అభినందనీయం, ప్రజలందరికీ ప్రాథమిక వైద్యం నుంచి అత్యాధునిక చికిత్సల వరకు సమానంగా అందించాలని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించిన ఈ యొక్క మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి మరియు అత్యాధునిక వైద్య పరికరాలు, నిష్ణాతులైన వైద్య బృందం కలిగిన ఈ హాస్పిటల్ రోగులకు నాణ్యమైన చికిత్స అందించాలని అన్నారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ సాధారణ ప్రజలు కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన చికిత్స పొందగలిగే అవకాశం కల్పించడం ఎంతో గొప్ప విషయం. మెడికవర్ వైద్యులు సేవా దృక్పథంతో పని చేసి, సమాజంలో విశ్వాసాన్ని పెంచుతారని నాకు నమ్మకం ఉంది అని అన్నారు. మెడికవర్ హాస్పిటల్స్ ఇండియా చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి. అనిల్ కృష్ణ మాట్లాడుతూ భారత దేశంలో అగ్రగామి మల్టీనేషనల్ హాస్పిటల్ చైన్ గా ప్రస్తుతం 24 హాస్పిటల్స్ ని మేము ప్రారంభిస్తున్నందుకు సంతోషిస్తున్నాము. ప్రతి సంవత్సరం లక్షలాదిమందికి ఖచ్చితమైన వైద్య సేవలను అందిస్తున్నాము. రోగి కేంద్రీకృత ఆరోగ్య సంరక్షణ పరంగా అత్యున్నత ప్రమాణాలను అనుసరించే మెడికవర్ హాస్పిటల్స్ అందుబాటు ధరల్లో ఖచ్చితమైన చికిత్సను అందించటంలో దేశవ్యాప్తంగా తన ప్రత్యేకతను నిలుపుకుంది. అత్యాధునిక సాంకేతికత తో అత్యున్నత నైపుణ్యం మిళితం చేసి ఇక్కడ అందించే వైద్య సేవలు ఎంతోమందికి నూతన జీవితాన్ని అందిస్తాయి. అత్యంత నిష్ణాతులైన 40 మందికి పైగా డాక్టర్ల తో పాటుగా ప్రపంచస్థాయి సదుపాయాలు ఇక్కడ అందుబాటులో ఉంటాయి అని అన్నారు. తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్,తెలంగాణా తో పాటుగా మహారాష్ట్ర, కర్ణాటక లలో కూడా మెడికవర్ కార్యకలాపాలు నిర్వహిస్తుందని త్వరలోనే మరిన్ని రాష్ట్రాలకు విస్తరించనున్నాం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ల కొంతం దీపిక, సుచరిత తదితరులు పాల్గొన్నారు.

# రాచరిక పాలన రద్దుకై జరిగిన ప్రజా పోరాటానికి మతరంగు పుయ్యవద్దు

### సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య





**అక్షర విజేత మహేశ్వరం :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాలు సభ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహేశ్వరం నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో కందుకూరు మండలం టంకరి రామ్ రెడ్డి,గార్డెన్ లో వార్షికోత్సవ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభకు అధ్యక్షతగా కందుకూరు మండల కార్యదర్శి కొమ్మ గళ్ళ రాజు,నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై మాట్లాడుతూ నిజాం ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఫ్యూడల్ ప్రభువు లాంటి దోపిడీ దారులకు కు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం. మాతృభాష కోసం, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, మట్టి మనుషులు చేసిన తిరుగుబాటు దిక్కర స్వరం బాంచన్ దొర కాల్మొక్త,అన్న వ్యక్తి మనిషి దొర ఏందీ రో నీ దొరతనం ఏందిరో అంటూ బంధువులు పట్టిన కమ్యూనిస్టు పోరాటమిది. హైదరాబాద్ సంస్థానం రాజు ముస్లిం అయినప్పటికీ జమీందారులు జాగీర్ దారులు, భూస్వాములు దాదాపు 90 శాతం హిందువులే నిజాం నవాబుకు గులాములుగా వ్యవహరించడమే గాక నిజాముకు మించిన దౌర్జన్యాలతో అనేక మందిని ఊచకోత కోయడం మహిళలను వస్త్రాలుగా లేకుండా ఊరేగింపులుగా చేయడం, బతుకమ్మలు ఆడించడం,మానభంగాలు చేయడం వంటి క్రూరమైన నేరాలను చేసిన జమీందారులు జాగీర్దారులు, దేశముకులలో హిందువులు ఉన్నారు. ముస్లింలు ఉన్నారు. ఇదే విధంగా నిజాం రాజు ముస్లిం అయినప్పటికీ పేద ముస్లింల జీవితాలలో ఎటువంటి మార్పు లేదు తెలంగాణ భూస్వామ్యం ముస్లింలు కేవలం 2000 కుటుంబాలే కాగా పేద ముస్లింలు లక్షలాదిమంది ఉన్నారు. ఇందులో 20 లక్షల మంది హైదరాబాద్ నగరంలో కడుపేదరికంలో ఉండేవారు. ఈరోజు ఈ పోరాటం తోటి ఎలాంటి సంబంధం లేని బిజెపి ఆర్ఎస్ఎస్ ఈ పోరాటాన్ని మత ఉన్మాదంగా మతోన్మాదంగా హిందూ ముస్లిం చరిత్రగా చరిత్రను వక్రీకరిస్తున్నారు. ఇదే బిజెపి ఆర్ఎస్ఎస్ ఈనాడు స్వతంత్ర ఉద్యమంలో కూడా పాల్గొనలేదు, తెలంగాణ సాయుధ పోరాటం లో ఆర్ఎస్ఎస్ ఊసే లేదు దీన్ని బట్టి మనం అర్థం చేసుకోవాలని ప్రజలు నిరంతరం చైతన్యవంతంగా ఉండాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బీ దత్తు నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు పల్నాటి యాదయ్య మహేశ్వర%శీ% మండల కార్యదర్శి పి దేవేంద్ర గౌడ్, సభలో ప్రసంగించారు ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల సహాయ కార్యదర్శి బ్రహ్మచారి, రవి, అంజి, శివ రాకేష్ రమేష్ సుగుణమ్మ దేవమ్మ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు,అభినందనలతో. కొమగల రాజు, సిపిఐ కందుకూరు మండల కార్యదర్శి

## ఇండిగో బంపర్ ఆఫర్.. బస్ ఛార్జీ ధరకే ఫ్లైట్‌టికెట్..ధర తెలిస్తే ఎగిరిగంతేస్తారు!




విమానంలో ప్రయాణించాలనుకునే ప్రయాణికులకు ఇండిగో సంస్థ గుడ్‌న్యూస్ చెప్పింది. అత్యంత తక్కువ ధరకే ఫ్లైట్ జర్నీని అందిచేందుకు నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగానే తమ ప్రయాణికుల కోసం ప్రత్యేక మాన్‌సూన్ సేల్ ను ప్రకటించింది. ఈ సేల్‌లో దేశీయ విమాన ప్రారంభ టికెట్ ధరను రూ.1499లకే అందించనుంది. ప్రతి ఒక్కరికి విమానం ఎక్కాలి, అందులో ప్రయాణించాలనే కోరిక ఉంటుంది. కానీ తమ ఆర్థిక, పరిస్థితులు, అధికంగా ఉండే విమాన టికెట్ల ధరల కారణంగా వారి కోరికలను అక్కడే వదిలేసుకుంటారు. అయితే ఇలాంటి వారి కోసమే ఇండిగో విమానయాన సంస్థ ఒక ప్రత్యేక ఆఫర్ తీసుకొచ్చింది. ఈ ఆఫర్ ద్వారా విమానంలో ప్రయాణించాలనుకునే ప్రయాణికులకు అత్యంత తక్కువ ధరలకు ఫ్లైట్ జర్నీని అందించనుంది. ఇందులో భాగంగానే ఇండిగో సంస్థ తన ప్రయాణికుల కోసం ప్రత్యేక మాన్‌సూన్ సేల్‌ను ప్రకటించింది. ఈ సేల్‌లో దేశీయ విమానయాన ప్రారంభ టిక్కెట్ ధరను రూ. 1,499కే అందించనుంది. ఇక విదేశాలకు ప్రయాణించే విమాన ప్రారంభ టిక్కెట్ ధరను రూ. 4,399 పేర్కొంది. తక్కువ ధరలో ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి ఈ ఆఫర్ ఒక సువర్ణావకాశమని ఇండిగో సంస్థ తెలిపింది

**ఇండిగో మాన్‌సూన్ సేల్ వివరాలు..**

ఈ ప్రత్యేక మాన్‌సూన్ సేల్ జూలై 15 నుండి ప్రారంభమై.. జూలై 18 వరకు అందుబాటులో ఉంటుంది. ఈ మాన్‌సూన్‌లో టికెట్లు కొనుగోలు చేసిన ప్రయాణికులు జూలై 22 నుంచి సెప్టెంబర్ 21 మధ్య ప్రయాణాలు సాగించవచ్చు. అయితే ఇండిగో సంస్థ టిక్కెట్లతో పాటు మరిన్ని ఆఫర్లను కూడా ప్రకటించింది. ఇందులో ప్రయాణికులు ఎక్స్ట్రా లెగ్‌రూమ్ సౌకర్యం కోసం 'ఇండిగో స్ట్రెచ్'ను రూ. 9,999 నుండి అప్‌గ్రేడ్ చేసుకునే అవకాశాన్ని కల్పించింది.

**ఇండిగో ఇతర ఆఫర్లు కూడా చూడండి.**

అంతేకాకుండా డొమెస్టిక్, అంతర్జాతీయ ప్రయాణాలకు ప్రీ-పెయిడ్ ఎక్స్ట్రా లగేజీపై 50 శాతం వరకు తగ్గింపు ప్రకటించింది. దేశీయ విమానాల్లో ఎక్స్ట్రా లెగ్‌రూమ్ ఉన్న ఎక్స్‌ఎల్ సీట్లును రూ. 500 (అదనంగా) నుంచే అందుబాటులోకి తీసుకొచ్చింది. దీనితో పాటు అదనంగా, ఎంపిక మార్గాల్లో 6% ఫ్రైమ్, 6% సీట్ సేవలకు 30 శాతం వరకు తగ్గింపును అందిస్తోంది. ఈ మాన్‌సూన్ సేల్ ఆఫర్లను ఇండిగో విమానయాన సంస్థ అధికారిక వెబ్‌సైట్, లేదా మొబైల్ యాప్, టిక్కెట్ కౌంటర్ల ద్వారా బుక్ చేసుకోవచ్చని తెలిపింది. ఈ సేల్‌తో ప్రయాణికులకు తక్కువ ఖర్చుతో మెరుగైన ప్రయాణాన్ని ఇండిగో సంస్థ అందించనుంది.

## ఇక ఈ పొరపాట్లు చేస్తే ఫాస్టాగ్‌లు బ్లాక్‌లిస్ట్‌లోకి.. NHAI సంచలన నిర్ణయం




వాహన యజమానులు తమ ఫాస్ట్‌ట్యాగ్‌లను విండ్‌స్క్రీన్‌పై సరిగ్గా అతికించకపోవడం వల్ల టోల్ బూత్‌ల వద్ద రద్దీ, తప్పు ఛార్జ్‌బ్యాక్‌లు, టోలింగ్ వ్యవస్థను దుర్వినియోగం చేయడం మొదలైన వాటి ద్వారా ఇది మొత్తం టోలింగ్ వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. దీంతో.. చాలా మంది వాహనాలు టోల్‌గేట్ వద్దకు రాగానే ఫాస్టాగ్ పని చేయవు. ఫాస్ట్ ట్యాగ్ మీ కారు విండ్ స్క్రీన్ కు అతికించారా? లేదా అనేది నిర్ధారించుకోవాలి. మీరు హైవే టోల్ బూత్ లకు వెళ్ళినప్పుడు స్కానింగ్ చేస్తున్నప్పుడు ఫాస్టాగ్ సరిగ్గా పని చేయకుంటే ఇబ్బందులు తలెత్తుతాయి. అలాంటి ఫాస్ట్‌ట్యాగ్‌లను బ్లాక్ లిస్ట్‌లో చేర్చనున్నారు అధికారులు. ప్రభుత్వం అలాంటి నియమాన్ని రూపొందించింది. ఇటీవల విడుదల చేసిన పత్రికా ప్రకటన ప్రకారం, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా వదులుగా ఉన్న ఫాస్ట్ ట్యాగ్ లను బ్లాక్ లిస్ట్ చేయాలని నిర్ణయించింది. సాధారణంగా వాహనదారులు తమ ఫాస్టాగ్ లను వాహన విండ్‌షీల్డ్‌లపై అతికించాల్సి ఉంటుంది. దీంతో టోల్‌ప్లాజాల వద్ద ఉన్న స్కానర్లు వాటిని స్కాన్ చేసేందుకు వీలుంటుంది. కానీ, కొందరు ఉద్దేశపూర్వకంగా ఫాస్టాగ్‌లను అతికించట్లేదని గుర్తించారు అధికారులు. టోల్ గేట్లు వచ్చినప్పుడు పర్సులో నుంచి తీసి చూపిస్తున్నారు. ఇలాంటి వాటినే 'లూజ్ ఫాస్టాగ్'గా పిలుస్తారు. ఇలాంటి యూజర్ల వల్ల టోల్ పాస్ నిర్వహణ సమస్యగా మారుతోందని, ప్లాజాల వద్ద రద్దీ పెరుగుతోందని ఎన్‌హెచ్ఏఐ తెలిపింది. అంతేగాక, కొందరు టోలింగ్ వ్యవస్థను దుర్వినియోగం చేసేందుకు యత్నిస్తున్నట్లు పేర్కొంది.

## రైలు ప్రయాణికులకు శుభవార్త.. జనరల్ బోగీలపై రైల్వే సంచలన నిర్ణయం.. ఇక కష్టాలకు చెక్



ఈ నియమం అన్ని కోచ్‌లకు ఖచ్చితంగా వర్తిస్తుందని రైల్వే అధికారులు స్పష్టం చేశారు. టిక్కెట్ల సంఖ్య పరిమితంగా ఉంటుంది కాబట్టి, ప్రయాణికులు తమ ప్రయాణాన్ని ముందుగానే ప్లాన్ చేసుకోవాలని సూచించారు. ఈ ఏర్పాటు ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలను అందించడమే కాకుండా.. రైళ్లలో సీట్ల విషయంలో రైల్వే మంత్రిత్వ శాఖ త్వరలో ఒక పెద్ద నిర్ణయం తీసుకోవచ్చు. ప్రతి అన్‌రిజర్వ్ కోచ్‌లో 150 టిక్కెట్లను మాత్రమే జారీ చేసే పథకంపై రైల్వేలు కృషి చేస్తున్నాయి. ఈ ప్రాజెక్టు కోసం న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో కూడా పరీక్షలు జరుగుతున్నాయి. త్వరలో ఈ వ్యవస్థను దేశవ్యాప్తంగా అమలు చేయవచ్చు.నివేదిక ప్రకారం.. ప్రతి కోచ్‌లో టిక్కెట్ల సంఖ్య పరిమితం చేయనుంది రైల్వే. అంటే 150 టిక్కెట్ల తర్వాత అదనపు టిక్కెట్లు అందుబాటులో ఉండవు. ఇది కాకుండా రైలులో రద్దీని తగ్గించడానికి వేచి ఉండటానికి కోచ్‌లలో మొత్తం సీట్లలో 60 శాతం, స్లీపర్ కోచ్‌లలో అందుబాటులో ఉన్న మొత్తం సీట్లలో 30 శాతం ఉంచాలని రైల్వేలు గతంలో నిర్ణయించాయి. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి, స్టేషన్‌లో రద్దీని తగ్గించడానికి కూడా ఈ వ్యవస్థను ప్రారంభిస్తున్నారు. ప్రస్తుతం ఇది పరీక్ష దశలోనే ఉంది. ఈ నిర్ణయం వెనుక ఫిబ్రవరి 2025లో నిర్వహించిన ఒక సర్వే కూడా ఉంది. దీనిలో ప్రయాణికులు స్టేషన్‌లో రద్, అసౌకర్యం గురించి ఫిర్యాదు చేశారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని, రైల్వేలు ఈ కొత్త నియమాన్ని రూపొందించాయి. స్టేషన్‌లో ఈ వ్యవస్థను అమలు చేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. టికెట్ కౌంటర్ల వద్ద రద్దీని నియంత్రించడానికి అదనపు సిబ్బందిని నియమించడం జరుగుతుంది. అలాగే నోటీసు బోర్డులు, ప్రయాణికులకు అవగాహన కల్పించడానికి ప్రకటనలు ఉపయోగించబడతాయి. తద్వారా ఈ నియమాన్ని సరిగ్గా అమలు చేయవచ్చు.

**ప్రయాణికులకు సౌకర్యాలు:** ఈ నియమం అన్ని కోచ్‌లకు ఖచ్చితంగా వర్తిస్తుందని రైల్వే అధికారులు స్పష్టం చేశారు. టిక్కెట్ల సంఖ్య పరిమితంగా ఉంటుంది కాబట్టి, ప్రయాణికులు తమ ప్రయాణాన్ని ముందుగానే ప్లాన్ చేసుకోవాలని సూచించారు. ఈ ఏర్పాటు ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలను అందించడమే కాకుండా స్టేషన్‌లో గందరగోళాన్ని కూడా తగ్గిస్తుంది. ఇది ప్రయాణాన్ని మరింత సురక్షితంగా, సౌకర్యవంతంగా మారుస్తుందని రైల్వేలు విశ్వసిస్తున్నాయి.

## 2 నెలల పాటు రీఛార్జ్ చేయాల్సిన అవసరం లేదు.. ఉత్తమ ప్లాన్స్!




బీఎస్ఎన్ఎల్ తక్కువ ధరల్లో రీఛార్జ్ ప్లాన్స్‌ను తీసుకువస్తోంది. ప్రైవేట్ టెలికాం కంపెనీల రీఛార్జ్ ధరలు పెరిగిన తర్వాత లక్షలాది మంది వినియోగదారులు బీఎస్ఎన్ఎల్ వైపు మొగ్గు చూపుతున్నారు. ఎలాంటి ధరలను పెంచకుండా 4జీ, 5జీ సేవలను అందుబాటులోకి తీసుకువస్తోంది..

ప్రైవేట్ టెలికాం కంపెనీలు తమ రీఛార్జ్ ప్లాన్‌లను ఖరీదైనవిగా మార్చినప్పటి నుండి ప్రభుత్వ యాజమాన్యంలోని టెలికాం కంపెనీ మిలియన్ల మంది వినియోగదారులకు ఇష్టమైన టెలికాం కంపెనీగా మారింది. ప్రభుత్వ టెలికాం కంపెనీలు ఎల్లప్పుడూ తమ బడ్జెట్-స్నేహపూర్వక ప్లాన్‌లకు ప్రజాదరణ పొందాయి.

ఇప్పుడు తన కస్టమర్ల కోసం రెండు గొప్ప వార్షిక ప్రీపెయిడ్ ప్లాన్‌లను ప్రవేశపెట్టింది. ఇవి డేటా, అపరిమిత కాలింగ్, రోజువారీ సదుపాయాలతో చాలా తక్కువ ధరకు అందిస్తున్నాయి. ఈ ప్లాన్‌ల ధర రూ.1,515, రూ. 1,499. ఇందులో మీ సగటు నెలవారీ ఛార్జీ కేవలం రూ. 127.

రూ.1,515 ప్లాన్: ఈ ప్లాన్‌లో మీరు ఒక సంవత్సరం చెల్లుబాటును పొందుతారు. అంటే పూర్తి 365 రోజులు. అలాగే ఈ ప్లాన్‌లో వినియోగదారులు రోజుకు 2% హై-స్పీడ్ డేటాను పొందుతారు. ఇది మాత్రమే కాకుండా, ఈ ప్లాన్ అపరిమిత వాయిస్ కాలింగ్ సౌకర్యం, రోజుకు 100 లను కూడా అందిస్తుంది. ఈ ప్లాన్‌లో ఎలాంటి %ఊ% సబ్‌స్క్రిప్షన్ లేనప్పటికీ, వినియోగదారులు ఏడాది పొడవునా మొత్తం 720% డేటాను పొందుతారు.

ఈ రూ.1,515 ప్లాన్‌ను 12 నెలలుగా విభజిస్తే నెలవారీ ఖర్చు కేవలం రూ.126.25 అవుతుంది. అంటే దాదాపు రూ.127 చెల్లించడం ద్వారా మీరు ఒక సంవత్సరం పాటు రీఛార్జ్ ఒత్తిడి నుండి విముక్తి పొందవచ్చు. మీరు ప్రతి నెలా రీఛార్జ్ చేయడం కష్టంగా భావిస్తే, నిరంతర కాలింగ్, ఇంటర్నెట్ ప్రయోజనాలను కోరుకుంటే ఇది మీకు ఉత్తమ రీఛార్జ్ ప్లాన్ కావచ్చు. రూ.1,499 ప్లాన్: ఈ ప్లాన్‌లో మీరు 336 రోజులు చెల్లుబాటు పొందుతారు. అంటే ఒక సంవత్సరం కన్నా కొంచెం తక్కువ. అలాగే ఈ ప్లాన్ మొత్తం 24% డేటాను అందిస్తోంది. కానీ ఇది మొత్తం చెల్లుబాటు వరకు ఉంటుంది. అంటే, మీరు ప్రతిరోజూ కాకుండా మొత్తం మీద 24జీబీల డేటా మాత్రమే పొందుతారు. దీనితో పాటు ఈ ప్లాన్ అపరిమిత కాలింగ్‌ను కూడా అందిస్తోంది. అలాగే రోజుకు 100 సౌకర్యాన్ని కూడా పొందుతార

## అనంత అంబానీ వద్ద ఎలాంటి లగ్జరీ కార్లు ఉన్నాయి..? ధర ఎంతో తెలిస్తే బిత్తరపోతారు



సంపన్న అంబానీ సంతానంలో అతి పిన్న వయస్కుడైన అనంత్ అంబానీ తన విలాసవంతమైన వాహనాల సేకరణ అంతా ఇంతా కాదు. భారతదేశపు అత్యంత సంపన్న వ్యాపారవేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముఖేష్ అంబానీకి చిన్న కుమారుడు అనంత అంబానీ. ఇతని వద్ద లగ్జరీ కార్లు ఉన్నాయి. వాటి ధర తెలిస్తే ఎవరైనా బిత్తర పోవాల్సిందే.. ముఖేష్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ రాధిక మర్చంట్ వివాహం చాలా సంచలనం సృష్టించింది. అంబానీ కుటుంబ కుమారుడికి చాలా ఖరీదైన కార్ల సేకరణ ఉంది. అతని కార్ల సేకరణలో చాలా లగ్జరీ కార్లు ఉన్నాయి. ఈ కార్ల పేర్లు ఏమిటో తెలుస్కుందాం.

**రోల్స్ రాయిస్ కుల్లినన్:** అనంత్ అంబానీ వద్ద రోల్స్-రాయల్ కల్లినన్ బ్లాక్ బ్యాడ్జ్ ఉంది. దీని ధర రూ. 6.95 కోట్లు. ఈ లగ్జరీ కారును అవసరాలకు తగినట్లుగా మార్చుకోవచ్చు ఇది ఈ కారు ధరను మరింత పెంచుతుంది.

**మెర్సిడెస్-బెంజ్ ఎస్ క్లాస్:** మెర్సిడెస్-బెంజ్ ఎస్ క్లాస్ ఒక గొప్ప విలాసవంతమైన కారు. ఈ కారులో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించారు. ఈ కారు లోపలి భాగంలో అనేక అధునాతన లక్షణాలు ఉన్నాయి. ఈ కారు ఎక్స్-షోరూమ్ ధర రూ. 1.77 కోట్ల నుండి ప్రారంభమై రూ. 1.86 కోట్ల వరకు ఉంటుంది.

**రేంజ్ రోవర్ వోగ్:** రేంజ్ రోవర్ వోగ్ 2996 6-సిలిండర్ ఇన్‌లైన్, 4-వాల్వ్, ఇంజిన్‌తో పనిచేస్తుంది. ఇది 5,500 వద్ద 394 శక్తిని, 2,000 వద్ద 550 టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ కారు ధర రూ. 2.26 కోట్లు.

**మెర్సిడెస్-బెంజ్ 63 :** మెర్సిడెస్-బెంజ్ 6 దాని శక్తివంతమైన పనితీరుకు ప్రసిద్ధి చెందింది. ఈ మెర్సిడెస్-బెంజ్ కారు 3982 సిసి ఇంజిన్‌ను కలిగి ఉంది. ఈ కారులో ఐదుగురు కూర్చునే సామర్థ్యం ఉంది. ఈ కారు ధర రూ. 2.45 కోట్ల నుండి ప్రారంభమై రూ. 3.30 కోట్ల వరకు ఉంటుంది.

**బీఎండబ్ల్యూ ఐ8:** 8 అనేది ఆటోమోటివ్ ఆవిష్కరణలపై ఆధారపడిన కారు. ఈ కారు డిజైన్ చాలా అద్భుతంగా ఉంది. అలాగే, ఈ కారులో హైబ్రిడ్ టెక్నాలజీని ఉపయోగించారు. ఈ కారు ధర రూ. 2.14 కోట్లు.

**రోల్స్ రాయిస్ ఫాంటమ్ డ్రాప్‌హెడ్:** రోల్స్ రాయిస్ ఫాంటమ్ డ్రాప్‌హెడ్ కూపేలో 6749 సిసి ఇంజిన్ ఉంది. ఈ ఇంజిన్ 460 బిహెచ్‌పి పవర్, 720 ఎన్‌ఎమ్ టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఈ కారు 15 కలర్ వేరియంట్లలో వస్తుంది. ఈ రోల్స్ రాయిస్ కారు ధర రూ. 6.83 కోట్లు.

## మీకు ఎస్‌బీఐ, కోటాక్ బ్యాంక్‌లో అకౌంట్ ఉందా?

# ఈ రోజుల్లో బ్యాంకింగ్ సేవలు బంద్!




యూపీఐ లైట్ అనేది చిన్న లావాదేవీలను (రూ. 500 కంటే తక్కువ) త్వరగా, సులభంగా ప్రాసెస్ చేయడానికి రూపొందించబడిన చెల్లింపు వ్యవస్థ. లైట్‌ను ఎలా యాక్టివేట్ చేయాలో తెలుసుకోండి. మీరు ని ఉపయోగిస్తారని అనుకుందాం, ముందుగా.. మీకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదా కోటక్ మహీంద్రా బ్యాంక్‌లో ఖాతా ఉంటే ఈ వార్త మీకోసమే. నిర్వహణ కారణంగా రెండు బ్యాంకులు తమ డిజిటల్ బ్యాంకింగ్ సేవలను తాత్కాలికంగా మూసివేయనున్నాయి. దీని కారణంగా మీరు కొంతకాలం ఈ సేవలను ఉపయోగించలేరు.

ప్రభావిత సేవలలో (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్), ఆటోమేటెడ్ టెల్లర్ మెషిన్ , రిటైల్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ , రియల్-టైమ్ (గ్రాస్ సెటిల్‌మెంట్), నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్ (ట్రాన్స్‌ఫర్ వంటి డిజిటల్ సేవలు ఉన్నాయి. ఈ డిజిటల్ సేవలన్నీ జూలై 16, 2025న తెల్లవారుజామున 1:05 నుండి 2:10 గంటల మధ్య తాత్కాలికంగా అందుబాటులో ఉండవు.

అయితే ఈ కాలంలో వినియోగదారులు యూపీఐ లైట్‌ను ఉపయోగించాలని సూచించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన అధికారిక ఖాతా నుండి ఒక పోస్ట్‌ను షేర్ చేసింది. ఈ సేవలు మధ్యాహ్నం 2:10 గంటలకు తిరిగి ఉపయోగించడానికి అందుబాటులో ఉంటాయని పేర్కొంది.

లైట్ అనేది చిన్న లావాదేవీలను (రూ. 500 కంటే తక్కువ) త్వరగా, సులభంగా ప్రాసెస్ చేయడానికి రూపొందించబడిన చెల్లింపు వ్యవస్థ. లైట్‌ను ఎలా యాక్టివేట్ చేయాలో తెలుసుకోండి. మీరు ని ఉపయోగిస్తారని అనుకుందాం, ముందుగా మీరు యాప్‌ను తెరవాలి. యాప్‌ను తెరిచిన తర్వాత మీరు యాక్టివేట్ లైట్ ఎంపికను చూస్తారు. ఈ ఎంపికపై క్లిక్ చేసి అవసరమైన సమాచారాన్ని పూరించడం ద్వారా మీరు లైట్‌ను యాక్టివేట్ చేయవచ్చు.

కోటక్ మహీంద్రా బ్యాంక్ సేవలు ఎప్పుడు మూసి ఉంటాయి?

ఎకనామిక్ టైమ్స్ నివేదిక ప్రకారం, మీకు కోటక్ బ్యాంక్‌లో బ్యాంక్ ఖాతా ఉంటే జూలై 17, 18 తేదీలలో మొబైల్ బ్యాంకింగ్, నెట్ బ్యాంకింగ్ ద్వారా ద్వారా లావాదేవీలు ఉదయం 12 నుండి ఉదయం 2 గంటల వరకు పనిచేయవు. జూలై 20, 21 తేదీలలో నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ ఉదయం 12 నుండి ఉదయం 2 గంటల వరకు పనిచేయవు. అలాగే జూలై 20,21 తేదీలలో చెల్లింపు గేట్‌వే సేవ ఉదయం 12 నుండి ఉదయం 3 గంటల వరకు పనిచేయదు. మీకు ఏదైనా ముఖ్యమైన లావాదేవీ ఉంటే ముందుగానే చేయండి.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com